
ఈనాడు కామారెడ్డి

ఆదివారం 31 డిసెంబరు 2017 16 పేజీలు



ఇందూరు, న్యూస్‌టుడే : జిల్లాలో పది రోజులుగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీలు తక్కువగా ఉంటోంది. దీనికి చలిగాలులు తోడు కావడంతో వాతావరణం శీతలంగా మారుతోంది. ఉత్తర వాయువ్య దిశ నుంచి బలమైన ఈదురుగాలులకు కనిష్ఠ ఉష్ణోగ్రతలు తోడవడంతో జనం ఉక్కిరిబిక్కిరవుతున్నారు. తెల్లవారుజామున మంచు దుప్పటి కప్పేస్తోంది.

- ఈ నెల 20న ఈ సీజన్‌లో అత్యల్ప ఉష్ణోగ్రత 11.3 గా నమోదైంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు కాస్త అటు ఇటుగా అదే తీరు కొనసాగుతోంది. ఇదిలావుండగా కనిష్ఠ, గరిష్ఠ ఉష్ణోగ్రతల్లో భారీ మార్పులు చోటుచేసుకుంటున్నాయి. వాస్తవానికి ఈ రెండింటి మధ్య అంతరం 15 డిగ్రీల కంటే ఎక్కువ ఉండకూడదు. కానీ ప్రస్తుతం 18-20 డిగ్రీల ఎడం కొనసాగుతోంది.
- ప్రాణకోటికి తీవ్ర ఇబ్బందులు ఏర్పడవచ్చని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. జీవుల్లో రోగనిరోధకశక్తి తగ్గిపోయి, అనారోగ్య పరిణామాలకు దారితీయొచ్చని చెబుతున్నారు. ఆకాశంలో మేఘాలు లేకపోవడంతో పాటు, గాలులు ఉపరితలంపైనే ఎక్కువగా వీయడంతో చలి తీవ్రత పెరిగినట్లు వాతావరణ శాస్త్రవేత్త నరేందర్ 'న్యూస్‌టుడే'కు వివరించారు.





మృతుడి శరీరభాగాలు చెల్లాచెదురై పడిపోవడంతో ఇలా ఆటోలో మూట కట్టి తీసుకెళ్తున్నారు.

నిల్వ..నిప్పు

◆ ఖిల్లా ఫిల్టర్‌బెడ్‌లో పేలుడు

◆ ఒకరి మృతి, మరొకరికి గాయాలు ◆ పేలుడు ధాటికి చెల్లా చెదురైన శరీర భాగాలు

న్యూస్‌టుడే- కార్పొరేషన్, ఇందూరు సిటీ: అంతసేపు నిశ్శబ్దంగా ఉన్న ఆ ప్రాంతం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. భారీ శబ్దంతో చుట్టుపక్కల వారు భయకంపితులయ్యారు. ఓ వైపు దట్టమైన పొగలు, మరోవైపు ఛిద్రమైన ప్రాంతం. ఏం జరిగిందో తెలియని పరిస్థితి. అంతలోనే అవయవ భాగాలు చెల్లాచెదురై పడటంతో ప్రాంతం భయానకంగా మారింది. శనివారం ఉదయం నిజామాబాద్ నగరంలోని ఫిల్టర్‌బెడ్‌లో జరిగిన పేలుడు ఘటనలో అర్సపల్లికి చెందిన భూమేశ్(40) అనే కార్మికుడు దుర్మరణం చెందారు. మరో కార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయి.

అసలేం జరిగిందంటే..?

నిజామాబాద్ ఖిల్లా ప్రాంతంలోని ఫిల్టర్ బెడ్ (మిగతా 2లో)

ఇటుక పేర్చని ఇళ్లు

ముందుకు సాగని రెండు పడక గదుల నిర్మాణం

ఈనాడు డిజిటల్, కామారెడ్డి

జిల్లాలో రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణానికి ఆటంకాలు ఎదురవుతున్నాయి. గ్రామాల ఎంపిక, స్థలాల గుర్తింపు మొదలుకొని టెండర్ల వరకు అన్ని స్థాయిలోనూ సమస్యలే ఉత్పన్నమవుతున్నాయి. ఇప్పటి వరకు ఆరు దఫాలుగా టెండర్లు పిలిచినా గుత్తేదారులు ముందుకు రాలేదు. జిల్లా పరిధిలో 22 మండలాల్లో(పూర్వ 17 మండలాలు) గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో కలిపి మొదటి దశలో 2675, రెండో దశలో 3761 ఇళ్లు మంజూరయ్యాయి. ఇప్పటి వరకు మొత్తం కలిపి జిల్లాకు 6436 ఇళ్లు మంజూరయ్యాయి. (తాజా ఉత్తర్వుల ప్రకారం ప్రతి నియోజకవర్గంలో 1400 ఇళ్లను నిర్మించాలి). ఇప్పటికే మండలాల్లో రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాలకు అనువైన స్థలాలను గుర్తించి నివేదికలు పంపారు.

పరిపాలన అనుమతులు

రెండు విడతల్లో మంజూరైన మొత్తం 6436 ఇళ్ల నిర్మాణాలకు జిల్లా పాలనాధికారి పరిపాలనా పరమైన అనుమతులు (మిగతా 2లో)

మంజూరైన గృహాలు	మంజూరైన నిధులు :	నిర్మాణం
6436	రూ. 392.04 కోట్లు.	పూర్తయినవి : 53



కామారెడ్డి మండలం లింగాయిపల్లి నిర్మాణంలో ఉన్న రెండు పడక గదుల ఇళ్లు



కార్పొరేటు మొదలైంది

వివరాలు.. 10లో...

ఉత్సాహంగా యువ టోర్నీ

వివరాలు.. 11లో...





అపురూపాలు.. అరుదైన జ్ఞాపకాలు

మరిచిపోలేని సంఘటనలు
ఆనందాల సమాహారం
గతం గతమే కాదు..
అది భవిష్యత్తుకు సోపానం

ఇరవైనాలుగేళ్ల కల నెరవేరిన సమయం
నిజామాబాద్-పెద్దపల్లి రైలుమార్గం

ఇందూరు 'ఫిదా'కు అంతర్జాతీయంగా అజేయం

రష్యా ఎల్‌బర్స్ శిఖరంపై 'పూర్ణ' పతాకం

రాయలసీమ రాకతో..తిరుమల వెంకన్న దర్శనభాగ్యం

మోదీ ఎక్కిన మెట్రో లోకోపైలట్ సుప్రియ
మనకుదక్కిన అరుదైన గౌరవం

ఆత్రేయతో 'అనూహ్య'ంగా బంగారునంది
జిల్లాకు రావడం ప్రత్యేకం.

ఒకేసారి 371మందితో శాస్త్రీయపేరిణి తాండవం.
ఐదు పురస్కారాలతో కళారంగానికి ఘనసత్కారం

ప్రపంచ తెలుగు మహాసభల్లో భాగ్యనగర యవనికపై
ఇందూరు కవనవిజయం..చిరస్మరణీయం..స్ఫూర్తిదాయకం

2017 వత్సరమా..నీకు ఆత్మీయ వీడ్కోలు..

- న్యూస్‌టుడే, నిజామాబాద్ సాంస్కృతికం

☛ ప్రత్యేక కథనం మధ్యపేజీల్లో...



గిరిజన గురుకుల పాఠశాల భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మంత్రి

పనుల్లో వేగం పెంచాలి : పోచారం

నస్రుల్లాబాద్ : గిరిజన యువజన శిక్షణ కేంద్రం.. గిరిజన గురుకుల పాఠశాల భవన నిర్మాణ పనులను మరింత వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం నస్రుల్లాబాద్ మండల కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాల, యువజన శిక్షణ కేంద్రం భవన నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఎంపీపీ మీన, ఏఎంసీ ఛైర్మన్ పెరిక శ్రీనివాస్, సర్పంచి అరిగె సాయిలు, ఎంపీటీసీ సభ్యుడు కంది మల్లేష్, తెరాస మండలాధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, పాల్గొన్నారు.

నిల్వ.. నిప్పు



తీవ్ర గాయాల బారిన కార్మికుడు

(మొదటి పేజీ తరువాయి) వద్ద జీఆర్‌పీ పైపుల మరమ్మతు పనుల కోసం రసాయన(కెమికల్) పదార్థం గతంలో తీసుకొచ్చి నిల్వ చేశారు. డబ్బాలో చాలా రోజుల నుంచి అలానే పెట్టారు. గడువు ముగిసింది. దీని గురించి పట్టించుకోలేదు. అయితే శనివారం ఉదయం సమయంలో బయట పారేద్దామని ఫిల్టర్ బెడ్‌లో ఉండే ఎల్ అండ్ టీ ఉద్యోగి తిరుపతిరెడ్డి పక్కనే ఉన్న మరో ఫిల్టర్ బెడ్‌లో పని చేసే భూమేష్‌ను అక్కడికి పిలిపించారు. ఖాళీ స్థలంలో మట్టిలో గుంత తీసి అందులో పార పోసేందుకు చూశారు. చాలా రోజుల నుంచి ఆ డబ్బా మూలన పడే యడంతో దాని మూత ఎంతకీ తెరుచుకోలేదు. చివరికి వారు దానిని గట్టిగా నేలకు వేసి కొట్టారు. దీంతో ఒక్కసారిగా పేలుడు సంభవించింది. ఆ ధాటికి భూమేష్ శరీరం ముక్కలు ముక్కలుగా ఎగిరి పడింది. తిరుపతిరెడ్డి గాయాలతో బయట పడ్డారు.

చెల్లాచెదురుగా అవయవాలు

ఉదయం 11.25 గంటల ప్రాంతంలో ఫిల్లర్‌బెడ్ ప్రాంతంలో ఒక్కసారిగా భారీ శబ్దం వినిపించింది. దీంతో చుట్టుపక్కల ఉన్న వారంతా ఏమైందో అని పరుగులు తీశారు. అక్కడ ఎటు చూసినా దట్టమైన పొగ, చెల్లాచెదురుగా పడిన అవయవాలు, వెన్నులో వణుకు పుట్టేలా ఉన్న వాతావరణం చూసి భయకంపితులయ్యారు.

బాధ్యులు ఎవరు ?

సంఘటన జరగటానికి బాధ్యులు ఎవరన్నది తేలాల్సి ఉంది. పనులు పూర్తయినా రసాయనాన్ని ఎందుకు నిల్వ ఉంచాల్సి వచ్చింది ? గడువు ముగిసిన తర్వాత కూడా ఎందుకు పట్టించుకోలేదు ? ఒకవేళ పాడేయాల్సి వస్తే ఈ విషయంలో ఇంజినీరింగ్ అధికారులు ఏం చేశారనే విషయాలపై పూర్తి విచారణ చేయాల్సిన ఆవశ్యకత ఉంది.



రసాయనాన్ని నిల్వ చేసింది ఇక్కడే

ఏడాది క్రితమే ఉద్యోగంలో చేరి

మృతుడు నాయక్వాడి భూమేశ్ ఏడాది క్రితమే ఫిల్లర్ బెడ్‌లో అవుట్ సోర్సింగ్ కార్మికుడిగా విధుల్లో చేరారు. నగరంలోని అర్సపల్లిలో ఇతని నివాసం. భార్య ఉషశ్రీ, ఇద్దరు కుమారులు శంతన్, శ్రీకర్ ఉన్నారు. ఆయన మాజీ కౌన్సిలర్ నాయక్వాడి నర్సయ్య దత్తత కుమారుడు.

బంధువుల ఆందోళన

ఘటన విషయాన్ని తెలుసుకున్న భూమేష్ కుటుంబ సభ్యులు, బంధువులు ఫిల్టర్ బెడ్ వద్దకు చేరుకొన్నారు. మృతుడి శరీర భాగాలను ఒకచోట చేర్చి ఆటో రిక్షాలో ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు ప్రయత్నించగా వారు అడ్డుకొని ఆందోళనకు దిగారు.



ఘటన ప్రదేశంలో గుమిగూడిన జనం

ఎమ్మెల్యే, మేయర్ ఇక్కడికి రావాలని డిమాండ్ చేశారు. అతని కుటుంబానికి రూ. కోటి ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ దశలో కొద్దిసేపు మున్సిపల్ అధికారులతో బంధువులకు వాగ్వాదం ఏర్పడింది. ఎల్ అండ్ టీ కంపెనీ నుంచి రూ. 25 లక్షల నష్టపరిహారం, అతని భార్యకు మున్సిపల్‌లో ఉద్యోగం కల్పిస్తామని చెప్పడంతో ఆందోళన విరమించారు.

సంఘటనా స్థలాన్ని పరిశీలించిన సీపీ

విషయం తెలుసుకున్న సీపీ కార్తికేయ వెంటనే ఖిల్లా ప్రాంతంలోని ఫిల్టర్ బెడ్‌కు చేరుకున్నారు. పరిసర ప్రాంతాలను పరిశీలించి మున్సిపల్ అధికారులతో సంఘటన తీరును అడిగి తెలుసుకున్నారు. భూమేష్ కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఆ తర్వాత ఎమ్మెల్యే గణేశ్ గుప్తా, ఆర్డీవో వినోద్‌కుమార్ సంఘటనాస్థలాన్ని పరిశీలించారు. ఇంజినీర్ ఆనంద్ సాగర్, డీఈ రషీద్, ఏఈ ఇనాయత్ కరీం, ప్రజారోగ్య శాఖ ఈఈ తిరుపతికుమార్ సంఘటన స్థలానికి వచ్చి పరిస్థితిని సమీక్షించారు.

ఇటుక పేర్చని ఇళ్లు

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చారు. జిల్లాలో ఇళ్ల నిర్మాణ బాధ్యతలను పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగానికి, సమన్వయ బాధ్యతలను జిల్లా సహకార శాఖ అధికారికి అప్పగించారు. వీరు 3888 ఇళ్ల నిర్మాణాలకు టెండర్లు పూర్తి చేశారు.

నియోజకవర్గాల వారీగా ఇళ్ల నిర్మాణాల ప్రగతి

నియోజకవర్గం	మంజూరైన ఇళ్లు	నిర్మాణంలో ఉన్నవి	పూర్తయినవి
బాన్సువాడ	1228	913	53
కామారెడ్డి	1715	744	నిల్
జుక్కల్	1600	160	నిల్
ఎల్లారెడ్డి	1893	20	నిల్

టెండర్లు పిలిచినా స్పందన లేదు

రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాలకు పలు మార్లు టెండర్లు పిలిచినా పెద్దగా స్పందన కనిపించడం లేదు. దీంతో మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, పాలనాధికారి సత్యనారాయణ ప్రత్యేక శ్రద్ధ వహించి ఇళ్ల నిర్మాణం చేపట్టే గుత్తేదారులకు అన్ని రకాలుగా ప్రోత్సాహం అందిస్తామని ప్రకటించారు. దీనికి తోడు పలుమార్లు గుత్తేదారులతో సమావేశాలు నిర్వహించి వారికున్న సందేహాలను నివృత్తి చేయడంతో జిల్లాలో కామారెడ్డి, బాన్సువాడలో ఇళ్ల నిర్మాణాలకు గుత్తేదారులు ముందుకు వచ్చారు. దీంతో పాటు మంత్రి పోచారం, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ తమ సొంత నియోజకవర్గాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి ఇళ్ల నిర్మాణాలను చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నారు.

ప్రగతి ఇలా..

- ☛ బాన్సువాడ నియోజకవర్గంలో మరో 913 ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. బీర్కూరు మండలం బైరాపూర్‌లో 40, బాన్సువాడ పట్టణం సిక్కుల కాలనీలో 13 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి.
- ☛ బాన్సువాడ పట్టణం బీడీకార్మికుల కాలనీలో 52 పూర్తికావొచ్చాయి.
- ☛ బ్రహ్మాజీ వాడలో 20 తుదిదశకు చేరుకున్నాయి.
- ☛ కామారెడ్డి నియోజకవర్గంలో 744 ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయి.
- ☛ జుక్కల్ నియోజకవర్గంలో 160, ఎల్లారెడ్డిలో 20 ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. ఇవి మినహా మిగతా ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ఎక్కడా గుత్తేదారులు ముందుకు రావడం లేదు.

నిర్మాణ వ్యయ భారంతో

రాష్ట్ర ప్రభుత్వం పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణాలకు వరుసగా రూ. 5.30 లక్షలు, రూ. 5.04 లక్షలు కేటాయిస్తోంది. అయితే ఇందులో పన్నులు పోనూ నికరంగా నిర్మాణానికి మిగిలేది రూ. 4,63,620 మాత్రమే. ఈ నిధులతో ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలతో ఇళ్ల నిర్మాణం చేపట్టడం అసాధ్యంగా మారింది. దీంతో గుత్తేదారులు పనులు చేపట్టేందుకు ఆసక్తి చూపడం లేదు.

దృష్టి సారిస్తేనే కదలిక

ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాలకు కేటాయించిన నిధులు తమకు సరిపోవని, దీంతో పాటు ప్రస్తుతం అన్ని రకాల వస్తువుల ధరలు గణనీయంగా పెరిగిపోయాయని గుత్తేదారులు చెబుతున్నారు. ప్రధానంగా ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ వహించిన చోట మాత్రమే ఇళ్ల నిర్మాణాలు వేగంగా కొనసాగుతున్నాయి. మిగతా చోట్ల కూడా ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారిస్తేనే ఫలితం ఉంటుందని లబ్ధిదారులు ఆశిస్తున్నారు.

కనీస వేతనాలు ఇవ్వాలి

శివాజీనగర్, న్యూస్‌టుడే: దేశ వ్యాప్తంగా వివిధ పథకాలలో పని చేస్తున్న కార్మికులను గుర్తించాలని, కార్మికులందరికి కనీస వేతనాలు 18వేలు ఇవ్వాలని అంగన్‌వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు దేవగంగు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో జరిగిన జిల్లా సదస్సులో ఆమె మాట్లాడారు. 45వ ఇండియన్ లేబర్ సిఫారసులను అమలు చేయాలని, కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లో పథకాలకు సరిపడేంత నిధులు కేటాయించాలన్నారు. అంగన్‌వాడి, మధ్యాహ్న భోజనం, ఆశ, సర్వశిక్షా అభియాన్ వంటి పథకాలలో అనేక మంది కార్మికులు పని చేస్తున్నందున ప్రవేటీకరించవద్దన్నారు. 2018 జనవరి 17న జరిగే దేశవ్యాప్త సమ్మెలో రాష్ట్రంలోని వివిధ పథకాలలో పని చేస్తున్న కార్మికులందరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, సీఐటీయూ నాయకులు రమేష్ బాబు, నూర్జహన్, గంగాధర్, అంగన్‌వాడి కార్యదర్శి స్వర్ణ, జ్యోతి, రాజసులోచన పాల్గొన్నారు.

పార్క్ హోటల్‌లో పెట్రోల్‌తో హల్‌చల్

పంజాగుట్ట, న్యూస్‌టుడే: ఓ స్టార్ హోటల్‌లోని బార్ అండ్ రెస్టారెంట్‌లో మద్యం తాగేందుకు వచ్చిన వ్యాపారికి సిబ్బందికి మధ్య ఘర్షణ చోటుచేసుకొంది. ఈ ఘటనలో పెట్రోల్‌తో దాడి చేసిన వ్యక్తి 60శాతం గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. గాయపడ్డ బౌన్సర్ సైతం ఆసుపత్రి పాలయ్యాడు. పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ ఎస్. రవీందర్ వివరాల ప్రకారం.. నిజామాబాద్ జిల్లాకు చెందిన స్థిరాస్తి వ్యాపారి సందీప్ వర్మ అలియాస్ సందీప్ రెడ్డి (35) తన స్నేహితులు నిజామాబాద్ వాసి రాజేందర్ (32), శాలిబండకు చెందిన జావీద్ (32), క్రైజర్ (35) తదితరులు మద్యం తాగేందుకు సోమాజిగూడ పార్క్ హోటల్‌లోని 24 గంటలు నడిచే బార్ అండ్ రెస్టారెంట్‌కు శుక్రవారం అర్ధరాత్రి వెళ్లారు. మద్యం తాగి స్నాక్స్‌కు ఆర్డర్ ఇచ్చారు. ఆర్డర్ ఆలస్యంగా వచ్చిందని సందీప్ అక్కడ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఈ సమయంలో సందీప్, అతని స్నేహితులకు సర్దిచెప్పి, బౌన్సర్ వారిని బయటకు పంపారు. సందీప్ అక్కడ నుంచి ఆగ్రహంతో తన ఖరీదైన కారులో జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్‌కు చేరుకొని అక్కడ క్యాన్‌లో పెట్రోల్ తీసుకొచ్చి వివాదమైన రెస్టారెంట్‌కు వెళ్లేందుకు పార్క్ హోటల్ గేట్ వద్దకు వచ్చాడు. గేట్ వద్ద క్యాన్ తెరిచి అక్కడ సిబ్బందిపై చల్లేందుకు యత్నించాడు. మద్యం మత్తులో తనపై పోసుకున్నాడు. లైటర్ తీసి సిబ్బందికి అంటించేందుకు ప్రయత్నించగా తనకూ మంటలు అంటుకున్నాయి. దీంతో 60శాతం గాయాలు అయ్యాయి. బౌన్సర్ మన్సూర్ అనే వ్యక్తికీ నిప్పంటుకోవడంతో చేతులు కాలిపోయాయి. సందీప్ స్నేహితులు మాత్రం తమకు ఘర్షణతో ఎలాంటి సంబంధం లేదని కేవలం సందీప్ మాత్రమే దాడికి దిగాడని వారు పంజాగుట్ట ఠాణాలో పోలీసులకు వివరించారు. వీరందరిపై కేసు నమోదుచేసినట్లు ఇన్‌స్పెక్టర్ రవీందర్ తెలిపారు. రెండు కారులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఆ రెస్టారెంట్‌కు ప్రతినిధులకు స్థానిక డీసీపీ ఎ.వెంకటేశ్వరరావు పంజాగుట్ట ఠాణాలో కౌన్సెలింగ్ ఇచ్చారు. గతంలో సైతం ఇదే హోటల్‌లో ఘర్షణలో పంజాగుట్ట ఠాణాకు చెందిన ఇద్దరు ఎస్సైలపై అల్లరి మూకలు దాడులకు పాల్పడ్డారు. దీనిని దృష్టిలో పెట్టుకున్న పోలీసు అధికారులు కౌన్సిలింగ్ ఇచ్చినట్లు సమాచారం. స్థానికులు సైతం పార్క్ హోటల్‌లోని పబ్‌లలో రెస్టారెంట్‌లలో చోటు చేసుకుంటున్న అంశాలపై గతంలో సైతం పోలీస్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.

తాగి నడిపితే పట్టేస్తారు

☛ 31 వేడుకలపై పోలీసుల దృష్టి ☛ కమిషనరేట్‌లో ప్రత్యేక బృందాలు

న్యూస్‌టుడే - కామారెడ్డి:

డిసెంబరు 31 వేడుకల్లో భాగంగా అతిగా మద్యం తాగి ద్విచక్ర వాహనాలు నడిపే వారిపై కొరడా ఝులిపించేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. ఇందుకోసం జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. ఆదివారం సాయంత్రం నుంచి సోమవారం తెల్లవారుజామున వరకు పోలీసుల తనిఖీలు కొనసాగనున్నాయి. అర్ధరాత్రిళ్లు డీజేలు, ఆర్కెస్ట్రాల వినియోగంపైనా పూర్తి నిషేధం అమల్లో విధించారు.

☛ ఏడాది ముగింపు డిసెంబరు 31 అంటే హంగామా అంతా ఇంతా ఉండదు. గడిచిన సంవత్సరానికి వీడ్కోలు తెలుపుతూ కొత్త సంవ్సరానికి స్వాగతం పలుకుతూ ప్రతీ ఒక్కరు వేడుకల్లో మునిగి తేలుతారు. మద్యం తాగడం, నృత్యాల్లో మునిగితేలటం పరిపాటి.

☛ హోటళ్లలో ప్రత్యేక ఏర్పాట్లు

వేడుకలకు పలు హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. చాలా చోట్ల 31 ఆఫర్లు ప్రకటించారు. ఒకటి తీసుకొంటే మరొకటి ఉచితంతో ఆఫర్లు ప్రతీ ఒక్కరిని ఆకర్షిస్తున్నారు. పలు బార్లలోను అతి తక్కువ ధరకు మద్యం, స్నాక్స్ అందించేలా ఏర్పాట్లు చేశారు.

నిషేధాజ్ఞలు

గతంలో మాదిరి అర్ధరాత్రిళ్లు వరకు వేడుకలు నిర్వహించటంపై పోలీసులు పూర్తి నిషేధాజ్ఞలు విధించారు. నిర్ణీత గడువు మేరకు వేడుకలు పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది. వేడుకల పేరిట డీజేలు ఏర్పాటు చేయటం పూర్తి నిషేధం. డీజేలు ఏర్పాటు చేసినా కఠిన చర్యలు తీసుకోనున్నట్లు సీపీ కార్తికేయ ఇదివరకు ప్రకటించారు. ఎక్కువ ధ్వనితో స్పీకర్లు, ఆర్కెస్ట్రాలు ఏర్పాటు చేసినా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

☛ మద్యం దుకాణాలు, బార్లు నిర్ణీత సమయం మేరకు నడపాల్సి ఉంటుంది. దీనికి మించి ఒక్క నిమిషం ఆలస్యంగా విక్రయాలు జరిపినా చర్యలు తీసుకోనున్నారు.

☛ అర్ధరాత్రిళ్లు మద్యం తాగి ద్విచక్ర వాహనాలు నడిపితే పోలీసులు తనిఖీల్లో పట్టుకోనున్నారు.

☛ అంతటా బ్రీథింగ్ ఎన్‌లైజర్లతో తనిఖీలు చేయనున్నారు. మద్యం సేవించి పట్టుబడే వారి విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరిస్తామని పోలీసులు సూచిస్తున్నారు.

☛ త్రిబుల్ రైడింగ్, ఇతర వాహనదారులకు ఇబ్బంది కలిగించేలా డ్రైవింగ్ చేసినా చర్యలు తీసుకోనున్నట్లు పోలీసులు చెప్పారు.

బార్ల సమయం:	అర్ధరాత్రి ఒంటి గంట వరకు
మద్యం దుకాణాలు:	అర్ధరాత్రి 12 గంటల వరకు
తిను బండారాలు, కేక్‌లు, హోటళ్లు:	అర్ధరాత్రి 12 గంటల వరకు
ప్రత్యేక కార్యక్రమాలకు:	అర్ధరాత్రి ఒంటి గంట వరకు

ఇతరులకు ఇబ్బందులు సృష్టించే వారిపై చర్యలు



కొత్త సంవత్సర వేడుకలు ప్రజలు ఆనందంగా నిర్వహించుకోవాలి. ఈ సందర్భంగా ఇతర వ్యక్తులకు ఇబ్బందులు కలగని విధంగా వేడుకలు నిర్వహించుకోవాలి. మద్యంతాగి వాహనాలు నడిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. **శ్వేత, ఎస్పీ**

కస్తూర్బా విద్యార్థినులకు
కొత్త సంవత్సర కానుక

☛ ఇక ప్రతీ నెల మటన్, చికెన్ భోజనం

☛ 1 నుంచి కొత్త ఆహార పట్టిక అమలు

బీర్కూర్, న్యూస్‌టుడే

కస్తూర్బాలలో చదువుకుంటున్న బాలికలకు మరింత బలవర్ధకమైన ఆహారం పెట్టేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కొత్త సంవత్సర కానుకగా దీన్ని అమలు చేయనుంది. ఇప్పటి వరకు సాత్విక ఆహారం పెట్టేవారు..ఇపుడు నెలలో ఆరుసార్లు మాంసాహారం పెట్టేందుకు ఆదేశాలు ఇచ్చింది. ఆడపిల్లల్లో రక్తహీనత, ఇతర అనారోగ్య సమస్యలు ఉండడంతో ఈ నిర్ణయం తీసుకుంది.

ఇదీ మార్పు: నెలలో రెండు రోజులు మాంసం, నాలుగు రోజులు చికెన్, గుడ్డు, మిఠాయిలతో సమగ్ర పోషకాహారాన్ని అందించనున్నారు. జనవరి ఒకటి నుంచి కొత్త ఆహార పట్టిక అమలు కానుంది.

☛ ఉభయ జిల్లాలు కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలోని 49 మండలాల్లో కస్తూర్బా గాంధీ పాఠశాలలున్నాయి. మొత్తం 7295 మంది విద్యార్థినులు చదువుకుంటున్నారు.

☛ తల్లులకు చేతివంటలకు దూరంగా ఉండి కస్తూర్బా విద్యాలయాల్లో చదువుకుంటున్న విద్యార్థినులకు ఇప్పటికే ఎంతో కమ్మని వంట సహా నాణ్యమైన విద్యనందిస్తున్నారు. ప్రభుత్వం తాజాగా వీరికి అందిస్తున్న భోజనంపై ప్రత్యేక దృష్టిసారించింది. ఆహార పట్టికలో నమూల మార్పులు చేసింది. ఇప్పటికే పలుమార్లు ఉన్నతాధికారులతో చర్చించిన తర్వాత జిల్లాస్థాయి అధికారులతో మాట్లాడారు. ఆ తర్వాత జనవరి నుంచి అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు.

☛ ఇప్పటి వరకు కస్తూర్బా గాంధీ పాఠశాలల్లోని విద్యార్థినులకు ప్రతి సోమవారం నుంచి శుక్రవారం వరకు కోడిగుడ్లు, ఆదివారం ఒక్కో విద్యార్థినికి వందగ్రాముల చికెన్ పెడుతున్నారు. ప్రతి శనివారం శాఖాహార భోజనం అందిస్తున్నారు. తరచూ తీపి పదార్థాలు కూడా సమకూరుస్తున్నారు.

☛ జనవరి నుంచి ప్రతి నెలలో నాలుగుసార్లు చికెన్ వడ్డించనున్నారు. రెండు రోజులు (గొర్రె/మేక) మాంసం అందిస్తారు. ఇకనుంచి అదనంగా రెండు రోజుల పాటు మాంసాహారం విద్యార్థినులకు అందనుంది. వంటకాల్లో విద్యార్థినుల ఆరోగ్యానికి మరింత నెయ్యిని ఇవ్వనున్నారు.

కొత్త ఆహార పట్టిక ఇలా...

☛ నెలలో 1, 3, 5వ ఆదివారాల్లో మధ్యాహ్నం, 2, 4వ బుధవారాల్లో రాత్రి పూట చికెన్‌తో భోజనం పెట్టనున్నారు.

☛ నెలలో 2, 4వ ఆదివారాల్లో మధ్యాహ్నం గొర్రె/మేక మాంసంతో భోజనం పెడ్తారు.

☛ వారంలో ఆరు రోజులు బుధవారం మినహా అరటి పండు లేదా సీజనల్ పండ్లను పంపిణీ చేస్తారు.

☛ శనివారాలు సాయంత్రం వరుసగా గులాబ్‌జామ్, సేమియా, రవ్వకేసరి, పండ్ల రసం ఇవ్వనున్నారు.

☛ ప్రతి రోజు ఉదయం బూస్ట్, బోర్నా విటా, పండ్ల సలాడ్ అందిస్తారు.

☛ మధ్యాహ్న భోజనంతో పాటు ఉడికించిన బఠానీలు పెసర్లు, అటుకుల మిక్చర్, స్వీట్‌కార్న్, పల్లీపట్టి, నువ్వుల పట్టితో స్నాక్స్, టీ ఇస్తారు.

జనవరి నుంచి అమలు చేస్తాం



కొండి గంగాకిషన్- కస్తూర్బా విద్యాలయాల జిల్లా సెక్టోరియల్ అధికారి


ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జనవరి ఒకటి నుంచి కస్తూర్బా విద్యాలయాల్లో కొత్త ఆహార పట్టికను అమలు చేస్తాం. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఆడపిల్లలకు సమగ్ర విలువలున్న పోషకాహారం అందును. దీంతో పాఠశాలల్లో తరుచూ అనారోగ్య సమస్యలతో బాధపడే వారికి ఉపశమనం కలుగనుంది. జిల్లా వ్యాప్తంగా కొత్త ఆహార పట్టిక ప్రకారం ఆహారం అందించేందుకు మా సిబ్బందిని సిద్ధం చేశాం.







చాలా సంతోషంగా ఉంది



సురేఖ- 8వ తరగతి, బీర్కూర్

కస్తూర్బా పాఠశాలల్లో చదివే మాలాంటి పేదింటి ఆడపిల్లలకు పోషక విలువలున్న భోజనం అందించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో విద్యార్థినులందరికి మేలు జరుగుతుంది. మా ఇంట్లో కూడా ఇలాంటి పోషకహారమైన భోజనం తినేందుకు అవకాశం లేదు.

బాలికలకు కలిగే ప్రయోజనాలు ఇవిగో..

✪ ఆడపిల్లలు ఎదిగే వయస్సులో మంచి ఆహారం విధిగా అవసరముంటుంది. సమతుల ఆహారం క్రమం తప్పకుండా తీసుకోవాల్సి ఉంటుంది. ఈ వయస్సులో సమతుల పోషకాహారం తీసుకోకపోవడంతో భావి జీవితం ఫలవంతంగా ఉండదు. మెదడు పూర్తి స్థాయిలో పరిణితి చెందదని పోషకాహార నిపుణులు పేర్కొంటున్నారు. పదిహేనేళ్ల వరకు బాలికలకు సంపూర్ణ ఆహారం అందించాలి.

✪ **పిల్లల్లో సమస్యలు:** విద్యా, ఆరోగ్య వసతులు లేని గిరిజన బాలికల్లో రక్త హీనత ఎముకల బలహీనత, కంటి చూపు లోపంగా ఉన్నట్లు గుర్తించారు.

✪ **ఇదీ పరిష్కారం:** సమతుల ఆహారంతో ఈ సమస్యలను అధిగమించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నెలకొల్పవచ్చని వైద్యులు సూచించారు. పోషకాహార లోపంతో మెదడు కూడ పూర్ణత్వంతో పని చేయదని ఈ వయసులో మెదడును పూర్తిస్థాయిలో వాడుకోవాలంటే సమగ్ర పోషక విలువలున్న ఆహారాన్ని నిత్యం తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. బలవర్ధకమైన ఆహారం అందించి ఆరోగ్యవంతమైన బాలికలను సమాజానికి అందించాలనే ధ్యేయంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. నెయ్యితో మేధస్సు పెరుగుతుందని పోషకాహార నిపుణులు తెలియజేస్తున్నారు.

పక్కాగా అమలు చేస్తాం



గీత- కస్తూర్బా గాంధి పాఠశాల ప్రత్యేకాధికారి, బీర్కూర్

జనవరి నుంచి అమలుకానున్న కొత్త ఆహార పట్టికను పక్కాగా అమలు చేస్తాం. ప్రతి విద్యార్థినికి పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకునేలా చర్యలు తీసుకుంటాం. నాణ్యమైన భోజనం అందించడంతో ఆడపిల్లలకు అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉంటుంది.

ధర్మదీక్ష గోడప్రతుల ఆవిష్కరణ



గోడప్రతులు ఆవిష్కరిస్తున్న సీపీఎస్ ఉద్యోగులు

రాజంపేట(భిక్కనూరు), న్యూస్‌టుడే: మండలకేంద్రంలో అయుత ధర్మదీక్ష గోడ ప్రతులను సీపీఎస్ ఉద్యోగులు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ.. సీపీఎస్ విధానం రద్దు కోసం వచ్చేనెల 7న గజ్వేల్‌లో అయుత ధర్మ దీక్షను నిర్వహిస్తున్నామన్నారు. 2004 సెప్టెంబరు తర్వాత నియమితులైన ఉద్యోగులకు సీపీఎస్ విధానం అమలు చేయడం దారుణమన్నారు. ఉద్యోగ విరమణ తర్వాత భవిష్యత్తుపై భరోసా లేక బతులు అగమ్యగోచరంగా తయారవుతుందన్నారు. అందుకే సీపీఎస్ విధానం రద్దయ్యే వరకు పోటారం చేస్తామన్నారు. జనవరి 7న తలపెట్టిన ఈ దీక్షలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సై రవిగౌడ్, సీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట ఎల్లారెడ్డి, కోశాధికారి భాస్కర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు పటేల్ అనిల్, విద్యావర్ధన్, కమలాకర్, ముక్తార్, మల్లేష్, స్వామి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రభుత్వవిప్ గంప గోవర్ధన్

బోదకాలను నివారించడమే లక్ష్యం

భిక్కనూరు, న్యూస్‌టుడే: పైలేరియాను పూర్తిగా రూపుమాపడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని జిల్లా మలేరియా అధికారి(డీఎంవో) రాములు పేర్కొన్నారు. శనివారం భిక్కనూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పైలేరియా అవగాహన శిబిరం నిర్వహించి మాట్లాడారు. బోధకాలు సోకిన బాధితులకు నివారణ పద్ధతులు, జాగ్రత్తల గురించి వివరించారు. దోమలతో అప్రమత్తంగా ఉండాలన్నారు. సాయంత్రం వేళ ఇంట్లోకి దోమలు చొరబడకుండా చూసుకోవాలన్నారు. ఇంటిలో, ఇంటి పరిసరాల చుట్టూ దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి సంజీవ్‌కుమార్, పైలేరియా యూనిట్ పర్యవేక్షకులు శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మీపతి, హెచ్‌ఈవో రమేశ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



బాధితులకు అవగాహన కల్పిస్తున్న డీఎంవో



మాట్లాడుతున్న పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఆజాద్

తిరుపతిరావు కమిటీని రద్దు చేయాలి

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: ఫీజుల దోపిడీ అధ్యయనానికి నియమించిన తిరుపతిరావు కమిటీని వెంటనే రద్దు చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి ఆజాద్ పేర్కొన్నారు. శనివారం జిల్లాకేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలకు వత్తాసు పలికేలా ప్రభుత్వం వ్యవహరించడం శోచనీయమన్నారు. అధిక ఫీజులు వసూలు చేసుకోవడానికి తిరుపతిరావు కమిటీ పచ్చజెండా ఊపడం సిగ్గుచేటన్నారు. ఏటా 10 శాతం ఫీజులను పెంచుకోవాలని కమిటీ సూచించడం తగదన్నారు. కమిటీని రద్దు చేయకుంటే విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. సంస్థ జిల్లా అధ్యక్షుడు సురేష్, ప్రధాన కార్యదర్శి విఠల్, నాయకులు రమేష్, కృష్ణ, నరేందర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించాలి

ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్

టేక్రియాల్(కామారెడ్డి గ్రామీణం),న్యూస్‌టుడే: దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహిస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ పేర్కొన్నారు. శనివారం కామారెడ్డి మండలం టేక్రియాల్‌లో కేజీబీవీ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పతంజలి ఉత్పత్తులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ మాట్లాడుతూ...నాణ్యమైన వస్తువులు అందించాలనే ఉద్దేశంతో పతంజలి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. విద్యార్థుల్లో చైతన్యం తెచ్చి దేశంపై అభిమానం పెంచేందుకు కృషి చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం 506 గురుకులాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఆహారం అందిస్తోందని పేర్కొన్నారు. కేజీబీవీల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. కార్యక్రమంలో సర్పంచి దూలం నారాయణ, ఎంపీటీసీ సభ్యుడు శంకర్‌రావు, డీసీసీబీ వైస్‌ఛైర్మన్ ప్రేమ్‌కుమార్, ఆత్మకమిటీ ఛైర్మన్ బల్వంత్‌రావు, పార్టీ మండలాధ్యక్షుడు ఆంజనేయులు, మామిండ్ల రమేశ్, రాజయ్య, ఆంజనేయులు, పతంజలి యోగా సమితి గౌరవాధ్యక్షుడు అంజయ్య, జిల్లా అధ్యక్షుడు రాంరెడ్డి, ప్రతినిధులు సిద్ధాగౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కామారెడ్డి

చర్య తీసుకోవాలని వినతి

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: నాగిరెడ్డిపేట తహసీల్దారు మంత్రునాయక్‌ను దూషించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని శనివారం బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో జిల్లా పాలనాధికారి కార్యాలయ బాధ్యుడికి వినతిపత్రం అందజేశారు. భూముల వివాదంలో అధికారిపై జులుం ప్రదర్శించడం తగదన్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడు బద్యానాయక్, ప్రతినిధులు రాణాప్రతాప్, అమర్‌సింగ్, మోతీరాం, ప్రకాష్‌నాయక్ పాల్గొన్నారు.

నేడు మహాపడి పూజ

భిక్కనూరు, న్యూస్‌టుడే: భిక్కనూరు అయ్యప్ప ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం మహాపడిపూజ నిర్వహించనున్నట్లు అయ్యప్పసేవా సంఘం ప్రతినిధులు అందె మహేందర్‌రెడ్డి, తక్కళ్ల నర్సారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు.

రైతుబంధు చెక్కుల పంపిణీ



చెక్‌లను అందజేస్తున్న మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ రాజమణి

కామారెడ్డి, న్యూస్‌టుడే: కామారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ తరఫున రైతులకు రైతుబంధు చెక్కులను శనివారం పంపిణీ చేశారు. పంట ఉత్పత్తులను మార్కెట్ కమిటీ గోదాముల్లో నిల్వ చేసి రుణం తీసుకోవచ్చని పేర్కొన్నారు. కామారెడ్డి , మాచారెడ్డి మండలాలకు చెందిన పలువురు రైతులకు రూ. 3.95 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు గౌరీశంకర్, డైరెక్టర్లు ఆంజనేయులు, లక్ష్మీనారాయణ, కార్యదర్శి అపర్ణ, తెరాస నాయకుడు గోపీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రూ. 2 లక్షలు మంజూరు



నిధులు అందజేస్తున్న ఎమ్మెల్సీ షబ్బీర్ అలీ

శాబ్ధిపూర్(కామారెడ్డి గ్రామీణం),న్యూస్‌టుడే: కామారెడ్డి మండలం శాబ్ధిపూర్ పద్మశాలీ సంఘం భవనానికి మండలి విపక్ష నేత, ఎమ్మెల్సీ షబ్బీర్ అలీ రూ. 2 లక్షల నిధులు మంజూరు చేశారు. శనివారం హైదరాబాద్‌లో ఆయన నివాసంలో జడ్పీటీసీ సభ్యుడు నిమ్మ మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు విజయ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పద్మశాలీ సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. నిధులు మంజూరు చేసిన ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు నర్సాగౌడ్, లక్ష్మీనర్సింలు, పద్మశాలీ సంఘం ప్రతినిధులు చింతల స్వామి, పెంటయ్య, ప్రకాష్, సుదర్శన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు తీర్మానాలు



సమావేశమైన కాచాపూర్ పంచాయతీ పాలకవర్గం

కాచాపూర్(భిక్కనూరు), న్యూస్‌టుడే: మండలంలోని కాచాపూర్ పంచాయతీ పాలకవర్గం శనివారం సమావేశమై పలు అభివృద్ధి పనులకు తీర్మానాలు చేసింది. సర్పంచి బుల్లె యాదయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సభ్యులు పలు అంశాలపై చర్చించారు. సీసీ రోడ్లు, మురుగుకాల్వల నిర్మాణాలు, తాగునీటి వసతి తదితర అంశాల చర్చకు వచ్చాయి. వచ్చే వేసవి దృష్ట్యా తాగునీటి సరఫరా కోసం ఇప్పటి నుంచే ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచి సుల్తానా, ఎంపీటీసీ సభ్యురాలు చింతమడక కవిత, శ్రీనివాస్‌గౌడ్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

కానరాని 'విద్యుత్తు' వెలుగులు

☛ అంతర్గత కాలనీల్లో అధ్వానం ☛ అరకొరగా ఎల్‌ఈడీ దీపాలు ☛ పూర్తిస్థాయిలో చర్యలు కరవు

- న్యూస్‌టుడే, కామారెడ్డి పట్టణం

☛ జిల్లాకేంద్రంలో సైలన్‌బాబాకాలనీ ప్రాంతాల్లో నెలల తరబడి వీధి దీపాలు వెలగడం లేదు. పలుమార్లు మున్సిపాలిటీలో ఫిర్యాదు చేసినా చర్యల్లేవు. చీకటి పడిందటే చాలు బయటకు వెళ్లే పరిస్థితి లేదు. అశోక్‌నగర్ రైల్వేగేటు నుంచి పంచముఖి హనుమాన్‌కాలనీ వెళ్లే ప్రాంతంలో దీపాలు వెలగని కారణంగా దొంగల భయం నెలకొంది. ద్విచక్రవాహనాల మీద వెళ్లే వారిని ఆపి దోచుకున్న ఘటనలు గతంలో వెలుగు చూశాయి.

☛ గోదాంరోడ్డు, అయ్యప్పనగర్, వీక్లీమార్కెట్ ప్రాంతంలో కుక్కల బెడద తీవ్రంగా ఉంది. కాలనీలో వీధి దీపాలు సక్రమంగా వెలకగపోవడంతో స్థానికులకు ఇక్కట్లు తప్పడం లేదు. పలువురు రాత్రిపూట కుక్కకాటుకు గురైన సందర్భాలున్నాయి. క్షేత్రస్థాయిలో మౌలిక వసతుల కల్పన మాత్రం అధ్వానంగా ఉంది.

దీపాల వివరాలు

హైమాస్ట్ దీపాలు	56
సెంట్రల్ లైటింగ్	152
ఎస్‌వీ దీపాలు	(201ఎంవీ, 153, 126 ఎస్‌వీ)
ఫ్లోరోసెంట్ దీపాలు	5286

ప్రధాన ప్రాంతాలతో పాటు అంతర్గత కాలనీల్లో దీపాలు వెలగక అంధకారం అలుముకుంటోంది. వీధి దీపాలను సంపూర్ణంగా వెలగించడానికి కార్యాచరణ రూపొందించినా అమలు కావడం లేదు. జిల్లాకేంద్రం కాంతులీనేలా చర్యలు చేపడతామన్నా అతీగతీ లేకుండా పోతోంది. వీధి దీపాల కొనుగోళ్లకు చర్యలు చేపట్టినా ఆశించిన మేర ప్రయోజనం చేకూరడం లేదు. ఎల్‌ఈడీ దీపాలను పూర్తి స్థాయిలో బిగించక అంధకారం నెలకొంటోంది.



గోదాం రోడ్డులో ఇటీవల ఎల్‌ఈడీ దీపం బిగించినా వెలుగులు లేవు

క్షేత్రస్థాయిలో పరిస్థితి

☛ జిల్లాకేంద్రం సుందరంగా కనిపించాలంటే రాత్రిపూట వెలుగులు ప్రధానం. పట్టణంలో మొత్తం 33 వార్డులున్నాయి. లక్షకు పైగా జనాభా నివసిస్తోంది.

☛ నెలల తరబడి దీపాలు పాడైనా చర్యలు గగనమయ్యాయి.

☛ బల్దియాకు వచ్చి ఫిర్యాదు చేసినా విద్యుత్తు దీపాలను సక్రమంగా బిగించడం లేదు.

☛ కనెక్షన్ ఇవ్వడంలో నిర్లక్ష్యం చేస్తున్నారు.

అంతా అస్తవ్యస్తం

☛ జిల్లాకేంద్రంలో ఎక్కడెక్కడ దీపాలు వెలగడం లేదనే వివరాల నిమిత్తం మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగం క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలు సేకరించాలి.

☛ సహాయక ఇంజినీర్లు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది.

☛ అధికారులు కార్యాలయం నుంచి ఆరుబయట కాలు కదపడం లేదు. గత కౌన్సిల్ హయాంలో కౌన్సిలర్లే దీపాలు ఏర్పాటు చేసి బిల్లులు పొందేవారు. అటు సిబ్బంది కాకిలెక్కలు చూపి కాసులు దండుకున్నారనే ఆరోపణలున్నాయి.

రాత్రిపూట తీవ్ర ఇబ్బందులు



రాజమౌళి, అంబేద్కర్ నగర్

మా 18 వార్డులో దీపాలు వెలుగక రాత్రి పూట తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అధికారులు పట్టించుకోవడం లేదు. గల్లీలో పాముల బెడద ఉంటుంది. వెంటనే దీపాలు ఏర్పాటు చేయడానికి కృషి చేయాలి.

ఫిర్యాదు చేసినా స్పందన లేదు



స్వామి, సైలన్‌బాబాకాలనీ

దీపాలు వెలగడం లేదని మున్సిపాలిటీ సిబ్బందికి ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడం లేదు. పాలకులు కాలనీల్లో పర్యటించాలి. అపుడే ప్రజా సమస్యలు తెలుస్తాయి. ఎల్‌ఈడీ దీపాలను సక్రమంగా ఏర్పాటు చేయడం లేదు.

చర్యలు తీసుకుంటాం...

రామాంజనేయరెడ్డి, కమిషనర్

వార్డుల్లో వీధి దీపాలు వెలగకపోతే కార్యాలయంలో ఫిర్యాదు చేయాలి. ప్రధాన ప్రాంతాలే కాకుండా అంతర్గత కాలనీల్లో వెలుగులు పంచాలన్నదే బల్దియా ఉద్దేశం. ప్రస్తుతం జిల్లాకేంద్రంలో ఎల్‌ఈడీ దీపాల ఏర్పాటు కొనసాగుతోంది.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి: పీడీ

రాజంపేట(భిక్కనూరు), న్యూస్‌టుడే: మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని డీఆర్‌డీవో చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన రాజంపేట మండలకేంద్రంలో ఎస్‌బీఐ బ్రాంచి పరిధిలోని మహిళా సంఘాలకు రూ. 3.55 కోట్ల రుణాలు పంపిణీ చేసి మాట్లాడారు. మండలంలో 86 సంఘాల్లో 961 మంది సభ్యులకు ఈ రుణం అందుతుందన్నారు. ఇందులో చాలా మంది మహిళలు స్వయంగా వ్యాపారం చేయడానికి ముందుకురావడం అభినందనీయమన్నారు. కిరాణా దుకాణం, హోటళ్లు, చెప్పుల దుకాణాలు, కూరగాయల సాగు కోసం దరఖాస్తులు చేసుకున్నారన్నారు. బ్యాంకు మేనేజర్ నరసింహన్ మాట్లాడుతూ.. మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తారన్నారు. కార్యక్రమంలో ఏజీఎం మారుతి, తహసీల్దార్ జగదీశ్, సర్పంచి పుష్ప, ఏపీఎం రాజారెడ్డి, ఐకేపీ సిబ్బంది సాయిలు, శ్రీనివాస్, రాజు, రమేశ్, భాగయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీడీ చంద్రమోహన్‌రెడ్డి

రాజంపేటలో పోలీసు పల్లెనిద్ర

రాజంపేట(భిక్కనూరు), న్యూస్‌టుడే: మండలకేంద్రంలో పోలీసులు పల్లెనిద్ర కార్యక్రమాన్ని శనివారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రవిగౌడ్ ప్రత్యేక గ్రామసభను ఏర్పాటు చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రజలు సహకరించాలని సూచించారు. గ్రామంలో కొత్తవ్యక్తుల సంచారం, అసాంఘిక కార్యకలాపాలు కొనసాగితే వెంటనే సమాచారం అందివ్వాలన్నారు. వివరాలు చెప్పిన వ్యక్తుల పేర్లు రహస్యంగా ఉంచుతామన్నారు. కొత్త సంవత్సరం వేడుకల దృష్ట్యా యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపినా, అర్ధరాత్రి ఇతరులకు ఇబ్బంది పెట్టినా కేసులు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు గుర్రాల రవి, మాజీ సర్పంచి దుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎస్సై రవిగౌడ్

ఆరుచోట్ల తనిఖీలు : సీఐ

కామారెడ్డి, న్యూస్‌టుడే: కొత్త సంవత్సర స్వాగత వేడుకల సందర్భంగా మద్యం తాగి వాహనాలు నడిపించకుండా జిల్లా కేంద్రంలో చర్యలు తీసుకుంటున్నట్లు పట్టణ సీఐ శ్రీధర్‌కుమార్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఆరు ప్రాంతాల్లో ఆదివారం అర్ధరాత్రి 12 గంటలు దాటిన తర్వాత బ్రీత్ అనలైజర్ ద్వారా తనిఖీలు చేపట్టనున్నామన్నారు. కొత్తబస్టాండు, డిగ్రీ కళాశాల మైదానం, రైల్వేస్టేషన్ ప్రాంతం, సిరిసిల్లా రోడ్డులోని గంజు ప్రధాన ద్వారం, హౌజింగ్‌బోర్డు కాలనీ, నిజాంసాగర్ చౌరస్తా ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తామన్నారు. మద్యం తాగి వాహనం నడిపినా, ద్విచక్రవాహనాలపై ముగ్గురు వెళ్లినా చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైన ప్రాంతాల్లో చిత్రాలు కూడా తీయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

రాణా పన్ను చెల్లింపు

రాజంపేట(భిక్కనూరు), న్యూస్‌టుడే: మండలకేంద్రంలోని రాణా పన్నును ఎస్సై రవిగౌడ్ పంచాయతీ కార్యదర్శి శ్రీధర్‌కు శనివారం చెల్లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక గ్రామపంచాయతీకి చెల్లించాల్సిన పన్ను రూ. 2388ను చెక్కు రూపంగా అందజేశామన్నారు.

కామారెడ్డి

పంచముఖి హనుమాన్ ఆలయంలో అన్నదానం

కామారెడ్డి సాంస్కృతికం, న్యూస్‌టుడే: కామారెడ్డి జిల్లా కేంద్రములోని పంచముఖి హనుమాన్ ఆలయంలో శనివారం అన్నదానం కార్యక్రమం చేపట్టారు. భక్తులకు ప్రతి శనివారం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం చేపడుతున్నామని ఆలయకమిటీ అధ్యక్షుడు గైని శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో ఆలయకమిటీ ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పనులు సత్వరం పూర్తి చేయాలి



అధికారులతో సమీక్షిస్తు న్న ప్రభుత్వవిప్ గంప గోవర్ధన్

కామారెడ్డి, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో ఆర్‌అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పనుల్ని సత్వరం పూర్తి చేయాలని ప్రభుత్వవిప్ గంప గోవర్ధన్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం కామారెడ్డి ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. శాఖాపరంగా చేపడుతున్న పనుల పురోగతిపై సమీక్షించారు. రహదారులు, భవనాల నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. జాప్యం లేకుండా సకాలంలో పూర్తి చేయించాలన్నారు. సమావేశంలో ఈఈ అంజయ్య, డీఈ శ్రీనివాస్, ఏఈ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మ దీక్షను విజయవంతం చేయాలి

మాచారెడ్డి, న్యూస్‌టుడే: సీపీఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జనవరి 7న చేపట్టనున్న అయుత ధర్మ దీక్షను విజయవంతం చేయాలని సంఘం మాచారెడ్డి మండల అధ్యక్షుడు గట్టుకింది ప్రశాంత్ కోరారు. మాచారెడ్డి మండల విద్యావనరుల కేంద్రంలో శనివారం గోడప్రతులను ఆవిష్కరించి మాట్లాడారు. సిద్దిపేట జిల్లాలో గజ్వేల్‌లో చేపట్టనున్న దీక్షకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సునీత, అంతయ్య, శ్రీకాంత్‌రెడ్డి, వీఆర్వోల సంఘం మండలాధ్యక్షుడు సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల సముదాయాల మధ్య దారి వదలాలి

భిక్కనూరు, న్యూస్‌టుడే: రెండు పడక గదుల ఇళ్ల సముదాయాల మధ్య దారి వదలాలని ఆర్డీవో శ్రీను, జిల్లా పట్టణ ప్రణాళిక అధికారి జలందర్‌రెడ్డి సూచించారు. శనివారం వారు భిక్కనూరు మండల కేంద్రంలో రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం కోసం ఎంపిక చేసిన స్థలాన్ని పరిశీలించి మాట్లాడారు. పాత జాతీయ రహదారికి ఇరుపక్కల స్థలాన్ని ఎంపిక చేయడంతో ఆ స్థలం ఎప్పటికైన కేంద్ర ప్రభుత్వానికే చెందుతుందన్నారు. రహదారిని ఆక్రమించకుండా ఇళ్లనిర్మాణం చేపట్టాలన్నారు. ఇళ్లు నిర్మించేటప్పుడు ప్రతి బ్లాకు మధ్య దారి వదిలాలని సూచించారు. ప్రస్తుతం ప్లాన్ మార్చి కొత్త ప్లాన్ ప్రకారంగా ఇళ్లను నిర్మించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జాతీయరహదారుల పీడీ హమీద్ అలీ, జీఎంఆర్ పీడీ పోతులయ్య, జడ్పీటీసీ సభ్యుడు నంద రమేష్, సర్పంచి నర్సింహారెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ అమృతారెడ్డి, తహసీల్దార్ సుధాకర్‌రెడ్డి, ఆర్ఐ మహ్మద్, రవీందర్‌రెడ్డి, వీఆర్వో రవి తదితరులు పాల్గొన్నారు.



ఇళ్ల నిర్మాణ ప్రదేశంలో ఆర్డీవో, ప్రజాప్రతినిధులు

విధులపై అవగాహన అవసరం

ఉగ్రవాయి(కామారెడ్డి గ్రామీణం),న్యూస్‌టుడే: విధులు బాధ్యతలపై గ్రామజ్యోతి కమిటీ సభ్యులు అవగాహన కలిగి ఉండాలని శిక్షకుడు బత్తుల రవి పేర్కొన్నారు. శనివారం కామారెడ్డి మండలం ఉగ్రవాయిలో సర్పంచి బాల్‌కిషన్‌గౌడ్ అధ్యక్షతన గ్రామజ్యోతి కమిటీ సభ్యులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా శిక్షకుడు మాట్లాడారు. స్థానిక వనరులను సద్వినియోగం చేసుకొని అభివృద్ధికి ప్రణాళికలు వేసుకోవాలని సూచించారు. సభ్యులకు ఆరోగ్యం, పోషకాహారం, విద్య, వ్యవసాయం, పారిశుద్ధ్యం, నగదురహిత లావాదేవీలు, ఎల్‌ఈడీ బల్బుల వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కార్యదర్శి రవీందర్ రావు, గ్రామజ్యోతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గోడ ప్రతుల ఆవిష్కరణ



గోడ ప్రతులను ప్రదర్శిస్తున్న భజరంగ్‌దళ్ సభ్యులు

బీబీపేట, న్యూస్‌టుడే: బీబీపేట మండల కేంద్రంలో శనివారం భజరంగ్‌దళ్, ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గోడప్రతుల ఆవిష్కరణ చేపట్టారు. జనవరి 1 దండగా ఉగాదే మన పండగా అని నినాదాలు చేశారు. కార్యక్రమంలో భజరంగ్‌దళ్ సభ్యులు రాజేందర్ గుప్తా, సతీష్, నర్సింలు, శ్రీకాంత్, మధు, నవీన్, ప్రశాంత్, వంశీలాల్, రాములుగౌడ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ మంగమ్మ

కామారెడ్డి గ్రామీణం, న్యూస్‌టుడే: కామారెడ్డి మండలంలో అన్ని గ్రామాలను స్వచ్ఛంగా తీర్చిదిద్దాలని ఎంపీపీ మంగమ్మ పేర్కొన్నారు. శనివారం కామారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులు, ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ... వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. వందశాతం పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. హరితహారంలో నాటిన మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. పింఛన్ల పంపిణీలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో చిన్నారెడ్డి, ఈవోపీఆర్డీ నాగేశ్వర్, ఏపీవో సాయిబాబా, కార్యదర్శులు రవీందర్‌రావు, నవనీత, మాధవీలత, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

కామారెడ్డి కాలనీ కబుర్లు

వాసవీనగర్(కామారెడ్డి పట్టణం): వాసవీనగర్‌లో గీతా తత్వార్థ జ్ఞాన సత్సంగం ఆధ్వర్యంలో శ్రీకృష్ణగీతాభవన్‌లో శనివారం ఆధ్యాత్మిక ప్రవచనల హరి నిర్వహించారు. సాధూపరిషత్ ప్రతినిధి కృష్ణానంద స్వామి ప్రవచనాలు బోధించారు.

వివేకానందకాలనీ(కామారెడ్డి పట్టణం), న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలో వ్యాపార ధ్రువీకరణ పత్రాలు పొందే యజమానులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పురపాలక అధికారులు పేర్కొన్నారు.

రైల్వేకమాన్ (కామారెడ్డి పట్టణం): స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా శనివారం పురపాలక సిబ్బంది ఆయా వార్డుల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. 28, 29, 16 వ వార్డుల్లో పిచ్చిమొక్కలు, చెత్తచెదారం తొలగించారు.

అశోక్‌నగర్, శ్రీనివాసనగర్(కామారెడ్డి పట్టణం): అక్రమ కుళాయి కనెక్షన్లపై చర్యలు తప్పవని పురపాలక శాఖ అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టి అక్రమాలను గుర్తిస్తామన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



27వ వార్డులో పనులను ప్రారంభిస్తున్న ఛైర్‌పర్సన్ సుష్మ

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాకేంద్రంలో 27వ వార్డులో శనివారం సీసీ రోడ్డు పనులను మున్సిపల్ ఛైర్‌పర్సన్ సుష్మ ప్రారంభించారు. రూ.లక్ష ఎస్ఎఫ్‌సీ నిధులతో ఈ పనులను చేపడుతున్నారు. పనులను నాణ్యంగా చేస్తూ త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మాసుల లక్ష్మీనారాయణ, ప్రతినిధులు దామోదర్, రాంచంద్రం, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా ఉంటాం



బాధితులకు నగదు, వంటసామగ్రి అందజేస్తున్న తహసీల్దార్ రవీందర్

పాతరాజంపేట(కామారెడ్డి గ్రామీణం),న్యూస్‌టుడే: అగ్నిప్రమాద బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని తహసీల్దార్ రవీందర్ పేర్కొన్నారు. శనివారం కామారెడ్డి మండలం పాతరాజంపేటలో అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులను పరామర్శించారు. ఘటన స్థలాన్ని పరిశీలించారు. బాధితులకు వ్యక్తిగతంగా కొంత నగదు, వంటసామగ్రి అందించారు. ప్రభుత్వ పరంగా పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సర్పంచి షేక్‌హైమద్, ఉపసర్పంచి నరేష్, వీఆర్వో సుధాకర్‌రావు, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హామీలు విస్మరిస్తున్న ప్రభుత్వం

భిక్కనూరు, న్యూస్‌టుడే: ప్రజలకిచ్చిన హామీలు నిలబెట్టుకోవడంలో తెరాస ప్రభుత్వం విఫలమైందని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధానకార్యదర్శి ఉదయ్‌శర్మ విమర్శించారు. శనివారం ఆయన భిక్కనూరు రైల్వేస్టేషన్ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలకు సంపూర్ణభోజన పథకం అమలు చేస్తున్నప్పటికీ ఇంకా దొడ్డు బియ్యాన్నే సరఫరా చేస్తున్నారన్నారు. దొడ్డుబియ్యం సరిగా ఉడకకపోవడం, ముద్దగా కావడంతో చాలా మంది గర్భిణులు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రాల్లో తినడం లేదన్నారు. సంపూర్ణ భోజన పథకం కింద సన్నబియ్యం సరఫరా చేస్తామని పేర్కొన్న ప్రభుత్వ హామీ కేవలం పాఠశాలలకే పరిమితమైందన్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్‌నాయకులు బాబు, శ్రీకాంత్, ప్రకాశ్, శ్రీకాంత్, మంజుల, రాణి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉదయ్‌శర్మ

తాగి వాహనం నడిపితే చర్యలు

బీబీపేట, న్యూస్‌టుడే: తాగి వాహనం నడిపితే చర్యలు తప్పవని బీబీపేట ఎస్సై శోభన్‌బాబు తెలిపారు. శనివారం ఠాణాలో విలేకర్లతో మాట్లాడారు. ఆదివారం సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు మండలంలో అన్ని గ్రామాల్లో పెట్రోలింగ్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఏఎస్సైలు భువనేశ్వర్, లింబాద్రి, కానిస్టేబుళ్లు, తదితరులు పాల్గొన్నారు.

డీఆర్‌డీవోకు అభినందనలు

నిజామాబాద్ సిటీ, న్యూస్‌టుడే: స్త్రీ నిధి రుణాలు పొందడంలో రాష్ట్రంలో మన జిల్లా మొదటి స్థానంలో రావడం అభినందనీయమని నిజామాబాద్ ఎంపీ కవిత అన్నారు. దీనికి గాను అవార్డు పొందిన డీఆర్‌డీవో వెంకటేశ్వర్లును ఎంపీ కవిత, ఇన్‌ఛార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డిలు అభినంధించారు. కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్‌లో శనివారం ఎంపీని డీఆర్‌డీవో కలిశారు. మహిళ సంఘాలకు రుణాలు అందజేయడంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆమె చెప్పారు. ఎనిమిది విభాగంలో మన జిల్లాకు చెందిన వారికే ప్రథమ స్థానం వచ్చిన విషయాన్ని ఎంపీకి తెలియజేశారు. ఇందులో ఐకేపీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుంట గంగారెడ్డి, డీపీఎం శ్రీనివాస్, ఏపీఎం ఉమాకిరణ్, ప్రసాద్, విజయ్, గిరీష్ ఉన్నారు.



డీఆర్‌డీవో వెంకటేశ్వర్లును అభినంధిస్తున్న ఎంపీ కవిత, ఇన్‌ఛార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి

భాజపాతోనే సుపరిపాలన

యువమోర్చా జిల్లా అధ్యక్షుడు సుధాకర్

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: భాజపాతోనే సుపరిపాలన సాధ్యమని యువమోర్చా జిల్లా అధ్యక్షుడు జూలూరి సుధాకర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోదీ సంక్షేమ పథకాలతో ప్రజల్లో అభిమానం పెరుగుతోందన్నారు. తెలంగాణలో అధికారంలోకి రావడానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. అవినీతి రహిత పాలన భాజపాతోనే సాధ్యమన్నారు. సమావేశంలో యువమోర్చా రాష్ట్ర ప్రతినిధి అనంతకృష్ణ, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సిద్ధిరాములు, మోర్చా ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జూలూరి సుధాకర్

EENADU CLASSIFIEDS

AGRIBUSINESS

సిరులు కురిపించే శ్రీగంధం, ఎర్రచందనం మొక్కలను మీ పిల్లలకు ఆస్తిగా ఇవ్వండి. అన్ని రకాల శ్రీగంధం, ఎర్రచందనం మొక్కలు అతి తక్కువ ధరకే లభించును. ✆ 9177773683

AUTOMOTIVE

VEHICLES FOR SALE

2017 NEW **ASHOK** Leyland 51 Seaters 15,25,000/-. 2011 Leyland 210 Wheel Base 51 Seater 7,95,000/-. 2012 Swaraj Mazda 32 Seaters 6,95,000/-. Finance 75% available. ✆ 95333 31111.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

జిల్లావారిగా డోర్ టు డోర్ డెలివరి చేయుటకు డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. తక్కువ పెట్టుబడి అధిక రాబడి సంప్ర: S.M.S టెలిషాపింగ్ ✆ 9985124526 7019874223

BUSINESS OFFER

LED Lights తయారుచేస్తూ రోజూ అధిక ఆదాయం సంపాదించండి. రా మెటీరియల్ ఫ్రీ. బైబ్యాక్ అగ్రి 2yrs. No Processing Fee ✆ 7840075254/ 7210864919

మెడ్చల్‌లో రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడిదారులు కావలెను. అతి తక్కువ ధరలో పేట్టుబడులు పెట్టండి ఒక సంవత్సరంలో అత్యధికంగా లాభాలు పొందండి. ✆ 9642841199/ 040-29701199.

EDUCATION

HOME TUTIONS

NZB హోం ట్యూషన్స్ 10th, Diploma, B.Tech విద్యార్థులు ట్యూషన్ కొరకై సంప్రదించండి. Spl in Maths. ✆: 7731033499.

DISTANCE EDUCATION

Guidence for 10th, 12th, Degree, PG, MBA, MCA, B.Ed, D.Ed, B.Tech, ITI, LLB, M.Ph, PHD St. Aloysius March Exams ✆ 9160081597/ 7093266087

NIOS Open SSC, ఇంటర్, డిగ్రీ ఒకే సంIIలో పూర్తి. ఉద్యోగాలకు, పై చదువులకు, ప్రమోషన్లకు అర్హులు. సంII వివేకనంద విద్యాకేంద్రం, NZB. ✆: 7396538600. ఫర్ డిస్‌కంటిన్యూడ్ ఓన్లి.

HOME NEEDS

WATER PURIFIER

R U Drinking Safe Water? Convertur Bore Water & Tap Water into Pure Drinking Water M.R. Aqua. ✆: 7396178836, 9393044663.

PEOPLE CARE

OLD AGE HOME

మీ ఇంటివద్ద వృద్దులను చూసుకొనుటకు ఇంటిపని, వంటపని చేయుటకు ఆడవాళ్ళని మగవాళ్ళని 24 గంIIలు సర్వీస్సు ఇవ్వగలము. హైదరాబాద్. ✆ 97043 71576, 72860 26405.

REAL ESTATE

FLAT FOR SALE

2BHK Flat No 502 5th floor 950 Sqfts Satyam Apartments Kanteshwar Nizamabad. Price 13.5 Lakhs. Contact: 9440060142, 8464848424. NZB.

NZB కొత్తగా కట్టబోయే కలెక్టరేట్ ఆఫీసు దగ్గర D.T.C.P. లే అవుట్ ప్లాట్స్ అమ్మబడును. ఆల్ డెవలప్‌మెంట్స్. తారకరామనగర్. ✆: 9700045965, 9550905509.

నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు గేటెడ్ కమ్యూనిటీలో 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15 లక్షలు, 18 లక్షలు ఎమినిటీస్ + ✆ 81010 10169, 81010 10168.

HOUSE FOR SALE

కంతేశ్వర్ టెంపుల్ సమీపంలో ఓల్డ్ హౌజింగ్‌బోర్డు వెనుకగల 540 గII నార్త్, వెస్ట్ రోడ్ సదుపాయం గల ఇల్లు అమ్మబడును. సంప్రII ✆: 9866379997.

నిజామాబాద్ వీక్లి మార్కెట్‌లోగల 70 గజాల సౌత్‌ఫేజ్ ఇల్లు అమ్మబడును. సంప్రదించండి. Ph: 9440574435, 8096616313.

MG ఫంక్షన్ హాల్, మాణిక్‌ప్రభు గుడి వెనుక గాజుల్‌పేట్‌లో 200 గIIలో గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్‌ఫ్లోర్, ఈస్ట్ ఫేస్ గల ఇల్లు అమ్మబడును. Contact No. 9494198412, 9494198416.

నిజామాబాద్ జిల్లాలో సీతారాంనగర్ లొకాల్టీలో 100 గజాలలో నిర్మించబడిన G+1 బిల్డింగ్ అమ్మబడును. సంప్రII Cell: 98492 10517.

LAND FOR SALE

134 **ఎకరాల** పండ్లతోట నెల్లూరు జిల్లా ఒజిల్ మండలం ఆర్మేనుపాడు గ్రామం NH 15 కు దగ్గర్లో సూర్యవనం అమ్మకం. 94401 83778, 94917 79999.

PLOT FOR SALE

MEDCHAL 444, 267 & 240 Sq.Yds Plots With All Developments For Sale With Bank Loans 9866983900, 8712896467.

కామారెడ్డి పంచముఖి హనుమాన్ కాలనీ, అడ్లూర్ రోడ్డుకు ఇల్లు, టెక్రియాల్‌లో 222 గII ప్లాట్ అడ్లూర్ ఎల్లారెడ్డి వద్ద ప్లాట్ అమ్మబడును. సెల్: 9603777999.

Hyd హైవే ప్రక్కన డిచ్‌పల్లి మంII, ధర్మారం(బి) గ్రాII, శివారులోగల "శ్రీని" వెంచర్‌లో 200 గIIల E/F 200 గIIల W/F ప్లాట్లు కలవు. No. Brokers. ✆: 9848719597, 9491320640.

లేఔటు ప్లాట్లు అమ్మబడును. నిజామాబాద్ నగర శివారులో మాధవనగర్ సాయి మందిర్ సమీపంలో HYD Roadకు అతిదగ్గరలో కాంపౌండ్ వాల్‌తో గేటెడ్ కమ్యూనిటి రోడ్స్, డ్రైనేజి, విద్యుత్ సౌకర్యం, రోడ్‌కిరువైపుల చెట్లు మొదలగు సౌకర్యాలతో లేఔట్ ప్లాట్లు అమ్మబడును. సంప్రదించండి. Cell Nos: 9848031658, 9000990888.

హైదరాబాద్ పెద్దఅంబర్‌పేట్, హయత్‌నగర్, కొహెడ, జనచైతన్య, శ్రీమిత్ర, అIIమెట్, బాటసింగారం, తుర్కయాంజాల్, శంషాబాద్‌లో ప్లాట్లు కొనబడును. ★ రవి 9347454990/ 9849454990

NZB బోర్గం(P) భారతి గార్డెన్ వెనుక గల సరోజిని దేవి గేటెడ్ కమినిటి నందు (DTCP) లే అవుట్ ప్లాటు అమ్మబడును. ✆: 9059301177.

మేడ్చల్‌లో HMDA ఓపెన్ ప్లాట్లు బ్యాంక్‌లోన్స్ అమ్మబడును. హైటెక్‌వ్యాలీ స్కూల్ రోడ్ ✆ 9642841199/ 040 29701199

ప్లాట్లు కొనబడును

హైదరాబాద్‌లో హయత్‌నగర్, కోహెడ, తొర్రూర్, బాటసింగారం, సాగర్‌పంపు, మజీద్‌పూర్, గుంతపల్లి, తుప్రాన్‌పేట్, మల్కాపూర్, జనహర్షలో ప్లాట్లు కొనబడును.

9848797945
9393523941

COMMERCIAL SPACE FOR SALE

శద్ధానంద్‌గంజ్ నిజామాబాద్‌లో 400 Sq.Yds (4736 Sq.Ft) కమర్షియల్ బిల్డింగ్ అద్దెకు/ అమ్మబడును. 100% వాస్తు. 60 లక్షలు ఫిక్స్‌డ్. 040 - 65553399/ 64503399.

LEASE / RENT

Commercial Space for Lease/ Rent at Nr. Siddarth School, Puranipet Jagityal 2600 Sft (Cellar), G+3 2850 Sft Each Newly Constructed Buldg ✆ 9440069668/ 9849619623

ప్రముఖ స్కూల్ కొరకు బిల్డింగ్ అద్దెకు/లీజుకు కావలెను. నిజామాబాద్ నగరంలో వెల్ ఎస్టాబ్లిష్డ్ స్కూల్ బ్రాంచ్ కొరకు వినాయక్‌నగర్/ఆర్యనగర్ ప్రాంతంలో రడీ బిల్డింగ్ గాని లేదా కట్టించి ఇచ్చినా సరే బిల్డింగ్ అద్దెకు/లీజుకు కావలెను. సంII 8919726138.

WANTED

MNC Require Commercial Space On Rent With Good Visibility, And Ample Parking Call: 9849217724, rakesh@earthwide.in

ఎకరానికి 4-5 లక్షల చొప్పున 3-5 ఎకరాల వ్యవసాయ భూమి కొనుగోలు కావలెను. సంప్రదించండి. M: 8790696329.

TOLET

Rent Duplex House from Rent 3 Bedrooms 2nd fl & 3r floor in Khaleelwadi, No Car Parking all Facility with Sofa, Bed, Dyning Table & Gas Connection Contact: 8464862345, 9948491965.

COMMERCIAL

Rent NZB Rly Stn, Subashnagar Commarcial Space Available for rent Suitable for Hostels/ Banks/ Offices/ Schools. ✆: 8106593439, 9848384605.

JOBS

Sri Jalaram Plastics Palda Wanted Computer Operator-2, Accountant-2, Superviosrs-2. ✆ : 7013068827, 08462-287222.

హైదరాబాద్ వృద్ధాశ్రమంలో 24 గంII పని చేయుటకు ఆయాలు, అటెండర్లు 20 నుండి 50 సంIIరాల వయస్సు గల ఆడ/మగవారు కావలెను. జీII 9-10 వేలు. ✆ 9603571029/ 8143071029

రామకృష్ణ ఓల్డేజ్‌హోం హైదరాబాద్‌లో ముసలివారికి సేవచేయుటకు స్త్రీ/ పుII 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం.లు, మంచి జీతం+ భోజనం వసతి ఉచితం. ఏజంట్లు కూడా కావలెను. మంచి కమీషన్ కలదు. ✆ 95151 19570, 98493 26690.

ప్రముఖ సర్వేసంస్థలో 2 సంవత్సరాల వరకు సామాజిక, రాజకీయ అవగాహన ఉన్న వ్యక్తులు, సంస్థలు కావలెను. Qly: డిగ్రీ & ఎబో సంIIప్ర 7337409798/ 9640498417

హైదరాబాద్‌లోని ఒక చిన్న కుటుంబానికి ఇంటిలో ఉండి పసిబిడ్డను చూసుకోవటానికి మరియు వంట చేయటానికి ఇద్దరు మహిళలు కావలెను. వయసు 30 సంIIలు, అనుభవం 2-3 సంIIలు, జీతము: 10,000 - 12,000, 9848069663కు కాల్ చేయండి.

ఆస్కార్ చిట్స్ ప్రైII లిII నిజామాబాద్ & ఆర్మూర్ బ్రాంచ్ యందు పని చేయుటకు ASST. బిజినెస్ మేనేజర్స్ & కలెక్షన్ బాయ్స్ కావలెను. అనుభవం గలవారికి ప్రాధాన్యత. ✆ : 8466995877, 8466998458, 8466997514.

NZB ATUL మోటర్స్‌లో పని చేయుటకు 3వీలర్ మెకానిక్స్, ఆఫీస్ బాయ్ కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత. జీ. 6K-8K. ✆ : 9121143767, 9121143769, ఇంటర్వ్యూ తేది: 2, Jan-2018.

Kubata ట్రాక్టర్ షోరూం NZB నందు పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. బైక్ తప్పనిసరి. ఆసక్తిగలవారు సంప్రదించండి. ✆ : 9133782347.

ఆయా, వార్డ్‌బాయ్స్, ANM & GNM లు హైదరాబాద్‌లో గల అభయ ఓల్డేజ్ హోంలో పనిచేయుటకు కావలెను. జీII 8 వేల నుండి. + భోజనం+ వసతి 9391771029/ 9603571029

అర్జెంట్. డ్రైవర్స్ కావలెను. అనుభవం గల డ్రైవర్ స్కూల్‌బస్ నడుపుట కొరకు కావలెను. ✆ : 8919857503, 9491741646, 8008544207.

ముసలి బామ్మలకు సేవ చేయుటకు ఆయాలు (స్త్రీలు) కావలెను. జీతం: నెలకు 10,000/- + భోజనం+ వసతి. సాయిబాబా వృద్ధాశ్రమం సికింద్రాబాద్-09. ✆ 9505512220/ 9247593725

Hyd లో 5 స్టార్ హోటల్స్‌లో పనిచేయుటకు హెల్పర్స్ కావలెను. జీతం:12,000. రూం+మీల్స్ ఫ్రీ. డైరెక్ట్‌జాబ్. Age: 18-28. Cont: 9581678034/ 9912074715.

పూజా కలర్‌ల్యాబ్ నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ (M/F) & ఆఫీస్‌బాయ్స్ కావలెను. సంII. ✆: 8121072072.

హైద్రాబాద్ 5స్టార్ హోటల్స్‌లో క్యాటిరింగ్ బాయ్స్ కావలెను జీ: 8000/- 12000/- రూం+ భోజనం+ బస్‌పాస్ ఫ్రీ. Age: 18-25. No Fee. ✆ 7337004199/ 9553205592

Wanted Good Experienced Typist having good Knowledge in English. ✆: 8464862345, 9948491965.

Required M-Pharmacy, B-Pharmacy, RMP Doctors, Computer Operators Contact. ✆: 8096286919, 8099999242.

MARKETING / SALES

సేల్స్ ఏజెంట్స్ కావలెను. ఆధునికంగా మన సంస్కృతిని కాపాడుకుందాం అన్ని శుభకార్యాలకు వేద ఆశీర్వచనాన్ని మీ సందేశంతో పాటు వీడియోద్వారా పంపించండి. FB/ వాట్సప్‌లో షేర్‌చేసుకొండి. Ph: 9701763388

FACULTY / TEACHERS

Wanted Well Experianced Faculty to teach in a Reputed Jr. College Nizamabad & Armoor. Physics & Chamistry - M.Sc/ B.Sc. (MPC), Cont: 9392013228, 8688772220.

MEDICAL

Wanted M.S. Ortho Surgeon and B.Sc GNM or ANM Nurses for 50 Bed Multi Speciality Hospital Accommodation with Attractive Salary. Cont: 91820 95551.

Medical Representatives required at Nizambad for Atlanta Biotec 1-2 Years Exp. or Fresh Graduates. Send your Resume to Email: atlantabiotecjobs@gmail.com

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

స్వచ్ఛభారత్‌లో భాగస్వాములు కావాలి

ఇందూరు సిటీ: స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రతీఒక్కరు భాగస్వాములు కావాల్సిన అవసరముందని సీపీ కార్తికేయ అన్నారు. శనివారం ఉదయం పోలీసులైన్‌లో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో సీపీ కార్తికేయ, అదనపు డీసీపీ రాంరెడ్డి, ఏసీపీలు సుదర్శన్, రవీందర్ పాల్గొన్నారు. పిచ్చిమొక్కలు, చెత్తను తొలగించి పరిసరాలు శుభ్రం చేశారు. పరిసరాలు శుభ్రంగా ఉంటే ఎలాంటి వ్యాధులు రావన్నారు. స్వచ్ఛభారత్ ఎంతో అద్భుతమైన కార్యక్రమమని, దీన్ని విజయవంతం చేయాల్సిన ఆవశ్యకత ప్రతీ ఒక్కరిపైన ఉందన్నారు.

ఫలితమిచ్చిన ప్రయోగాత్మక సాగు

ఉప్లూర్(కమ్మర్‌పల్లి),: మండలంలోని ఉప్లూర్ గ్రామంలో బోదెపద్ధతిలో ప్రయోగాత్మకంగా సాగు చేసిన ఏసీసీ 79 కొత్త పసుపు వంగడం అధిక దిగుబడితో విజయవంతమైంది. కొమ్ముల రవీందర్‌రెడ్డి వ్యవసాయక్షేత్రంలో సాగు చేసిన ఏసీసీ 79 పసుపు వంగడాన్ని శనివారం శాస్త్రవేత్త కిషన్‌రెడ్డి పరీక్షలు నిర్వహించడంతో నిర్ధరించబడింది. రెండేళ్లుగా కిషన్‌రెడ్డి సలహాలతో బోదె పద్ధతిలో ఎర్రగుంటూర్, పీటీఎస్10 రకాల పసుపును సాగు చేస్తున్న రైతులు ఈ ఏడాది కొత్త వంగడం ఏసీసీ79ను సాగు చేశారు. ఎకరానికి పచ్చి పసుపు 176 క్వింటాళ్లు, ఎండిన పసుపు 35 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని రైతుల సమక్ష్యంలో తేల్చారు.



బర్డ్ లైవ్ : రూ.129 కిలో
విత్ స్కిన్: రూ.181
స్కిన్‌లెస్ : రూ.209



ప్రియా ఏషియన్ - ఎంసీఏ
11:10, 2:10, 6:10, 9:10
దర్శన్ - హలో
11:10, 2:10, 6:10, 9:10
- న్యూస్‌టుడే, కామారెడ్డి పట్టణం



బంగారం 10 గ్రా (24 క్యారెట్స్)
రూ. 30,250/-
వెండి (కిలో) రూ. 41,000/-

నమూనా పోలీసు స్టేషన్ల మార్పుపై శిక్షణ

కామారెడ్డి, న్యూస్‌టుడే: జిల్లాలో నమూనా పోలీసు స్టేషన్ల మార్పుపై ఆయా ఠాణాల ఎస్‌హెచ్‌వోలకు శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో శిక్షణ ఇచ్చారు. ఎస్పీ శ్వేత పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఠాణాల నిర్వహణలో తీసుకోవాల్సిన చర్యల్ని వివరించారు. ప్రధానంగా ఠాణాల్లో ఉన్న వృథా వస్తువుల తొలగింపు, అవసరం ఉన్న వాటిని సరిగ్గా ఉంచడం తదితర అంశాల గురించి వివరించారు.

జాతీయ స్థాయి త్రోబాల్ పోటీలకు జీవన్

కామారెడ్డి క్రీడావిభాగం, న్యూస్‌టుడే: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సాందీపని కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న జీవన్ రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ రాజేశ్వర్‌రావు తెలిపారు. త్వరలో దిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు వెళ్తారని చెప్పారు. వ్యాయామ ఉపాధ్యాయుడు ఆనంద్, అధ్యాపకులు శనివారం క్రీడాకారుడిని అభినందించారు.

ఆన్‌లైన్ ప్రక్రియ వేగవంతంగా పూర్తిచేయాలి :జేసీ

భిక్కనూరు, న్యూస్‌టుడే: భూప్రక్షాళన వివరాలను వేగవంతంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సంయుక్త పాలనాధికారి సత్తయ్య సూచించారు. శనివారం ఆయన భిక్కనూరు తహసీల్దార్ కార్యాలయంలో భూదస్త్రాల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలిచ్చారు. జిల్లావ్యాప్తంగా 95 శాతం భూప్రక్షాళన కార్యక్రమం పూర్తయిందన్నారు. రెవెన్యూ సిబ్బంది సుమారు మూడు నెలల పాటు గ్రామాల్లో పర్యటించి భూ వివరాలను నమోదు చేశారన్నారు. వారు సేకరించిన వివరాన్నింటిని ప్రస్తుతం ఆన్‌లైన్‌లో పొందుపరుస్తున్నట్లు తెలిపారు. మరో మూడు నాలుగు రోజుల్లో ఈ ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ పూర్తయ్యే అవకాశాలున్నాయన్నారు. సిబ్బంది రాత్రింబవళ్లు కృషి చేస్తూ వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరుస్తున్నారన్నారు. వచ్చేనెల 26 నుంచి రైతులకు డిజిటల్ పాసు పుస్తకాలను అందజేస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుధాకర్‌రెడ్డి, ఆర్ఐ మహ్మద్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


భిక్కనూరులో ఆన్‌లైన్ నమోదు వివరాలను పరిశీలిస్తున్న జేసీ సత్తయ్య

తప్పులు లేకుండా ఆన్‌లైన్ చేయాలి

నస్రుల్లాబాద్, న్యూస్‌టుడే: రెవెన్యూ రికార్డుల్లో వివరాలను తప్పులు లేకుండా ఆన్‌లైన్ చేయాలని జిల్లా పాలనాధికారి సత్యనారాయణ అన్నారు. శనివారం నస్రుల్లాబాద్ మండల కేంద్రంలోని భూ ప్రక్షాళన రికార్డులను ఆయన పరిశీలించారు. ఈ నెల 31లోపు రికార్డులను ఆన్‌లైన్ చేయాలన్నారు. సమయం తక్కువగా ఉన్నందున త్వరితగతిన చేసేలా చూడాలన్నారు. సమయపాలన పాటించాలని, కొంత సమయం ఎక్కువైనా తీసుకొని అనుకున్న సమయంలో ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట ఆర్డీవో రాజేశ్వర్, తహసీల్దార్ సంజయ్ రావు తదితరులు ఉన్నారు.


నస్రుల్లాబాద్‌లో రెవెన్యూ సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా పాలనాధికారి సత్యనారాయణ

రైల్వే డబ్లింగ్ కోసం ప్రభుత్వం స్పందించాలి

కామారెడ్డి, న్యూస్‌టుడే: మేడ్చల్- కామారెడ్డి- నిజామాబాద్- ముథ్కేడ్ మార్గంలో డబుల్ లైన్ నిర్మాణం కోసం ప్రభుత్వం స్పందించాలని మాజీ జడ్పీటీసీ సభ్యుడు, న్యాయవాది బి.నాగభూషణం పేర్కొన్నారు. సింగిల్‌లైన్ వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. డబుల్‌లైన్ కోసం రాష్ట్రానికి చెందిన ఎంపీలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. ఆర్మూర్- నిర్మల్- ఆదిలాబాద్, బోధన్- బాన్సువాడ- నారాయణఖేడ్- బీదర్ మార్గం, బాన్సువాడ- గాంధారి- సదాశివనగర్- ఉప్పల్‌వాయి - రామారెడ్డి- ఎల్లంపేట - ఎల్లారెడ్డిపేట- సిరిసిల్లా మార్గంలో కూడా కొత్త లైన్ నిర్మాణం చేపట్టాలన్నారు. కర్ణాటక, మహారాష్ట్ర ప్రజల సౌకర్యం కోసం కామారెడ్డి- సిరిసిల్ల- సిద్దిపేట- కరీంనగర్ - వరంగల్- భద్రాచలం మార్గంలో లైన్ వేయడం ద్వారా వేములవాడ, భద్రచలం వెళ్లే భక్తులు సౌకర్యంగా ఉంటుందన్నారు. నిజామాబాద్‌లో రైల్వేడివిజన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, ఇందుకోసం రాజకీయ నాయకులు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని కోరారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రాంగణ నియామకాలు

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాకేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. కార్యక్రమానికి 100 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రముఖ సంస్థ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ నియామకాల నిమిత్తం ప్రాంగణ నియామకాలను చేపట్టామన్నారు. తుది ఫలితాలను రూపొందించి జనవరి 10 లోపు నియామక పత్రాలను ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విషయ నిపుణులు మురళీకృష్ణ, రవికుమార్, జితేందర్, సుభాష్, డా. శంకర్ తదితరులు పాల్గొన్నారు.


ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ ప్రభాకర్

హామీలను నెరవేర్చని తెరాస ప్రభుత్వం

దోమకొండ, న్యూస్‌టుడే: దళితులు, పేదల, విద్యార్థులకు ఇచ్చిన హామీలు ముఖ్యమంత్రి కేసీఆర్ నెరవేర్చలేకపోయారని విప్లవ సామ్యవాద పార్టీ (ఆర్ఎస్‌పీ) జిల్లా కార్యదర్శి కొత్త నర్సింహులు ఆరోపించారు. శనివారం దోమకొండ ఎస్సీవాడలో దళితులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెరాస ప్రభుత్వం అధికారంలోకి రాగానే దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని చెప్పినప్పటికీ, ఏ ఒక్కరికి భూమి పంపిణీ చేసిన పాపాన పోలేదని విమర్శించారు. దళిత పేదలను ఆదుకోవటంలో నిర్లక్ష్యం చేశారని అన్నారు. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య, రెండు పడక గదుల ఇళ్లు ఇస్తామని చెప్పినప్పటికీ ఎవరికి దక్కలేదని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రాములు, లలిత, రంజిత్, భాగ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్ఎస్‌పీ జిల్లా కార్యదర్శి కొత్త నర్సింహులు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

బీబీపేట, న్యూస్‌టుడే: బీబీపేట మండలంలో సాదుల రవి అనే వ్యక్తి ద్విచక్రవాహనంపై నుంచి పడి మృతి చెందినట్లు ఏఎస్సై భువనేశ్వర్ రావు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం .. బీబీపేట మండలం శేరిబీబీపేట గ్రామానికి చెందిన సాదుల రవి (40) మేస్త్రి పని చేస్తుంటారు. ఆయన శనివారం బీబీపేట నుంచి యాడారం వెళ్తుండగా ద్విచక్రవాహనంపై నుంచి కింద పడడంతో తలకు బలమైన గాయాలయ్యాయి. తీవ్ర రక్తస్రావం జరిగి మృతిచెందాడు. ఆయనకు ఇద్దరు కూతుళ్లు నవీన, లక్కి, కూమారుడు నందు ఉన్నారు. ఆయన మృతదేహం వద్ద పిల్లలు రోదించడం అక్కడున్న వారిని తీవ్రంగా కలిచివేసింది. కుటుంబ పెద్దను కోల్పోవడంతో వారికి పూటగడవని పరిస్థితిని గ్రామస్థులు పేర్కొన్నారు. ఆయన భార్య మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై భువనేశ్వర్‌రావు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్గం నిమిత్తం కామారెడ్డికి పంపుతున్నట్లు తెలిపారు.

నేత్ర వైద్య పరీక్షలు

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శనివారం అంబేడ్కర్‌నగర్‌లో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. 25 మంది విద్యార్థులకు కళ్ల జోళ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ జిల్లా ప్రతినిధి వీటీ రాజ్‌కుమార్, అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి నిమ్మ దామోదర్‌రెడ్డి, ప్రతినిధులు శ్యాంగోపాల్, లింబాద్రి, ప్రవీణ్, కైలాస్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



కళ్ల జోళ్లు అందజేస్తున్న లయన్స్ ప్రతినిధులు

మహాసభకు మద్దతివ్వాలి


కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ ప్రతినిధులు

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: రాజధానిలో జనవరి 6, 7 తేదీల్లో తలపెట్టిన మున్సిపల్ కార్మికుల సభలకు మద్దతివ్వాలని కోరుతూ శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో కమిషనర్ రామాంజనేయరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సిద్దిరాములు మాట్లాడుతూ..కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యమన్నారు. సభలకు వెళ్లే కార్మికులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ప్రతినిధులు సత్యనారాయణ, రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని రాస్తారోకో

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కుటుంబీకులకు న్యాయం చేయాలని డిమాండు చేస్తూ.. శనివారం బాధితులు రాస్తారోకో చేశారు. కామారెడ్డి మండలం గర్గుల్ శివారులో రోడ్డు ప్రమాదంలో శుక్రవారం రాజయ్య, అశోక్ మృతిచెందిన విషయం తెలిసిందే. కుటుంబ సభ్యులకు పరిహారం చెల్లించాలని కోరుతూ ఆందోళన నిర్వహించారు. అరగంట పాటు జిల్లాకేంద్ర ఆస్పత్రి ఎదుట నిరసన కొనసాగింది. దీంతో రోడ్డుకు ఇరువైపులా రాకపోకలు నిలిచిపోయాయి. పోలీసులు వచ్చి నిరసనకారులకు సర్దిచెప్పడంతో ఆందోళన విరమించారు.


రాస్తారోకో చేస్తున్న బాధితులు



2017 యాదికొస్తున్నాయి













మెట్రో లోకో పైలెట్ సుప్రియ

హైదరాబాద్ మెట్రో రైలును నవంబరు 28న ప్రధాని మోదీ ప్రారంభించారు. మొదటి రైలు లోకో పైలెట్‌గా జిల్లాకు చెందిన యువతి సుప్రియ ఉన్నారు.

అక్కాచెల్లెళ్లు అదుర్స్

భిక్కనూరు మండలం రామేశ్వర్‌పల్లికి చెందిన అక్కాచెల్లెళ్లు కల్యాణలక్ష్మి, కనకమహాలక్ష్మిలు చైనాలో జరిగిన జాతీయస్థాయి జ్ఞాపకశక్తి పోటీల్లో వరుసగా రెండు, నాలుగు స్థానాల్లో నిలిచారు. వీరి గురించి 'ఈనాడు' వసుంధరలో కథనం రాగా.. చైనా వెళ్లేందుకు ప్రభుత్వం రూ.8 లక్షలు మంజూరు చేసింది.

బతుకుపై భరోసా

కేన్సర్‌పై చైతన్యం కల్పించడానికి నడుంబిగించిన సినీ నటి గౌతమి దేశవ్యాప్తంగా పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లాకు సెప్టెంబరు 20న వచ్చారు. జిల్లా కేంద్రంలోని పలు కళాశాలల్లో బతుకమ్మ ఆడి అలరించారు.

ఫిదా అయ్యారు

'ఫిదా' సినిమాతో బాన్సువాడ పేరు మార్మోగింది. ఎందుకంటే ఈ సినిమాను ఎక్కువ భాగం ఇక్కడే చిత్రీకరించడంతోపాటు చిత్రంలో బాన్సువాడ పేరుపై డైలాగులూ పెట్టారు. ఇందులో జిల్లాకు చెందిన పలువురు నటించడం విశేషం. జిల్లా అందాలకు సినీ ప్రేక్షకులు ఫిదా అయ్యారు.



ఇందూరుకు బంగారు నంది

ఇందూరుకు చెందిన చిన్నారి అనూహ్య ఆత్రేయ సినిమాలో నటించి జిల్లాకు గుర్తింపు తీసుకొచ్చింది. సినిమాలో సహజ నటన కనబరిచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా ఉత్తమ బాల నటిగా బంగారు నంది అవార్డుకు ఎంపికైంది.

ఓం నమో వేంకటేశాయ

మోపాల్ మండలంలోని నర్సింగ్‌పల్లిలోని ఇందూరు తిరుమల ఆలయాన్ని ఫిబ్రవరిలో సినీ హీరో నాగార్జున సందర్శించారు. ఆయనతో పాటు ఓం నమో వేంకటేశాయ చిత్ర బృందం తరలివచ్చింది.



ప్రజావాణి

ప్రజా సమస్యలు తెలుసుకొని సత్వరం పరిష్కరించడంలో భాగంగా జనహిత పేరుతో కామారెడ్డి కలెక్టరేట్‌లో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు. ఇది రాష్ట్రంలోనే రెండోది. ప్రతి ఫిర్యాదునూ ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు.







విమోచనగళం

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలో భాజపా సంకల్ప సభ నిర్వహించింది. సెప్టెంబరు 17న నిర్వహించిన సభకు కేంద్ర హోంశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో పాటు సహాయ మంత్రి హన్స్‌రాజ్ గంగారాం హాజరయ్యారు.



పేరిణి నృత్యం భళా

తెలంగాణ శాస్త్రీయ నృత్యం పేరిణి శివతాండవం ప్రపంచ రికార్డుకు ఎక్కింది. డిసెంబరు 3న జిల్లాకు చెందిన 371 మంది చిన్నారులు అభినయించి 5 అంతర్జాతీయ పురస్కారాలు సొంతం చేసుకొని జిల్లాకు గౌరవాన్ని తీసుకొచ్చారు.

ప్రపంచ పటంలో ఇందూరు ఖ్యాతి

బోధన్ మైనార్టీ గురుకులానికి చెందిన 8వ తరగతి విద్యార్థిని సిద్రతుల్ ముంతహ, పీఈటీ సుమలత కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించి గుర్తింపు సాధించారు.



సాగర సంగమం

చరిత్రలో మొదటిసారిగా సింగూరు నుంచి నిజాంసాగర్ ద్వారా శ్రీరాంసాగర్‌కు నీటిని తీసుకొచ్చారు. మంజీర వాగు ద్వారా శ్రీరాంసాగర్‌కు ఎనిమిది టీఎంసీల జలాలను తరలించారు. సింగూరు జలాలను శ్రీరాంసాగర్‌కు తరలించడం ఇదే మొదటి సారి.

ఐటీ అడుగులు

ఇందూరు టీ హబ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు సెప్టెంబరు 19న ప్రభుత్వం ప్రకటించింది. ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ తొలి విడతగా రూ.25 కోట్ల నిధులు కేటాయించారు.







పూర్ణోదయం

సిరికొండ మండలం పాకాలకు చెందిన ఎవరెస్టు అధిరోహికురాలు పూర్ణ ఈ ఏడాది జులై 27న రష్యాలోని ఎల్‌బర్స్ పర్వతాన్ని అధిరోహించి మరోసారి ఇందూరు ఖ్యాతిని ఇనుమడింపజేశారు.

పునరుజ్జీవం

ఉత్తర తెలంగాణ పది జిల్లాల్లో సాగుకు ఊతమిచ్చే శ్రీరాంసాగర్ పునరుజ్జీవ పథకానికి ఆగస్టులో సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు.

అమ్మ ఆదరణ

నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన యోగితారాణా ఆగస్టు 16న బదిలీపై వెళ్లారు. డిచ్‌పల్లిలో మానవతాసదన్‌ను నెలకొల్పి అనాథలకు 'అమ్మ'గా నిలిచారు.

బడుగుల ఆశల సౌధం

రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణంలో కామారెడ్డి జిల్లా రాష్ట్రస్థాయిలో నాలుగో స్థానంలో నిలిచింది. రెండు విడతల్లో 6564 ఇళ్లు నిర్మితమయ్యాయి.





వేంకన్న చెంతకు వేగంగా

నిజామాబాద్ జిల్లా కేంద్రం నుంచి నేరుగా తిరుపతి వెళ్లేందుకు నవంబరు నుంచి రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించారు.



పెద్దపల్లికి పరుగులు

దశాబ్దాల కల నెరవేరింది... నిజామాబాద్-కరీంనగర్-పెద్దపల్లి నూతన రైలు మార్గం అందుబాటులోకి వచ్చింది. మార్చి 25న రైలును ప్రారంభించారు.





"ప్రస్తుతం చదువంటే ఓ వ్యాపారమైంది. విద్యార్థులకు చదువుకోనివ్వడం కంటే కొనిచ్చే పరిస్థితికి దిగజారింది. ఏసీ, నాన్ ఏసీ వసతిగృహాలు, ఐఐటీ, నీట్ ఫౌండేషన్ల పేరుతో ప్రలోభపెడుతున్నారు. విద్యార్థులు పదో తరగతిలో ఉన్నప్పుడే వారి తల్లిదండ్రులకు వల వేస్తున్నారు. తమ కళాశాలల్లో చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందంటూ కార్పొ'రేటు' పీఆర్వోలు కాచుకుకూర్చుంటున్నారు. ముఖ్యంగా పదో తరగతిలో ఉత్తమ మార్కులు వస్తే రాయితీలు కల్పించి చేర్చుకుంటామంటూ ఆశ చూపుతున్నారు. తమ బిడ్డ ఉన్నత స్థాయికి ఎదగాలనే తపనతో తల్లిదండ్రులు ఆ వలలో చిక్కుతున్నారు. చివరికి విద్యార్థులు ఒత్తిడిని తట్టుకోలేకపోతున్నారు."



కార్పొరేటు మొదలైంది

న్యూస్‌టుడే, నిజామాబాద్ విద్యావిభాగం

- విద్యార్థుల తల్లిదండ్రులకు గాలం..
- ఇంటర్ కళాశాలల్లో చేర్పించే ముందు ఆలోచించాలి..

ఒక విద్యార్థి విజేతగా ఎదగాలంటే రోజులో 16 గంటలు చదవడం కాదు..సకల సౌకర్యాలతో అభ్యసించడం కాదు.. ముఖ్యంగా ఒత్తిడికి దూరంగా ఉండటం ముఖ్యం. చుట్టూ వాతావరణం హాయిగా ఉండేలా చూసుకోవాలి. పాఠాన్ని అర్థం చేసుకుంటూ, స్నేహపూరిత వాతావరణంలో చదివితే ఉత్తమ మార్కులే కాదు..నైతికత, విలువలు పెంపొందుతాయి. తల్లిదండ్రులు కూడా అటువంటి విద్యా సంస్థలను ఉన్నాయా అనే కోణంలో ఆలోచించాలని విద్యా నిపుణులు సూచిస్తున్నారు.

బలవంతపు చదువులొద్దు...

- తమ బిడ్డ చదువుల్లో అందరికంటే ముందుండాలని ప్రతి తల్లిదండ్రులకు ఉంటుంది. అలాగని వారిని బలవంతపు చదువులు చదివిస్తే పరిణామాలు వేరేవిధంగా ఉంటున్నాయి. ప్రస్తుతం ఒక పదో తరగతి విద్యార్థిని ఉదయం 7 గంటలకు పాఠశాలకు వెళ్తే తిరిగి రాత్రి 7 గంటలకు వస్తున్నారు. ఇంటికొచ్చాక మళ్లీ రాత్రి 10 గంటల వరకు హోంవర్క్‌లు, చదవడం చేస్తున్నారు. దీంతో వారిలో ఒత్తిడి పెరుగుతోంది.
- ఐఐటీ, మెడికల్ ఫౌండేషన్ పేరుతో పదో తరగతిలోనే పైతరగతి పాఠాలను బోధిస్తున్నారు. నిత్యం 12 గంటల యంత్రం చదువులను కొనసాగిస్తున్నారు. ఆటపాటల్లేని రోజులు గడపాల్సి వస్తోంది.
- తల్లిదండ్రుల అనుబంధానికి దూరంగా వసతిగృహాలు ఉండటంతో వారి మానసిక పరిస్థితిలో మార్పు వస్తోంది.
- విద్యార్థుల ఇష్టానికే ఉన్నత విద్యను చదువేలా ప్రోత్సహించాలి. అలాగని విద్యపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఊరుకోవద్దు.



☛ గతేడాది జిల్లాకేంద్రానికి చెందిన ఒక విద్యార్థిని హైదరాబాద్‌లోని ఒక కార్పొరేట్ కళాశాలలో ఒత్తిడి తట్టుకోలేక వసతి గృహం నుంచి పారిపోయింది. అంతే ఆ కుటుంబంలో తమ అమ్మాయి ఆచూకి కోసం ఆందోళన చెందింది.

☛ రెండు నెలల క్రితం నగరానికి చెందిన ఒక విద్యార్థి హైదరాబాద్‌లోని ఒక కార్పొరేటు కళాశాల వసతిగృహం నుంచి లేఖను రాసి వెళ్లిపోయాడు. 'అమ్మానాన్న ఇక నేను ఉండకపోవచ్చు..మిమ్మల్ని ఇబ్బంది పెడుతున్నానంటూ' లేఖ రాశాడు. కాని తల్లిదండ్రులు ఆ లేఖ తమ అబ్బాయిది కాదని వాదించారు. ఆచూకి కోసం తీవ్ర ఆందోళన పడ్డారు.



☛ రుద్రూర్ మండలానికి చెందిన ఒక విద్యార్థిని ఎంసెట్ లాంగ్‌టర్మ్ కోచింగ్‌కి హైదరాబాద్‌లోని ఒక కార్పొరేట్ కళాశాల వసతిగృహంలో చేరింది. ఒత్తిడి తట్టుకోలేక నెల క్రితం ఆత్మహత్య చేసుకుంది.



☛ ఈ సంఘటనలు చాలు..బలవంతపు చదువులు చదివితే పరిణామాలు ఎలా ఉంటాయో. విద్యార్థుల భవిష్యత్తు ఎటువైపు దారి తీస్తున్నాయో. ఇప్పటికే పదో తరగతి విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు వల వేయడానికి జిల్లా కేంద్రానికి చేరుకుంటున్నారు. కాబట్టి ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటే ఎటువంటి ఇబ్బందులను ఎదుర్కొనే అవకాశం ఉండదు.

మా కుమారుడి ఇష్టానికి వదిలేశాం



రవికుమార్, విద్యార్థి తండ్రి

మా అబ్బాయి ఇంటర్ తరువాత డిగ్రీ చేస్తానంటే ఒప్పుకున్నాను. ప్రస్తుతం ఎంపీసీ(ఎంఎస్‌సీఎస్) చదువుతున్నాడు. మొదటి నుంచి కూడా మంచి మార్కులను సాధిస్తున్నాడు. అలాగని ఇది చేయూ..అది చేయూ అని ఏనాడు ఒత్తిడి పెంచలేదు. ఉజ్వల భవిష్యత్తు కోసం ఎటువంటి కోర్సునైనా చేయమన్నాను. అలాగని సమయం వృధా చేసి నిర్లక్ష్యం చేయవద్దని సూచించాను.

ఒత్తిడిని దూరం చేయాలి



అనిల్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్

విద్యార్థులపై ఒత్తిడిని దూరం చేయాలి. ఉన్నత స్థాయికి ఎదగాలంటే బలవంతపు చదువులను చదివించొద్దు. వారి ఇష్టానుసారంగా చదివించాలి. ఎటువంటి కోర్సు చదివినా మంచి భవిష్యత్తు ఉంటుంది. కాని మంచి మార్కులతో ముందుకు సాగాలి. ఎంతో మంది దూరవిద్యలో అభ్యసించి కూడా ఐఏఎస్, ఐపీఎస్‌లు అయిన వారు ఉన్నారు.

విడుదలైన ప్రవేశ పరీక్షల కాలపట్టిక



తెవివికి ఒక్కటీ దక్కలేదు

తెవివి క్యాంపస్(డిచ్‌పల్లి), న్యూస్‌టుడే: 2018-19 విద్యా సంవత్సరంలో నిర్వహించే ఎనిమిది ప్రవేశ పరీక్షల కాలపట్టికను ఉన్నత విద్యామండలి ప్రకటించింది. అయితే ఇందులో తెలంగాణ విశ్వవిద్యాలయానికి ఒక్క ప్రవేశ పరీక్ష నిర్వహణ బాధ్యత కూడా దక్కలేదు. ఎంసెట్, ఈసెట్ నిర్వహణ బాధ్యత జేఎన్‌టీయూహెచ్, ఐసెట్ కాకతీయకు, పీఈసెట్ మహాత్మా గాంధీకి, ఓయూకు అదనంగా లాసెట్ అప్పగించారు. రాష్ట్రంలో మూడో అతి పెద్ద యూనివర్సిటీగా తెవివికి పేరుంది. 70కి పైగా శాశ్వత అధ్యాపకులు ఉన్నారు. దీని తర్వాత ఏర్పడ్డ నల్గొండలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీకి వ్యాయామ విద్య పరీక్ష(పీఈసెట్) నిర్వహణ దక్కింది. 12 ఏళ్ల చరిత్ర కలిగిన తెవివికి మాత్రం ఎలాంటి బాధ్యత వరించలేదు. తెవివిపై ఉన్నత విద్యా మండలి శీతకన్ను ప్రదర్శించిందని పలువురు అధ్యాపకులు విమర్శిస్తున్నారు. ఏదైనా ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తే దరఖాస్తు రూపంలో యూనివర్సిటీకి ఆదాయంతోపాటు రాష్ట్రస్థాయిలో మంచి గౌరవం లభిస్తుంది. నిధుల లేమితో ఉన్న తెవివికి ప్రవేశ పరీక్ష నిర్వహణ బాధ్యత అప్పగించి ఉంటే ఉపయోగపడేది. ఈ విషయంపై ప్రతిసారి ఉన్నత విద్యామండలికి వర్సిటీ ఉన్నతాధికారులు విన్నవిస్తున్నా ప్రయోజనం లేకుండాపోయింది.

అర్థశాస్త్రంలో తొలి పీహెచ్‌డీ

తెవివి క్యాంపస్(డిచ్‌పల్లి), న్యూస్‌టుడే: తెలంగాణ విశ్వవిద్యాలయ ఆర్థికశాస్త్ర విభాగంలో శనివారం తొలి పీహెచ్‌డీ ప్రదానమైంది. డా.రవీందర్‌రెడ్డి మార్గనిర్దేశంలో వై.వేణుప్రసాద్‌కు పీహెచ్‌డీ ప్రదానం చేశారు. 'తెలంగాణలో వ్యవసాయ ఆర్థిక వ్యవస్థపై చిన్న తరహా ఎత్తిపోతల నీటి పారుదల పథకాల ప్రభావం' అనే పరిశోధన అంశంపై వేణుప్రసాద్ పరిశోధన చేశారు. ఆర్ట్స్, సైన్స్ కళాశాల సమావేశ మందిరంలో బహిరంగ మౌఖిక పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు ఎక్స్‌టర్నల్‌గా యోగి వేమన యూనివర్సిటీ ఆర్థికశాస్త్ర విభాగం సహాయ ఆచార్యులు సుదర్శన్‌రెడ్డి వచ్చారు. నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో పథకాల వల్ల లబ్ధి పొందిన రైతులను అధ్యయనం చేశానని, పథకాల ద్వారా రైతులు పొందుతున్న ప్రయోజనాలు, ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్రంగా పరిశోధన చేసినట్లు ఆయన వివరించారు. ఈ మౌఖిక పరీక్షలో పరీక్షల నియంత్రణాధికారి యాదగిరి, విభాగాధిపతి జాన్సన్, బీవోఎస్ స్వప్న, అధ్యాపకులు సంపత్, శ్రీనివాస్, దత్తహరి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వేణుప్రసాద్‌ను రిజిస్ట్రార్ శివశంకర్ సన్మానించారు.



మౌఖిక పరీక్షలో పరిశోధన అంశాలను వివరిస్తున్న వేణుప్రసాద్



ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరిస్తున్న నజీర్

ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం

తెవివి క్యాంపస్(డిచ్‌పల్లి): తెవివిలో శనివారం భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జెండాను వర్సిటీ అధ్యక్షుడు నజీర్ ఆవిష్కరించారు. విద్యార్థుల భవిష్యతుపై ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందన్నారు. తెవివి అభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు వేణుగోపాల్, ఆఫ్రోజ్, సాయి, అరవింద్, హరికృష్ణ, చందు, నవీన్, అనూష, అపర్ణ, సురేఖ తదితరులు ఉన్నారు.



అనిల్‌ను అభినందిస్తున్న ఎంపీడీవో సక్రియానాయక్

రాష్ట్ర ఉత్తమ ఏపీఎంగా పంచరెడ్డి అనిల్

మాక్లూర్,న్యూస్‌టుడే: ఇందిరా క్రాంతి పథం రాష్ట్ర ఉత్తమ ఏపీఎంగా మాక్లూర్‌కు చెందిన పంచరెడ్డి అనిల్ ఎంపికయ్యారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, ఐకేపీ ఉన్నతాధికారుల నుంచి శుక్రవారం ఆయన అవార్డు అందుకున్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో అనిల్‌ను ఎంపీడీవో సక్రియానాయక్ అభినందించారు. మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం అనిల్ మాట్లాడుతూ...ఇక నుంచి మరింత శ్రమిస్తానని, డ్వాక్రా సంఘాలను పటిష్ఠం చేస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఉపాధిహామీ ఏపీవో విద్యానంద్, సాంకేతిక సహాయకుడు మోతీరాం, ఇందిరా క్రాంతి పథం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రాంగణ నియామకాల్లో కాకతీయ విద్యార్థుల ఎంపిక

మానిక్‌బండార్(మాక్లూర్ గ్రామీణం), న్యూస్‌టుడే: హైదరాబాద్‌లోని టెన్‌పాథ్, ఎంబోస్, కోలైన్ సంస్థలు నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో కాకతీయ మహిళా ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన (సీఎస్ఈ, ఈసీఈ విభాగాలకు చెందిన) ముగ్గురు విద్యార్థినులు అయుక్తరెడ్డి, అరుణ, శ్వేతలు ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ రామకోటేశ్వరరావు తెలిపారు. విద్యార్థులను ఎస్టేట్ మేనేజర్ నాగేశ్వరరావు, వైస్ ప్రిన్సిపల్ సాయరెడ్డి, నాగరాణి, మహిపాల్, మహేందర్, ఉపాధి కల్పనాధికారి సదానంద్‌లు అభినందించారు.



అయుక్తరెడ్డి, అరుణ, శ్వేత



టోర్నమెంట్‌లో క్రికెట్ ఆడుతున్న క్రీడాకారులు





ఉత్సాహంగా యువ టోర్నీ

స్ప్రైట్ ఈసీసీ కప్-2017

నిజామాబాద్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే

నారాయణ విద్యా సంస్థల సౌజన్యంతో నిర్వహిస్తున్న "స్ప్రైట్ ఈనాడు ఛాంపియన్ క్రికెట్ కప్" 2017 ఉత్సాహంగా కొనసాగుతోంది. జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఆరంభమైన పోరులో మూడోరోజైన శనివారం హోరాహోరీగా పోటీలు జరిగాయి. సీనియర్స్, జూనియర్స్ పోటీల్లో ఆలౌరౌండర్ ఆటగాళ్లు సత్తాను చాటారు. బ్యాటింగ్, బౌలింగ్‌లో సమ ఉజ్జీలుగా పోరు కొనసాగింది. సీనియర్స్‌లో బ్యాటింగ్‌లో కామారెడ్డి సాందీపని కళాశాల బ్యాట్స్‌మెన్ సిహెచ్.శ్రీకాంత్ 51 పరుగులతో అర్ధసెంచరీ, బోధన్ ఆర్కే కళాశాల బ్యాట్స్‌మెన్ ఇమ్రాన్ 40 పరుగులు, సీయస్ఐ బ్యాట్స్‌మెన్ జైల్‌సింగ్ 29 పరుగులు, కామారెడ్డి సాందీపని బ్యాట్స్‌మెన్ ఫిరదోస్ 26 పరుగులతో రాణించారు. టోర్నీకి జిల్లా ప్రాయోజకులుగా ఎస్ఎస్ఆర్ విద్యాసంస్థలు, కేర్ డిగ్రీ కళాశాల వ్యవహరిస్తోంది. జిల్లా స్పాన్సర్ నరాల సుధాకర్ హాజరయి కీడ్రాకారులను పరిచయం చేసుకుని జూనియర్ మ్యాచ్‌లను ప్రారంభించారు. క్రీడాకారులకు వైద్యసేవలను అందించేందుకు జయ ఆసుపత్రి అంబులెన్స్‌తో పాటు సిబ్బంది సునీల్, పూజ షిండే హాజరయ్యారు. మ్యాచ్‌లను క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులు శ్రీనివాస్‌రావు, ఫారస్‌లు, పీఈటీ ఎ.రమేష్ పర్యవేక్షించారు.

సీనియర్స్ విభాగం

వాగ్దేవి నిజామాబాద్ విజయం..!!

వికెట్-ఎపై జరిగిన మొదటిమ్యాచ్‌లో వాగ్దేవి డిగ్రీ కళాశాల, నిజామాబాద్ జట్టు 13 పరుగుల ఆధిక్యంతో బోధన్ ఇందూరు కళాశాలపై విజయం సాధించింది. వాగ్దేవి జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 79 పరుగులకు ఆలౌటైంది.



ఆర్కే జయకేతనం.

వికెట్-ఎపై జరిగిన రెండోమ్యాచ్‌లో ఆర్కే ఇంజనీరింగ్ కళాశాల, బోధన్ జట్టు 13 పరుగుల ఆధిక్యంతో ప్రజ్ఞ కళాశాల కామారెడ్డి జట్టుపై జయకేతనం ఎగురవేసింది. ఆర్కే జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 94 పరుగులు చేసింది.

ఎస్ఎస్ఆర్ విజయకేతనం.

వికెట్-ఎపై జరిగిన మూడోమ్యాచ్‌లో ఎస్ఎస్ఆర్ డిగ్రీ కళాశాల నిజామాబాద్ జట్టు 8 వికెట్ల తేడాతో విజయ్ డిగ్రీ కళాశాల ఆర్మూర్ జట్టుపై గెలుపొందింది. ఆర్మూర్ జట్టు 10 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 62 పరుగులు చేసింది

సీయస్ఐ గెలుపుబాట..

వికెట్-బిపై జరిగిన నాలుగోమ్యాచ్‌లో సీయస్ఐ డిగ్రీ కళాశాల, నిజామాబాద్ జట్టు 52 పరుగుల ఆధిక్యంతో మంజీరా డిగ్రీ కళాశాల, కామారెడ్డి జట్టుపై గెలిచింది. సియస్ఐ జట్టు 10 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 96 పరుగులు చేసింది. జట్టులో 29 పరుగులు, అశోక్ 18 పరుగులు చేశారు.

సాందీపని కామారెడ్డి విజయభేరి..!

వికెట్-బిపై జరగాల్సిన అయిదోమ్యాచ్‌లో సాందీపని డిగ్రీ కళాశాల, కామారెడ్డి జట్టు 60 పరుగుల ఆధిక్యంతో శారద డిగ్రీ కళాశాల, ఆర్మూర్ జట్టుపై విజయభేరి మోగించింది. సాందీపని జట్టు 10 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 125 పరుగులు చేసింది. జట్టును విజయపథంలో నడిపించారు. ఫిరదోస్ 26 పరుగులు చేశారు. శారద జట్టు బౌలర్ సాయిరాజ్ 2 వికెట్లు తీసారు. శారద జట్టు 10 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 65 పరుగులు చేసింది. జట్టులో శ్రీకాంత్ 17 పరుగులు చేశారు. సాందీపని బౌలర్స్ సీహెచ్.శ్రీకాంత్ 4 వికెట్లు, కమలేష్ 2 వికెట్లు తీశారు.

జూనియర్స్ విభాగం

కాకతీయ విజయదుందుభి..!!

వికెట్-బిపై జరిగిన మొదటిమ్యాచ్‌లో శ్రీ కాకతీయ జూనియర్ కళాశాల నిజామాబాద్ జట్టు 6 వికెట్ల తేడాతో జీజేసి కామారెడ్డి జట్టుపై విజయదుంధుభి మోగించింది. మొదట బ్యాటింగ్ చేసిన జీజేసి కామారెడ్డి జట్టు 10 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 84 పరుగులు చేసింది. అనిల్ 28 పరుగులు, ప్రకాష్ 24 పరుగులు చేశారు. కాకతీయ బౌలర్స్ జి.శ్రీహిత్‌రెడ్డి 3 వికెట్లు, ప్రణయ్ 1 వికెట్ పడగొట్టారు. కాకతీయ జట్టు 9.3 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 90 పరుగులు చేసి విజయాన్ని చేజిక్కించుకుంది. జట్టులో జి.శ్రీహిత్‌రెడ్డి 25 పరుగులు, ఆదర్శ్ 16 పరుగులు చేశారు.

ఐటిఐ భీమ్‌గల్ గెలుపు..!

వికెట్-బిపై జరిగిన రెండోమ్యాచ్‌లో ప్రభుత్వ ఐటిఐ భీమ్‌గల్ జట్టు 12 పరుగుల ఆధిక్యంతో ఏహెచ్ఎంవీ నిజామాబాద్ జట్టుపై గెలుపొందింది. భీమ్‌గల్ జట్టు 10 ఓవర్లలో 1 వికెట్ నష్టానికి 105 పరుగులు చేసింది. హరిష్ 28 పరుగులు, భాస్కర్ 19 పరుగులు చేశారు. ఎహెచ్ఎంవీ జట్టు 10 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 93 పరుగులు చేసింది. రాంజీ 23 పరుగులు, గౌస్ 19 పరుగులు చేశారు. భీమ్‌గల్ బౌలర్ ప్రణీత్ 2 వికెట్లు తీశారు.



ప్రారంభిస్తున్న నరాల సుధాకర్ బ్యాటింగ్

ఆర్కే విజయబావుటా

వికెట్-బిపై జరిగిన మూడోమ్యాచ్‌లో ఆర్కే డిప్లొమా కళాశాల బోధన్ జట్టు 33 పరుగుల ఆధిక్యంతో ప్రభుత్వ ఐటిఐ బోధన్ జట్టుపై విజయబావుటా ఎగురవేసింది. ఆర్కే జట్టు 8 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 96 పరుగులు చేసింది. జట్టులో అరవింద్ 29 పరుగులు, నదీం 29 పరుగులు చేశారు. ఐటిఐ జట్టు 8 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 63 పరుగులు చేసి ఓటమిపాలయింది. ఆకాష్ 27 పరుగులు చేశారు.

ఆదర్శ డిచ్‌పల్లి గెలుపు..!

వికెట్-బిపై జరిగిన నాలుగోమ్యాచ్‌లో ఆదర్శ కళాశాల డిచ్‌పల్లి జట్టు 25 పరుగుల ఆధిక్యంతో వశిష్ట కళాశాల కామారెడ్డి జట్టుపై గెలుపొందింది..

శ్రీభారతీ విజయం..!

వికెట్-బిపై జరిగిన అయిదోమ్యాచ్‌లో శ్రీభారతీ కళాశాల కామారెడ్డి జట్టు టీఎస్‌డబ్ల్యుఆర్ కళాశాల గాంధారి జట్టుపై 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది.



నేటి మ్యాచ్‌లు

సీనియర్స్ మ్యాచ్‌లు

ఉదయం 8 గంటలు: వీఆర్ఈసీ నిజామాబాద్ X గౌతమి కళాశాల నిజామాబాద్

ఉదయం 10 గంటలు: జీడీసి ఆర్మూర్ X కేర్ డిగ్రీ కళాశాల, నిజామాబాద్

మధ్యాహ్నం 12 గంటలు: నిశిత డిగ్రీ కళాశాల, నిజామాబాద్ X గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిజామాబాద్

మధ్యాహ్నం 2 గంటలు: ఎస్‌పీఆర్ కళాశాల డిచ్‌పల్లి X గంగాఫార్మసీ బోర్గాం కె

మధ్యాహ్నం 3.30 గంటలు: జీడీసీ బోధన్ X ఆర్కే కళాశాల కామారెడ్డి

జూనియర్స్

ఉదయం 8 గంటలు: ఎస్ఎస్ఆర్ కళాశాల నిజామాబాద్ X భారత రత్న కళాశాల బాన్సువాడ

ఉదయం 10 గంటలు: శ్రీఆర్యభట్ట కళాశాల కామారెడ్డి X ఆదర్శ కళాశాల నందిపేట్

మధ్యాహ్నం 12 గంటలు: శ్రీసాందీపని కామారెడ్డి X ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నవీపేట్

మధ్యాహ్నం 2 గంటలు: ఆదర్శ కళాశాల ధర్పల్లి X ప్రభుత్వ పాలిటేక్నిక్ కళాశాల నిజామాబాద్

మధ్యాహ్నం 3.30 గంటలు: సాయికీర్తి కళాశాల బాన్సువాడ X క్షత్రియ డిప్లొమా కళాశాల చేపూర్

తెరాస హయాంలోనే కులవృత్తులకు పూర్వవైభవం

మంత్రి పోచారం

మాచారెడ్డి, న్యూస్‌టుడే: తెరాస ప్రభుత్వ హయాంలోనే కుల వృత్తులకు పూర్వవైభవం వచ్చిందని వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ పేర్కొన్నారు. మాచారెడ్డి మండలం ఇసాయిపేటలో ప్రభుత్వం పంపిణీ చేసిన రాయితీ గొర్రెలను పరిశీలించేందుకు శనివారం రాత్రి వచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో మాట్లాడారు. పెద్దగొల్ల మల్లయ్య అనే రైతుకు ప్రభుత్వం నుంచి అందజేసిన 20 రాయితీ గొర్రెలు ఈనిన విషయం తెలుసుకొని మంత్రి, వీప్ స్వయంగా చూసేందుకు వచ్చారు. సదరు రైతుకు లింక్‌డ్ సాల్ట్స్‌తో పాటు వివిధ రకాల మందులను, దోవతులను ఉచితంగా అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి పోచారం మాట్లాడారు. దేశంలోనే మొదటి సారిగా రాయితీపై గొర్రెలను పంపిణీ చేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కిందన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రారంభమైన ఈ గొర్రెల పంపిణీ కార్యక్రమం రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో కొనసాగుతోందన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల కుల వృత్తులు అంతరించిపోతున్న తరుణంలో తెరాస ప్రభుత్వం వాటికి జీవం పోస్తోందన్నారు. తెలంగాణ ప్రభుత్వం గొల్లకుర్మలు, గంగపుత్రులు, నాయీబ్రాహ్మణులు, రజకులు తదితర కులవృత్తులను ప్రోత్సహించేందుకు అవసరమైన పథకాలను ప్రవేశపెట్టి పూర్తి రాయితీని అందిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో 7.20 లక్షల మంది గొర్రెలకాపరులు కులవృత్తినే నమ్ముకొని జీవిస్తున్నారన్నారు. రెండో విడతలో సైతం గొర్రెలను పంపిణీ చేస్తామన్నారు. జిల్లాలో 1.41 లక్షల గొర్రెలను పంపిణీ చేయగా వాటికి ఇప్పటికే 30 వేల గొర్రెలకు పిల్లలు పుట్టడం హర్షణీయమన్నారు. రూ.15 కోట్ల సంపద ఒనగూరిందన్నారు. సంచార వాహనాలను సైతం ఏర్పాటు చేస్తామని తెలిపారు. రెవెన్యూ దస్త్రాల ప్రక్షాళన, వ్యవసాయ పెట్టుబడుల కోసం ఎకరానికి రూ.8 వేల పెట్టుబడి రైతుల ఖాతాల్లో జమ చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచి లక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు గ్యార లక్ష్మి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ముస్తాక్‌హుస్సేన్, తెరాస మండలాధ్యక్షుడు లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి హంజీనాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రాజాగౌడ్, అజీజ్, సింగిల్‌విండో డైరెక్టర్లు దేవయ్య, బెల్లపు చంద్రం, శివయ్య, గోవింద్‌రెడ్డి, రాంరెడ్డి పాల్గొన్నారు.



ఇసాయిపేట గ్రామస్థులతో మాట్లాడుతున్న మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

ప్రతిభ

పాలీ ఉమ్రిగర్ అవార్డు విజేత...?

2017 క్రీడలు

జనవరి

8: చెన్నై ఓపెన్ టెన్నిస్ టోర్నీ సింగిల్స్ టైటిల్‌ను రాబర్టో బౌటిస్టా అగట్ (స్పెయిన్) గెలుచుకున్నాడు.

22: భారత స్టార్ షట్లర్ సైనా నెహ్వాల్ మలేసియా మాస్టర్స్ గ్రాండ్ ప్రి గోల్డ్ టైటిల్ నెగ్గింది. ఫైనల్లో చోచువాంగ్ (థాయ్‌లాండ్)ను ఓడించింది.

28: ఆస్ట్రేలియన్ ఓపెన్ - 2017 మహిళల సింగిల్స్ విజేతగా సెరెనా విలియమ్స్ (అమెరికా) నిలిచింది. ఫైనల్లో అక్క వీనస్ విలియమ్స్‌పై నెగ్గింది.

✪ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్) నెగ్గాడు. ఫైనల్లో రఫెల్ నాదల్ (స్పెయిన్)ను ఓడించాడు.

ఫిబ్రవరి

7: జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను సౌరభ్ వర్మ నెగ్గాడు. మహిళల సింగిల్స్ టైటిల్‌ను రితూపర్ణ దాస్ చేజిక్కించుకుంది.

12: భారత అంధుల క్రికెట్ జట్టు టీ20 ప్రపంచకప్ విజేతగా నిలిచింది. బెంగళూరులో జరిగిన ఫైనల్‌లో పాకిస్థాన్‌పై నెగ్గింది.

మార్చి

7: మొబైల్ తయారీ సంస్థ ఒప్పో అయిదేళ్ల కాలానికి రూ. 1079 కోట్లు చెల్లించి టీమిండియా స్పాన్సర్‌షిప్ సొంతం చేసుకుంది.

ఏప్రిల్

2: ఇండియా ఓపెన్ సూపర్ బ్యాడ్మింటన్ టోర్నీ మహిళల సింగిల్స్ విజేతగా పీవీ సింధు నిలిచింది. రన్నరప్ కరోలినా మరిన్ (స్పెయిన్).

23: మాంటెకార్లో మాస్టర్స్ సిరీస్ టోర్నమెంట్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రఫెల్ నాదల్ (స్పెయిన్) నెగ్గాడు. ఈ టోర్నీ విజేతగా నిలవడం నాదల్‌కు ఇది పదోసారి కావడం విశేషం. దీంతో క్లే కోర్టులపై అత్యధికంగా 50 సింగిల్స్ టైటిల్స్ నెగ్గిన క్రీడాకారుడిగా గుర్తింపు పొందాడు.

30: భారత స్క్వాష్ క్రీడాకారిణి జోష్న చిన్నప్ప ఆసియా స్క్వాష్ టైటిల్ గెలిచిన తొలి భారత ప్లేయర్‌గా నిలిచింది. చెన్నైలో జరిగిన ఫైనల్లో భారత్‌కే చెందిన దీపిక పల్లికల్‌పై నెగ్గింది.

మే

6: అజ్లాన్‌షా హాకీ టోర్నీ విజేతగా బ్రిటన్ నిలిచింది. మలేసియాలోని ఇఫోలో జరిగిన టోర్నీలో ఆస్ట్రేలియా రన్నరప్‌గా, భారత్ మూడో స్థానంలో నిలిచాయి.

21: ఐపీఎల్ -2017 (సీజన్ 10) విజేతగా ముంబయి ఇండియన్స్ నిలిచింది. హైదరాబాద్‌లో జరిగిన ఫైనల్లో రైజింగ్ పుణె సూపర్ జైంట్స్‌పై విజయం సాధించింది. మూడు ఐపీఎల్ టైటిళ్లు గెలిచిన తొలి జట్టుగా ముంబయి నిలిచింది.

28: దక్షిణ కొరియా జట్టు సుదిర్మన్ కప్ బ్యాడ్మింటన్ టోర్నీ విజేతగా నిలిచింది. ఫైనల్లో చైనాపై నెగ్గింది.

జూన్

4: తెలుగు తేజం భమిడిపాటి సాయి ప్రణీత్ థాయ్‌లాండ్ ఓపెన్ గ్రాండ్ ప్రి గోల్డ్ బ్యాడ్మింటన్ టైటిల్ నెగ్గాడు. సాయి కెరియర్‌లో ఇదే తొలి ప్రి గోల్డ్ టైటిల్.

10: ఫ్రెంచ్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్ విజేతగా జెలెనా వోస్టాపెంకో (లాత్వియా) నిలిచింది. రన్నరప్ సిమోనా హలెప్ (రొమేనియా).

✪ పురుషుల సింగిల్స్ విజేతగా రఫెల్ నాదల్(స్పెయిన్) నిలిచాడు. రన్నరప్‌గా వావ్రింకా (స్విట్జర్లాండ్) నిలిచాడు.

18: ఇండోనేషియా ఓపెన్ సూపర్‌సిరీస్ ప్రీమియర్ బ్యాడ్మింటన్ టోర్నీ విజేతగా తెలుగు తేజం కిదాంబి శ్రీకాంత్ నిలిచాడు. రన్నరప్ కజుమస సకాయ్ (జపాన్).

10 ఫిబ్రవరి

హైదరాబాద్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లి ద్విశతకం (204) నమోదు చేశాడు. తద్వారా వరుసగా 4 టెస్ట్ సిరీస్‌ల్లో డబుల్ సెంచరీలు సాధించిన ఏకైక బ్యాట్స్‌మన్‌గా రికార్డు సృష్టించాడు.



1 మార్చి

2015-16 సీజన్‌కు బీసీసీఐ వార్షిక అవార్డులను ప్రకటించింది. పాలీ ఉమ్రిగర్ అవార్డును విరాట్ కోహ్లీకి ప్రకటించారు. 2011-12, 2014-15 లో కూడా ఈ అవార్డు గెలుచుకున్న కోహ్లీ, మూడుసార్లు దీనికి ఎంపికైన తొలి భారత క్రికెటర్‌గా నిలిచాడు.

జులై

9: భువనేశ్వర్‌లో జరిగిన ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ 29 (12 + 5 + 12) పతకాలతో అగ్రస్థానంలో నిలిచింది.

15: వింబుల్డన్ పురుషుల సింగిల్స్ విజేతగా రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్) నిలిచాడు. లండన్‌లో జరిగిన ఫైనలో మారిన్ సిలిచ్ (క్రొయేషియా)పై నెగ్గాడు.

23: మహిళల క్రికెట్ ప్రపంచకప్ విజేతగా ఇంగ్లండ్ నిలిచింది. లండన్‌లోని లార్డ్స్‌లో జరిగిన ఫైనల్లో 9 పరుగుల తేడాతో భారత్‌పై నెగ్గింది. భారత్ జట్టు కెప్టెన్‌గా మిథాలీ రాజ్ వ్యవహరించారు.

24: యూఎస్ ఓపెన్ గ్రాండ్ ప్రి గోల్డ్ టోర్నీ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా భారత్ షట్లర్ హెచ్‌ఎస్ ప్రణయ్ నిలిచాడు. రన్నరప్ - భారత క్రీడాకారుడు పారుపల్లి కశ్యప్.



15 జులై వింబుల్డన్ మహిళల సింగిల్స్ విజేతగా గార్బైన్ ముగురుజ (స్పెయిన్) నిలిచింది. రన్నరప్ వీనస్ విలియమ్స్ (అమెరికా).

ఆగస్టు

6: లండన్‌లో జరిగిన ప్రపంచ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో 100 మీటర్ల పరుగులో అమెరికా అథ్లెట్ జస్టిన్ గాట్లిన్ స్వర్ణం నెగ్గాడు. ఉసేన్ బోల్ట్ (జమైకా) తన చివరి రేసులో కాంస్యానికే పరిమితమయ్యాడు.

17: బల్గేరియా ఓపెన్ టెన్నిస్ టోర్నీ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను భారత్‌కు చెందిన లక్ష్యసేన్ నెగ్గాడు.

27: ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను ఒకుహర (జపాన్) నెగ్గింది. రన్నరప్‌గా పీవీ సింధు నిలిచింది. పురుషుల సింగిల్స్ టైటిల్‌ను విక్టర్ అక్సెల్‌సన్ (డెన్మార్క్) నెగ్గాడు.

సెప్టెంబరు

5: వరల్డ్ రెజ్లింగ్ ఎంటర్‌టైన్‌మెంట్‌లో పాల్గొన్న తొలి భారతీయురాలిగా హరియాణాకు చెందిన కవితాదేవి చరిత్ర సృష్టించింది.

7: కామన్వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో రాగాల వెంకట రాహుల్, రాగాల వరుణ్ స్వర్ణాలు నెగ్గారు.

10: యూఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను స్లోన్‌స్టీవెన్స్ (అమెరికా) గెలిచింది. ఫైనల్లో మాడిసన్ కీస్‌పై నెగ్గింది.

✪ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రఫెల్ నాదల్ (స్పెయిన్) నెగ్గాడు. రన్నరప్ - కెవిన్ ఆండర్సన్ (దక్షిణాఫ్రికా).

17: కొరియా ఓపెన్ సూపర్ సిరీస్ విజేతగా పీవీ సింధు నిలిచింది. సియోల్‌లో జరిగిన ఫైనల్లో ఒకుహర (జపాన్)పై నెగ్గింది.

అక్టోబరు

22: ఆసియాకప్ హాకీ టోర్నీ విజేతగా భారత్ నిలిచింది. ఢాకాలో జరిగిన ఫైనల్లో 2-1 తో మలేసియాపై నెగ్గింది.

✪ డెన్మార్క్ ఓపెన్ సూపర్ సిరీస్ విజేతగా కిదాంబి శ్రీకాంత్ నిలిచాడు. రన్నరప్ లీ హ్యున్ (దక్షిణ కొరియా).

28: భారత్ తొలిసారిగా ఆతిథ్యమిచ్చిన ఫిఫా అండర్ -17 ప్రపంచకప్ విజేతగా ఇంగ్లండ్ నిలిచింది. కోల్‌కతాలో జరిగిన ఫైనలో 5-2 గోల్స్‌తో స్పెయిన్‌ను ఓడించింది.

30: బ్రిటన్ రేసర్ లూయిస్ హామిల్టన్ ఫార్ములావన్ ప్రపంచ ఛాంపియన్ షిప్ టైటిల్ విజేతగా నిలిచాడు.



29 అక్టోబరు ఫ్రెంచ్ ఓపెన్ సూపర్ సిరీస్ బ్యాడ్మింటన్ టైటిల్‌ను ఆంధ్రప్రదేశ్ క్రీడాకారుడు కిదాంబి శ్రీకాంత్ నెగ్గాడు. తద్వారా ఒక ఏడాదిలో 4 సూపర్ సిరీస్ టైటిళ్లు సాధించిన ఏకైక భారత షట్లర్‌గా శ్రీకాంత్ రికార్డు సృష్టించాడు.

నవంబరు

5: మహిళల ఆసియాకప్ హాకీ టోర్నీ విజేతగా భారత్ నిలిచింది. జపాన్‌లోని కకామిగహరలో జరిగిన ఫైనల్లో చైనాపై నెగ్గింది.

8: జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పురుషులు, మహిళల విభాగాల్లో హెచ్‌ఎస్ ప్రణయ్, సైనా నెహ్వాల్ విజేతలుగా నిలిచారు.

27: భారత స్టార్ పంకజ్ అడ్వాణీ ఐబీఎస్ఎఫ్ ప్రపంచ స్నూకర్ టైటిల్ విజేతగా నిలిచాడు. పంకజ్ కెరియర్‌లో ఇది 18 వ ప్రపంచ టైటిల్.

డిసెంబరు

8: ప్రతిష్ఠాత్మక గోల్డెన్ బాల్ అవార్డును పోర్చుగల్ ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రోనాల్డోకు పారిస్‌లో ప్రదానం చేశారు. రొనాల్డో ఈ అవార్డు గెలుచుకోవడం ఇది అయిదోసారి.

27: దక్షిణాఫ్రికాలోని పోర్ట్ ఎలిజబెత్‌లో ఐసీసీ ప్రయోగాత్మకంగా నిర్వహించిన మొట్టమొదటి నాలుగు రోజుల టెస్టు మ్యాచ్‌లో ఆతిథ్య దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ 120 పరుగుల తేడాతో జింబాబ్వేను ఓడించింది.

28: సౌదీ అరేబియాలోని రియాద్‌లో జరిగిన ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను విశ్వనాథన్ ఆనంద్ గెలుచుకున్నాడు.

2017 పర్యటనలు

జనవరి

7: ఏడు రోజుల పర్యటన నిమిత్తం పోర్చుగల్ ప్రధానమంత్రి ఆంటోనియో కోస్టా దిల్లీ చేరుకున్నారు. ప్రధాని మోదీతో సమావేశమయ్యారు.

11: భారత పర్యటనలో భాగంగా కెన్యా అధ్యక్షుడు ఉహూరు కెన్యాట్టా రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ, ప్రధాని మోదీలతో దిల్లీలో సమావేశమయ్యారు.

ఫిబ్రవరి

21: అమెరికా నుంచి వచ్చిన 26 మంది శాసనకర్తల బృందం ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమైంది. అమెరికాలో ప్రభుత్వం మారిన నేపథ్యంలో ఈ బృందం రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

✪ భారత పర్యటనలో భాగంగా మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

మార్చి

6: ఉపరాష్ట్రపతి మహ్మద్ హమీద్ అన్సారీ రెండు రోజుల పాటు జకార్తాలో పర్యటించారు. మొట్టమొదటి ఐఓఆర్ఏ (ఇండియన్ ఓషన్ రిమ్ అసోసియేషన్) నాయకత్వ సదస్సులో పాల్గొన్నారు.

7: ఉగాండా ప్రధానమంత్రి రుహాకనా రుగుండా అయిదు రోజులపాటు భారత్‌లో పర్యటించారు.

ఏప్రిల్

8: బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

10: భారత్‌లో పర్యటిస్తున్న ఆస్ట్రేలియా ప్రధాని మాల్కమ్ టర్న్‌బుల్ మోదీతో సమావేశమయ్యారు.

28: సైప్రస్ అధ్యక్షుడు నికోస్ అనస్తాషియెస్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

మే

11: ప్రధాని మోదీ రెండు రోజులపాటు శ్రీలంకలో పర్యటించారు. కొలంబోలో నిర్వహించిన అంతర్జాతీయ వేసక్ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

31: ప్రధాని మోదీ స్పెయిన్ పర్యటనలో భాగంగా అధ్యక్షుడు మారియానో రజోయ్‌తో సమావేశమయ్యారు. ఏడు ఒప్పందాలపై సంతకాలు చేశారు.

జూన్

1: మోదీ రష్యా పర్యటనలో భాగంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో సమావేశమయ్యారు. నాగ్‌పుర్-సికింద్రాబాద్ మధ్య అత్యంత వేగవంతమైన రైలు సర్వీసు ఏర్పాటుకు ఈ సందర్భంగా ఒప్పందం కుదిరింది.

3: ఫ్రాన్స్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌తో పారిస్‌లోని అధ్యక్ష భవనం ఎల్సీ ప్యాలెస్‌లో సమావేశమయ్యారు.

9: కజకిస్థాన్ రాజధాని ఆస్తానాలో జరిగిన షాంఘై సహకార సంస్థ వార్షిక సదస్సుకు ప్రధాని మోదీ హాజరయ్యారు.

24: ప్రధాని మోదీ పోర్చుగల్ పర్యటనలో భాగంగా పోర్చుగల్ ప్రధాని ఆంటోనియా కోస్తాతో సమావేశమయ్యారు.

27: మూడు రోజుల అమెరికా పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ వాషింగ్టన్‌లోని శ్వేతసౌధంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశమయ్యారు. సీమాంతర ఉగ్రవాదంపై ఇరువురు నేతలు ప్రధానంగా చర్చించారు.

✪ అమెరికా పర్యటన తర్వాత మోదీ నెదర్లాండ్స్ చేరుకుని, ప్రధాని మార్క్ రూత్‌తో సమావేశమయ్యారు.

జులై

5: ప్రధాని మోదీ మూడురోజుల ఇజ్రాయెల్ పర్యటనలో భాగంగా ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో జెరూసలేంలో చర్చలు జరిపారు. అధ్యక్షుడు రూవెన్ రివ్లిన్‌తోనూ సమావేశమయ్యారు. ఇజ్రాయెల్ సందర్శించిన తొలి భారత ప్రధానిగా మోదీ చరిత్ర సృష్టించారు.

7: జర్మనీలోని హాంబర్గ్‌లో జరిగిన జీ-20 శిఖరాగ్ర సదస్సులో మోదీ పాల్గొని ప్రసంగించారు.

ఆగస్టు

24: నేపాల్ ప్రధాని షేర్ బహదూర్ దేవుబా భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు. ఎనిమిది ఒప్పందాలు కుదిరాయి.

31: స్విట్జర్లాండ్ అధ్యక్షురాలు డోరిస్ లూథర్డ్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

సెప్టెంబరు

4: చైనాలోని షామన్‌లో జరిగిన బ్రిక్స్ కూటమి శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీ పాల్గొన్నారు.

12: బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో సమావేశమయ్యారు.

14: రెండు రోజుల భారత పర్యటనలో భాగంగా జపాన్ ప్రధాని షింజో అబే ప్రధాని మోదీతో గాంధీనగర్‌లో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

అక్టోబరు

4: రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నాలుగు రోజుల తొలి విదేశీ పర్యటనలో భాగంగా అధ్యక్షుడు ఒమర్‌గులేహ్‌తో జిబూతీలో సమావేశమయ్యారు.

24: అఫ్గనిస్థాన్ అధ్యక్షుడు అష్రాఫ్ ఘనీ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ, రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌లతో విడివిడిగా సమావేశమయ్యారు.

30: ఇటలీ ప్రధానమంత్రి పవోలో జెంటిలోని భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

నవంబరు

1: భారత పర్యటనలో భాగంగా భూటాన్ రాజు జిగ్మేఖేసర్ నాంగ్యల్ వాంగ్‌చుక్ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో దిల్లీలో సమావేశమయ్యారు.

13: మనీలాలో 'ఆసియాన్' వాణిజ్యవేదిక సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు.

14: మనీలాలో నిర్వహించిన 15 వ ఆసియాన్-భారత్ సదస్సులో ప్రధాని మోదీ ప్రసంగించారు.

డిసెంబరు

13: కామన్‌వెల్త్ సెక్రటరీ జనరల్ పెట్రీషియా స్కాట్‌ల్యాండ్ నాలుగు రోజులపాటు భారత్‌లో పర్యటించారు.

23: రష్యా ఉపప్రధాని దిమిత్రీ రొగోజిన్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

రచయిత – సీహెచ్ కృష్ణప్రసాద్

1 ఏప్రిల్

భారత్‌లో ఆరు రోజుల పర్యటనకు వచ్చిన మలేసియా ప్రధానమంత్రి నజీబ్ అబ్దుల్ రజాక్ ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.



30 మే

ప్రధాని మోదీ నాలుగు దేశాల పర్యటనలో భాగంగా జర్మనీ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్‌తో బెర్లిన్‌లో సమావేశమయ్యారు. 12 ద్వైపాక్షిక ఒప్పందాలపై సంతకాలు చేశారు.



6 సెప్టెంబరు

ప్రధాని నరేంద్ర మోదీ ద్వైపాక్షిక పర్యటన నిమిత్తం మొదటిసారిగా మయన్మార్ చేరుకున్నారు. ప్రభుత్వ సలహాదారు ఆంగ్‌సాన్ సూచీతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.



5 అక్టోబరు

రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఇథియోపియా పర్యటన సందర్భంగా అధ్యక్షుడు మాలాతు తెషోమేతో రాజధాని అడిస్ అబాబాలో చర్చలు జరిపారు.



Beesula Rajaiah, Mahadevpur

Q: Respected sir, please explain the meanings of the following words in Telugu with examples.

1. Perception 2. Perpetuate 3. Crave for
4. Take leave of 5. Supervision 6. Astonishment
7. Case of

A: 1) దేన్నైనా మనం అర్థం చేసుకునే తీరు. Eg: My perception of his nature is different from the others' perception of his nature.

2. Do something bad. Eg: He perpetuated the murder.

3. పరితపించి పోవడం. Eg: Having lost his mother in his early age, he is craving for a mother's love.

4. వీడ్కోలు పలకడం. Eg: He took leave of his father before going to America.

5. పర్యవేక్షణ. Eg: Under his supervision the work was done well.

6. విపరీతమైన ఆశ్చర్యం. Eg: I was filled with astonishment when I heard that I won a lakh rupees in the lottery.

7. The correct expression is 'in case of' = ఆ పరిస్థితిలో


Eg: In case of serious illness go to a doctor.

ప్రతిభ

స్పోకెన్ ఇంగ్లిష్ పాత సంచికల కోసం చూడండి.. www.eenadupratibha.net

Wish strongly for something...

VOCABULARY



1. **Expedite** = Speed up. (వేగవంతం చేయడం)
   Eg: The manager wanted the setting up of another branch of the company expedited.

✪ Expedite X Slow down (తాత్సారం చేయడం).
   Eg: The progress of the work on the bridge has slowed down.

2. **Interrupt** = To cause a break (అంతరాయం కలిగించడం).
   Eg: To announce something, he interrupted the programme.

✪ Interrupt X Continue (కొనసాగించడం).
   Eg: They continued the programme without any interruption.

3. **Sedentary** = Not moving / seated at a place / stationary (ఒకేచోట కూర్చుని చేసే పని)
   Eg: A clerk's job is a sedentary job (because they are seated most of the time and do not move).

✪ Sedentary X mobile (moving) (కదిలే).
   Eg: A police constable's job is mobile.

4. **Transparent** = a) Allowing light to pass through so that objects on the other side can be seen (పారదర్శకమైన).
   Eg: Glass is transparent X opaque (కాంతిని అడ్డుకునే)

b) Easy to understand (సులభంగా అర్థం చేసుకునే).
   Eg: His ideas are very transparent

✪ Transparent X dark / difficult to understand (అర్థం కాని).

5. **Adequate** = Enough (చాలినంత)
   Eg: He has adequate money to buy a house.

✪ Adequate X Inadequate / meagre (తక్కువైన).
   Eg: His earnings are so meagre that he cannot buy a house.



Writer
- M. Suresan

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to: pratibhadesk@eenadu.net

Chinna Gowd

Q: Sir, please define the following words in Telugu with some examples.

1. Conjugation of tenses
2. Voice (active& passive)
3. Transcoding information
4. Vowel 5.Consonant 6. Dipthongs
7. Semi-vowels 8. Spotting errors
9. Paranyms 10. Aspect.

A: 1) Conjugation of tenses means forming the present tense, the past tense and the future tense of a verb, along with the subdivisions - the simple, continuous, the perfect and the perfect continuous tenses of a verb. (ఒక verb కు Tenses ఏర్పరచడాన్ని conjugation అంటారు. ప్రస్తుతం, ఎప్పుడూ, అలవాటు ప్రకారం చేసేది present tense. గతంలో ఉండటం, జరిగిన వాటిని past tense అంటాం. భవిష్యత్‌లో జరిగేదాన్ని future tense అంటాం.

2. In the active voice, we say, somebody does something, and in the passive voice, we say something is done by somebody (Active voice అంటే ఒకరు ఒక పని చేశారు అని చెప్పడం. Passive voice అంటే ఒకరి చేత ఒక పని చేయబడింది అని చెప్పడం).

Eg: Active Voice: Ramana says something. Passive voice: Something is said by Ramana.

Only verbs with objects have passive voice, except in the case of imperative sentences like, orders, requests, etc. (ఆజ్ఞలు, విన్నపాలు లాంటి వాక్యాలకు తప్ప, object లేని verbs కు passive voice ఉండదు.)

3. Transcoding information is adapting information to the digital version. This is technical, and however much it may be explained here, it is difficult to understand. (డిజిటల్ పద్ధతిలో సమాచారాన్ని మార్చడాన్ని Transcoding అంటారు. ఇది పూర్తిగా సాంకేతికం.)

4. Vowel sounds are sounds which we utter with our mouths open, vowel sounds అంటే తెలుగులో అచ్చులు. and the tongue or the lips not touching the other parts of the mouth. Vowels are not letters but the sounds of speech made by the organs of the mouth. (అచ్చులు అంటే అక్షరాలు కావు. నోటితో ఉచ్చరించే శబ్దాలు. In English the sounds represented by a, e, i, o, and u are vowel sounds. ఆంగ్లంలో a, e, i, o, u లు తెలిపే శబ్దాలను vowels అంటారు).

SPOKEN ENGLISH
ఆంగ్లభాషణ 972

5. Consonant sounds are those which are made by the contact of one organ of the mouth with another organ of the mouth. Except the sounds represented by a, e, i, o and u are consonants. Consonants అంటే హల్లులు. ఆంగ్లంలో a, e, i, o, u లతో లేని శబ్దాలను consonants అంటాం.


6. Diphthongs are sounds formed by a combination of two vowels in a single syllable, in which the sound begins as one vowel, and moves towards another. Eg: Coin, loud, side. In coin, the sound begins with o and moves towards i. So here, the combination of the sounds of 'o' and 'i' is a diphthong.

7. A semivowel is a sound that is between a vowel and a consonant. Eg: H and Y.

8. Spotting errors means finding out the mistakes in a sentence.

9. Paranyms are euphemisms, that is, expressing an unpleasant matter in a pleasant manner. Eg: He is not such a fool as to be cheated by anybody.

10. Aspect is the positioning of something - it has other meanings too.



Kaja Syamala

Q: Please let me know the following in English

ఈ రోజుల్లో వచ్చే సినిమా హీరో, హీరోయిన్స్‌ను చూడలేకపోతున్నాం. చూడటానికి ఎవరూ బాగుండటం లేదు - ఈ వాక్యాన్ని ఇంగ్లిష్‌లో ఏమనాలి?

A: We find it difficult to see / we cannot see the heroes and heroines of today, as none of them is good looking.

Raju Surla

Q: Dear sir, please explain the following words in Telugu with examples.

1. Convulsed with 2. Convicted of
3. Convinced of 4. Distinguish from
5. Die for

A: 1. బాగా వణికిపోవడం, మన అదుపు లేకుండా

Eg: Because of a high fever, he was convulsing.

2. Punished (శిక్షపడటం). **Eg:** The judge convicted him to six months in jail.

3. This is the same as No 2.

4. Make a difference (వ్యత్యాసం చూపడం).
   Eg: The teacher distinguished him from the others in the class because he was very clever.

5. Wish strongly for something.

Eg: Having lost his parents he is dying for parental love.

Grammar & Usage



In the last lesson we have seen the uses of was/were, the past doing word (Eg: saw, went, took, loved, linked, etc.) Now we are going to see the past perfect forms and the past perfect continuous forms.

Examples of the past perfect continuous tense: a) Had been, b) had + PP (past participle / V3).

'Had been' talks of an earlier of two past states of being (గతంలో రెండు ఉండటాలు ఉన్నప్పుడు, ముందర ఉన్నదానికి had been వాడతాం.)

He had been an MLA, before he was a minister. (అతడు మంత్రిగా ఉండే ముందు MLA గా ఉన్నాడు. అంటే ఇప్పుడు మంత్రిగా కూడా లేడు).

He had been in Vijayawada and then he was in Mumbai (మొదట విజయవాడలో ఉన్నాడు. తర్వాత ముంబయిలో ఉన్నాడు - ఇప్పుడు ముంబయిలో కూడా లేడు)

'Had been' అనేది 'be' form కదా, అంటే అది ఉండటాన్ని తెలుపుతుంది. ఇప్పుడు had + PP (V3) గురించి తెలుసుకుందాం. ఉదా: had seen, had gone, had done, etc. This verb talks about an action earlier than another past action. అంటే గతంలో రెండు చర్యల్లో ముందు జరిగిన చర్యకు had + PP (V3) వాడతాం.

Eg: a) He told me yesterday that he had seen the movie. (నిన్న నాతో చెప్పాడు తాను ఆ సినిమా (అంతకు ముందే) చూశానని - గమనించండి: ఇక్కడ గతంలో జరిగిన రెండు చర్యల్లో ముందు జరిగిన చర్యకు had + PP (V3) వాడతాం.

b) The train had left before I entered the station (నేను స్టేషన్లోకి ప్రవేశించకముందే రైలు వెళ్లిపోయింది) - ఇక్కడ కూడా, రెండు గతంలో జరిగిన పనులు ఉన్నాయి. ముందు జరిగింది రైలు వెళ్లిపోవడం, తర్వాత నేను ప్రవేశించడం. ఇదీ had + PP (V3) ఉపయోగం.

తర్వాతి verb, had been + ing: ఇది గతంలో ముందు ప్రారంభమై, రెండో పని జరిగేవరకు కొనసాగిన పనిని తెలుపుతుంది.

Eg: She had been working here until she got transferred (ఆమె బదిలీ అయ్యేవరకు ఇక్కడే పని చేస్తూ ఉండేది). ఇక్కడ ఆమె పని చేయడం, ఆమె బదిలీ అయ్యేవరకు కొనసాగింది. అందుకని ఒక పని ముందర ప్రారంభమై, రెండో పని జరిగే వరకు కొనసాగిన పనిని had been + ing form లో తెలుపుతాం. ఇవన్నీ కూడా past tense forms. మరి కొన్ని వివరాలు వచ్చేవారం.

హాయ్‌... నేస్తాలూ... బాగున్నారా... ప్చ్‌... 2017 ఇట్టే గడిచిపోయింది. హాయిగా ఆడుతూ పాడుతూ ఆనందంగా గడిపేశాం. సంవత్సరమంతా బోలెడు సంఘటనలు జరిగాయి. అందులో కొన్ని మనల్ని సంతోషపెడితే.. కొన్ని ఏడిపించేశాయి... మరికొన్ని మన ముఖాల్లో నవ్వులు పూయించి అలరించాయి. ఆశ్చర్యపరిచి... ఆటాడించి, మాయ చేసి... ఊరించి ఊరడించాయి ఇంకొన్ని. సరదాగా వీటికి అవార్డులు ప్రకటించేద్దామా... కొత్త ఏడాదిలో అడుగుపెట్టే ముందు... ఒక్కసారి మరొక్కసారి... ఆ ముచ్చట్లు గుర్తుకు చేసుకుందామా!

ఎన్నెన్నో గుర్తులు!



హాలీవుడ్‌ హీరో...

మెరిశాడు!

ఆడుతూ పాడుతూ ఆడుకునే వయసులోనే మన నేస్తం హాలీవుడ్‌లో హీరో అయిపోయాడు. ఈ ఏడాది మెరిసిన చిన్నారిగా నిలిచాడు. ఎందుకంటే తను ఇంగ్లిష్‌ సినిమాలో పెద్ద పాత్రనే దక్కించుకున్నాడు. అవునూ! ఈ అబ్బాయి పేరు రోనీ ఆకురాతి. వీళ్ల సొంతూరు పశ్చిమ గోదావరి జిల్లాలోని తాడేపల్లిగూడెం. అయితే వీళ్ల అమ్మా నాన్నాలతో కలిసి అమెరికాలోని ఇల్లినాయిస్‌లో ఉంటాడు. నటన మీద తనకున్న ఆసక్తిని గ్రహించిన వాళ్ల అమ్మ రోనీని యాక్టింగ్‌ స్కూల్లో చేర్చారు. అక్కడే తను నటన పాఠాలు నేర్చుకున్నాడు. చివరికి 'గ్రోయింగ్‌ అప్‌ స్మిత్‌' సినిమాలో హీరోగా నటించే అవకాశాన్ని దక్కించుకున్నాడు. అదీ అంత తేలికగా ఏం రాలేదు. ఆ పాత్ర కోసం వెయ్యి మందికి పైగా పిల్లలు పోటీపడ్డారు. అందరికంటే రోనీ హావభావాలు దర్శకుడికి బాగా నచ్చడంతో చిత్రంలో నటించే అవకాశం వచ్చింది.

జీవి కొంచెం... ఆయువు ఘనం!



ఆశ్చర్యపరిచింది!

శాస్త్రవేత్తలు ఎప్పుడూ పరిశోధనలు చేసి కొత్త కొత్త సంగతులు బయటపెడుతుంటారుగా. అలా ఈ ఏడాది ఓ ఆసక్తికరమైన విషయం తెలుసుకున్నారు. అదేంటంటే... సముద్రపు లోతుల్లో ఉండే ట్యూబ్‌ వార్మ్‌ అనే జీవుల్లో ఒకటైన 'ఎస్కర్పియా లామినటా' గురించి. దేహమంతా గొట్టాల్లా ఉండే ఈ జీవి ఏకంగా 300 ఏళ్ల కన్నా ఎక్కువే జీవిస్తుందట. అందుకే ఇప్పుడున్న జీవరాశులన్నింటిలో అత్యధికంగా బతికే ప్రాణి ఇదే కావచ్చని అనుకుంటున్నారు పరిశోధకులు. ఎక్కువగా గల్ఫ్‌ ఆఫ్‌ మెక్సికో సముద్రం లోపల ఉండే ఈ జీవి ఆకారం చిన్నది, దానికి తోడు లోతుల్లో ఉండటం వల్ల ఇప్పటి వరకు దీని గురించి తెలియలేదట. ఏది ఏమైనా భలే జీవి కదూ!



కొత్త కొత్త చాక్లెట్‌!



ఊరించింది!

చాక్లెట్‌... ఈ పేరు వింటేనే నోరూరిపోతుంది. అయితే ఇప్పటి వరకు వీటిల్లో డార్క్‌, మిల్క్‌, వైట్‌ చాక్లెట్లే మనకు తెలుసు. కానీ ఈ ఏడాదిలో కొత్త రంగు కొత్త రుచితో ఓ చాక్లెట్‌ వచ్చి వాటి పక్కన చేరిపోయింది. పేరు రూబీ చాక్లెట్‌. ఎరుపు గులాబీ రంగులు కల గలిపి ఉంటుంది. ఇప్పటికే తినే ఉంటారుగా. 'అదేంటీ? చిన్న చిన్న చాక్లెట్‌ బిళ్లలు చాలా రంగుల్లోనే ఉంటాయే మరి దీని ప్రత్యేకత ఏంటో' అనే సందేహం వచ్చిందా? అసలు విషయం ఏమంటే.. వాటన్నింటిలో కృత్రిమ రంగులు కలుపుతారు. కానీ డార్క్‌, మిల్క్‌, వైట్‌, రూబీ చాక్లెట్‌ రంగులు మాత్రం సహజసిద్ధమైనవి. ఎలాంటి రంగులు కలపకుండా తయారుచేసినవన్నమాట. రూబీ కోకో బీన్స్‌తో తయారు చేశారీ రూబీ చాక్లెట్‌ని. తెలుపు రంగు చాక్లెట్‌ బార్‌ మార్కెట్లోకి వచ్చాక అంటే దాదాపు 80 సంవత్సరాల తర్వాత మొదటిసారిగా చాక్లెట్లలో కొత్తరంగు వచ్చింది ఈ ఏడాదిలోనే.

గిరగిరా తిప్పేసింది!



ఆటాడించింది!

ఈ ఏడాదిలో పిల్లల దగ్గర్నించి పెద్దల వరకు ఎవరి చేతిలో చూసినా ఆ వస్తువే ఎక్కువగా కనిపించింది. అందరితో తెగ ఆడేసుకుంది.. ఆటాడించింది. అదేనండి... ఫిడ్జెట్‌ స్పిన్నర్‌. మీరూ కొనే ఉంటారుగా! 2017 మార్కెట్లోకి వచ్చిన బొమ్మలన్నింటిలో మొదటిస్థానం దీనిదే. ఆన్‌లైన్‌ వెబ్‌సైట్లలోనూ ఎక్కువగా కొనుగోలైందీ ఇదే. ఈ బొమ్మతో ఎలా ఆడాలో చూపిస్తూ చేసిన వీడియోలను కోట్ల మంది వీక్షించారు. చేతిలో పట్టేంత పరిమాణంలో మూడు రెక్కలతో ఉండే ఈ చిన్న బొమ్మ పరికరం బేరింగుల సాయంతో బొంగరంలా తిరిగేస్తుంది. ఆట విడుపుకే కాకుండా ఈ బొమ్మ ఒత్తిడిని దూరం చేస్తుందని పేరు తెచ్చుకుంది. ఈ ఏడాదిలో ఆకట్టుకున్న ఈ స్పిన్నర్‌ని ఎప్పుడో 1993లోనే కనిపెట్టారు.

ఆకు కాదిది జీవి..

మాయ చేసింది!



ఈ ఏడాది శాస్త్రవేత్తలు గుర్తించిన ఓ రకం కీటకం అందరినీ మాయ చేసింది. ఎందుకంటే అదిఅచ్చం ఆకులాగే ఉంటుంది. ఈ జీవి కాట్యాడిడ్‌ పురుగుల జాతిలో కొత్తది. దాని శరీరం, కాళ్లు.. శరీరభాగాలన్నీ చిగురుటాకుల్లాగే ఉంటాయి. కనుమాయ చేసేలా ఉన్న ఇది శాస్త్రవేత్తల కళ్ల నుంచీ ఇప్పటి వరకూ తప్పించుకుంది. చివరికి ఈ ఏడాదిలో మాత్రం దొరికిపోయింది. మలేసియాలో బోర్నియోలో ఈ వింత పురుగును గుర్తించారు. ఆకులు అలముల మధ్యలో ఉన్న దీన్ని పరిశీలనగా చూస్తే తప్ప ఇది జీవన్న విషయం ఎవ్వరికీ తెలియదు. వీటిల్లో ఆడకీటకాలు ఇలా గులాబిరంగులో నిగనిగలాడుతూ ఉంటాయి. మగవి ఆకుపచ్చ రంగులో ఆకులాగే ఉంటాయి.

పే...ద్ద ఫెర్రిస్‌ వీల్‌!



కిక్కిచ్చింది!

మనకు రైడ్లంటే భలే సరదా. వాటిల్లో ఎక్కాలన్నా... వాటి కబుర్లు వినాలన్నా మనకెంతో ఇష్టం మరి. అందుకే ప్రపంచంలో వింతైన భారీ రైడ్లు ఏర్పాటు చేస్తే ఆ సంగతులు వెంటనే చెప్పేసుకుంటాం. అలా ఈ ఏడాదిలో కొత్తగా వచ్చింది ఓ ఫెర్రిస్‌ వీల్‌. చైనాలోని వీఫాంగ్‌ నగరంలో ఏర్పాటు చేశారు దీన్ని. పెద్ద చక్రంలా ఉండి గుండ్రంగా రయ్యి రయ్యిమని తిప్పేసే ఫెర్రిస్‌ వీల్‌ తెలుసుగా. వాటిల్లోనే భిన్నమైందిది. ఆ ప్రత్యేకత ఏమిటంటే... చక్రం మధ్యలో చువ్వలు లేని ఏకైక ఫెర్రిస్‌ వీల్‌. పైగా ప్రపంచంలోని ఎత్తయిన వీల్స్‌లో ఒకటైన 'లండన్‌ ఐ' కన్నా ఇదే పెద్దది. 1,771 అడుగుల ఎత్తులో ఉన్న బైలాంగ్‌ రివర్‌ బ్రిడ్జ్‌పై కట్టిన ఈ జెయింట్‌ వీల్‌ ఎత్తు ఏకంగా 476 అడుగులు. మొత్తం 36 గదులతో భారీ ఉంగరంలా అందర్నీ ఆకర్షించింది. గిరగిరా తిరిగేస్తూ ఎక్కిన వారికి గుండె జారిపోయినట్టు గమ్మత్తయిన అనుభూతినిస్తోంది. తెగ ఆకట్టుకుంది.

ఎంత పనిచేసింది!



భయపెట్టింది!

ఈ ఏడాది కంప్యూటర్లు, ఫోన్లలో పిల్లల్ని భయభ్రాంతులకు గురిచేసిన గేమ్‌ బ్లూవేల్‌. బ్లూవేల్‌ ఛాలెంజ్‌ పేరుతో ఇది ఆటగాళ్లను ఆత్మహత్య చేసుకునేటట్లు ప్రేరేపించి వారి జీవితాల్ని బలితీసుకుంటుంది. నిజానికి ఈ బ్లూవేల్‌ డౌన్‌లోడ్‌ చేసుకుని ఆడే ఆట కాదు. సాఫ్ట్‌వేర్‌ కూడా కానే కాదు. ఇంటర్నెట్‌కు ఆకర్షితులైన పిల్లలకు ప్రత్యేక స్నేహితులుగా పరిచయం చేసుకుని రహస్యంగా ఆన్‌లైన్‌ ఛాలెంజ్‌లు ఇస్తుంది. బ్లేడుతో చేతిపై చిత్రాలు గీసుకోవడం లాంటి హింసతో కూడిన టాస్క్‌లతో ప్రాణాలు తీసేస్తుంది. ఈ ఏడాదే వచ్చిన ఈ ఆట కొంత మంది ప్రాణం తీసి వారి ఇంట్లో వారికి తీరని వేదనను మిగిల్చింది. తల్లిదండ్రుల్ని ఎక్కువ కలవర పెట్టిన ఈ గేమ్‌ ఈ ఏడాది మనల్ని చాలానే భయపెట్టేసింది. ఈ ఆటను నిషేధించే స్థాయికి తీసుకెళ్లింది.

ఎమోజీల సందడి..



అలరించింది!

ఈ ఏడాది వచ్చిన, పిల్లలకు ఎక్కువగా నచ్చిన.. యానిమేషన్‌ సినిమా 'ది ఎమోజీ'. ఫోను, మెసేజింగ్‌ యాప్‌ల్లో మనం ఎక్కువగా ఎమోజీల్ని వాడేస్తుంటాం. వాటికే నోరుంటే అవి మాట్లేడేస్తే ఎలాగుంటుంది? అదే ఈ సినిమాలో చూడొచ్చు. దీనిలో హీరో ఎమోజీ జీన్‌. తోటి ఎమోజీలన్నీ ఒక్కొక్క హావభావాన్నే పలికిస్తే తాను మాత్రం చాలా రకాల హావ భావాల్ని పలికిస్తుంది. అయితే అదే తన గొప్పదనం అని గుర్తించకుండా పక్కవాటిలా మారాలనుకుంటుంది. అందుకు కోడ్‌ కనిపెట్టడం, చివరికి తనలా ఉండటమే ప్రత్యేకత అని తెలుసుకోవడం కథ. అయితే ఎమోజీ బొమ్మలు మాట్లాడుకోవడం, వాటి హావభావాలు, వేషధారణ... చూస్తుంటే అన్నీ భలే గమ్మత్తుగా అనిపిస్తాయి. అందుకే ప్రపంచ దేశాలన్నీ ఈ సినిమాని ఆసక్తిగా చూశాయి. సోనీ పిక్చర్స్‌ తీసిన ఈ సినిమాలో వేషధారణలు తమాషాగా ఉన్నాయి. అలాంటివి ధరించి కొంత మంది వీధుల్లో ఒక్కచోట చేరారు. గిన్నిస్‌ రికార్డు కొట్టారు.

త్రోబాల్ క్రీడాకారులకు అభినందన

కామారెడ్డి క్రీడావిభాగం, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీల్లో సత్తాచాటి క్రీడాకారులను ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో డీఈవో మదన్‌మోహన్, కార్యదర్శి వెంకటి శనివారం అభినందించారు. కుప్రియాల్ గీతాంజలి పాఠశాలకు చెందిన కపూర్ సింగ్, ప్రవీణ్, మాణిక్, జోర్దాజ్ బాలుర విభాగంలో, బాలికల విభాగంలో సదాశివనగర్ మండలం ఉత్తునూర్ ఉన్నత పాఠశాలకు చెందిన సుష్మిత, సుశీల చక్కటి ప్రతిభ కనబర్చారు. జాతీయ స్థాయి పోటీలకు కపూర్ సింగ్ ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నందకిశోర్, విష్ణువర్ధన్, వ్యాయామ ఉపాధ్యాయులు సుధాకర్, ఆనంద్, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.



క్రీడాకారులను అభినందిస్తున్న డీఈవో మదన్‌మోహన్

రోడ్డుపై చెత్త వేసినందుకు జరిమానా

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాకేంద్రంలో రోడ్లపై చెత్తవేస్తే కఠిన చర్యలు తీసుకునేందుకు పురపాలక యంత్రాంగం కసరత్తు చేస్తోంది. ప్రధాన కూడళ్లతో పాటు ఎక్కడపడితే అక్కడ చెత్త వేస్తే జరిమానాలు విధించాలని నిర్ణయించారు. శనివారం జిల్లాకేంద్రంలో వివేకానందకాలనీలో వెంకటేశ్వర మెడికల్ ఏజెన్సీకి రూ.500 జరిమానా విధించారు. కామారెడ్డిలో రోడ్లపై చెత్తవేస్తే జరిమానా విధించడం ఇదే మొదటి సారి. ఇటీవల కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన రామాంజనేయరెడ్డి పారిశుద్ధ్య స్థితిని మెరుగుపర్చేందుకు ప్రత్యేక దృష్టి సారించారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: 2018 సంవత్సరం జయప్రదం కావాలంటే..., లక్ష్మీదేవి అనుగ్రహం కోసం సంప్రదాయరీత్యా 2018ని ఎలా స్వాగతించాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్యకావ్యం) 11-00: జబర్దస్త్ (కామెడీ షో రిపీట్).

మధ్యాహ్నం

12-00: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 12-30: ఢీ-10 (సుప్రీం డాన్స్ షో) (రిపీట్), 2-00: సండే సూపర్‌హిట్ సినిమా: సామాన్యుడు (జగపతిబాబు).

సాయంత్రం

04-30: పుష్పకవిమానం (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...) కమల్‌హాసన్, రేవతి, ఊర్వశి నటించిన 'ఆడవాళ్ళకు మాత్రమే' - చిత్ర విశేషాలు, 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 07-00: స్వరాభిషేకం: సుమధుర స్వరకర్తలు అందించిన అపురూప గీతాలతో...

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: ఇట్స్ టైమ్ టు పార్టీ 2018 (గ్రాండ్ ఈవెంట్) న్యూఇయర్ స్పెషల్ నవ్వుల నజరానా...

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 క్రిరాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'శ్రీ కనక మహాలక్ష్మీ రికార్డింగ్ డాన్స్ ట్రూప్ '

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

★ సద్గురు సన్నిధిలో (ఉ.6:00)
★ మానస (ఉ.6:30, 7:00, 10:00, 10:30, 11:00)
★ సైజ్ జీరో (ఉ.7:30)
★ అమృతం (ఉ.8:00, మ.12:00, 1:00, సా.6:00, రా.8:00)
★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.12:30, 1:30, సా.6:30, రా.08:30)
★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, మ.2:00, రా.7:00, 9:00, 10:00)
★ డా.ఈటీవి (ఉ.9:30, మ.2:30, 3:30, రా.7:30, 9:30, 10:30)
★ అందరికి ఆరోగ్యం (మ.3:00)
★ అమృతం చిరుధాన్యాలు స్పెషల్ (రా.11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మధురానగరిలో (శ్రీకాంత్, నిరోషా) 10-00: మార్నింగ్ షో: బ్రహ్మచారి (ఏఎన్నార్) మధ్యాహ్నం: 1-00: మాటీనీ: మగ మహారాజు (చిరంజీవి) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: రాజ్‌కుమార్ (శోభన్‌బాబు) రాత్రి: 7-00: ఫస్ట్ షో: నర్తనశాల (ఎన్టీఆర్, సావిత్రి) 10-00: సూపర్‌మస్తీ: వండర్‌ఫుల్ ఈవెంట్.

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఆకుకూర చిరుధాన్యాల పూరీ & బుల్గర గోధుమ బెర్రీ క్రేప్స్, ఉ.8:30 వావ్ ఏమి రుచి - బొహెమియన్ సాస్ & ఆనియన్ రింగ్స్, ఉ.9.30: గోరు ముద్దలు - సూజీ & బ్రెడ్ పిజ్జా, ఉ.9.45: మమ్మీస్ కిచెన్ - కోకోనట్ కాజు మైసూర్ పాక్, ఉ.11.00: బాబాయ్ హోటల్ - తెలగపిండి ఎండు రొయ్యలు కూర & రొయ్యల కారం, ఉ.11.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా ముర్గ్, మ.12.00, రా.8.30: సూపర్ భీమ్ - గేమ్ షో, మ.1.00, సా.5.30: అతిథి - మీ ఇంటింటి నేస్తం (న్యూ ఇయర్ స్పెషల్స్), మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా షెఫ్ - పొటాటో వీల్స్, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - పుట్నాలపిండి పాపిడి & స్వీట్ ఊతప్పం, మ.2.45: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15: టేస్ట్ ఆఫ్ ఇండియా (పంజాబీ క్యూసైన్) - మఖనీ ఔర్ పన్నీర్ మఖ్‌మలీ, సా.3.30: కారాలు, పొడులు - మెంతి గసాల కారం పొడి & మెంతి రోటి పొడి, సా.4.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా ముర్గ్, రా.7.30: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - ఖీమ సమోసా, రా.7.45: డైట్ మెనూ - మష్రూమ్ ఆమ్లెట్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోడిగుడ్డు శెనగల ఛాట్ & గోధుమగడ్డి బాదం పాన్‌కేక్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: కొత్త ఏడాది సరికొత్తగా..., 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: వైద్యరంగం@2017, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ మహాగణపతి దేవస్థానం, కల్పతి అగ్రహారం, పాలక్కడ్, కేరళ, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: హేమమాలిని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రి), 09 -00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: కొత్త ఏడాది సరికొత్తగా..., 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర, శ్రీ నందీశ్వరస్వామి దేవస్థానం, రాయచూర్, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: వైద్యరంగం@2017, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: హేమమాలిని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఏ ఛానల్లో ఏముంది.. 31-12-2017

SVBC: **ఉదయం:** 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వేదసూక్తం, 11-30 స్పెషల్ న్యూస్ - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 నరసింహ దివ్యక్షేత్రాలు, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 విలువలు - విజ్ఞానం, 05-00 లైవ్ ఎస్.డి సేవ + స్పెషల్ న్యూస్ + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 అద్భుత ఆలయాలు - మురుడేశ్వర్ ఆలయం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 లైవ్ నామసంకీర్తనం.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీగణేశ సహస్రం, 6-30 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 అర్చన, 7-30 శ్రీ కనకధారస్తోత్రం, 8-00 పుణ్యక్షేత్రం, 9-00 వారఫలం, 10-00 వైకుంఠవైభవం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం.. జీవననాదం, 04-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనక ధారస్తోత్రం, 5-30 శ్రీగణేశసహస్రం, 06-00 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 భక్తివిశేషాలు 7-30 అదృష్టం-2018, 8-30 వైకుంఠవైభవం, 9-00 వారఫలం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు 11-00 స్వాగతం-2018 (లైవ్).

జీ తెలుగు: **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 జీటియమ్- టెలీషాపింగ్, 07-30 ఓం కారం, 08-00 డా. సుభాష్ చంద్ర షో, 10-00 సినిమా: సుప్రీమ్, 9-00 జీ గోల్డెన్ అవార్డ్స్ 2017, **మధ్యాహ్నం:** 01-00 సినిమా: రారండోయ్ వేడుక చూద్దాం, 04-00 జీ గోల్డెన్ అవార్డ్స్ 2017 , **సాయంత్రం:** 06-00 సినిమా: శ్రీమంతుడు, **రాత్రి:** 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 గోల్డ్‌రష్ (రిపీట్), 11-00 పోలీస్ డైరీ.

మా: **ఉదయం:** 06-30 మ్యూజిక్ బాక్స్, 07-00 ఫిల్మ్ బేస్డ్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 09-00 సినిమా: సింగం-3, **మధ్యాహ్నం:** 12-30 సినిమా: జనతా గ్యారేజ్, 04-00 సినిమా: మన్యం పులి, **సాయంత్రం:** 07-00 సినిమా: ఫిదా, 10-00 సాహో రే 2018.

జెమిని: **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 స్పెషల్ ప్రోగ్రామ్, 08-30 సినిమా: కిట్టు ఉన్నాడు జాగ్రత్త, **మధ్యాహ్నం:** 11-20 సినిమా: అల్లుడు శీను, 02-25 సినిమా: టెంపర్, **సాయంత్రం:** 05-30 సినిమా: పైసా వసూల్, **రాత్రి:** 08-30 ఫిదా: మీ ఫేవరేట్ స్టార్‌తో.., 09-30 బ్లాక్ బాస్టర్, 10-30 హ్యాపీ హ్యాపీ 2018.

HBO: ఉదయం: 06-14 స్టార్ ట్రెక్, 08-19 బీతోవెన్, 09-57 ది డిక్టేటర్, 11-23 ఐరన్‌మ్యాన్, మధ్యాహ్నం: 01-36 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2, 03-19 మడగాస్కర్: ఎస్కేప్ 2 ఆఫ్రికా, సాయంత్రం: 04-58 ది డార్క్‌నైట్ రైజెస్, **రాత్రి:** 08-00 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్, 10-43 జి.ఐ.జో :రిటాలియేషన్.

స్టార్ మూవీస్: **ఉదయం:** 06-16 పెర్సీ జాక్సన్: సీ ఆఫ్ మాన్‌స్టర్స్, 08-23 ది అడ్వెంచర్స్ ఆఫ్ టిన్‌టిన్, 10-30 జుమాంజి, **మధ్యాహ్నం:** 12-40 జూటోపియా, 02-46 ట్రోల్స్, **సాయంత్రం:** 04-34 ఇండిపెండెన్స్‌డే :రిసర్జెన్స్, **రాత్రి:** 07-06 కుంగ్ ఫూ పాండా 3, 09-00 రోగ్ వన్: ఎ స్టార్ వార్స్ స్టోరీ, 11-48 ఛాపి.

సోనీ పిక్స్: ఉదయం: 06-00 ది గార్డియన్, 07-50 2012, 11-15 ది షాలోస్, మధ్యాహ్నం: 01-00 ది మమ్మీ రిటర్న్స్, 03-51 బిగ్ హీరో 6, సాయంత్రం: 06-03 ది కరాటే కిడ్, రాత్రి: 09-14 లూసి, 11-00 హిట్స్.

స్టార్ గోల్డ్: ఉదయం: 05-30 లిటిల్ కృష్ణ 3: ది వండరస్ ఫీట్స్, 07-30 సింగం రిటర్న్స్, 10-35 సర్దార్‌జీ 2, మధ్యాహ్నం: 01-35 హౌజ్‌ఫుల్ 2, సాయంత్రం: 05-00 సన్ ఆఫ్ సర్దార్, రాత్రి: 07-55 సింగం, 11-00 బజరంగీ బాయ్‌జాన్.

అన్నదాతలో...

రేపు ఉదయం 6.30 గం.లకు

1. రబీ వేరుశనగలో తిక్కా ఆకుమచ్చ తెగులు నివారణ
2. నాణ్యమైన బెల్లం తయారీ-అధిక బెల్లందిగుబడికి సూచనలు
3. పాలీహౌస్‌లో చామంతి సాగుతో లాభాలు పొందుతున్న రైతు దంపతులు

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు.



టొమాటోలో నులిపురుగుల నివారణ: డైకోఫాల్ 2 మి.లీ. నీటికి కలిపి మొక్కలపై పిచికారి చేసుకోవాలి. నేల ద్వారా వ్యాపించే వ్యాధి కారకాలను నియంత్రించేందుకు.. నేలను ఒక నెల ముందు 37 శాతం ఫార్మాల్డిహైడ్‌తో సూక్ష్మజీవి రహితం (స్టెరిలైజేషన్) చేయాలి. మొజాయిక్ వైరస్ బారిన పడిన మొక్కలను వెంటనే పీకి కాల్చి వేయాలి.

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

వరినారు పెంపకంలో జాగ్రత్తలు

యాసంగి వరినారు పెంపకంలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులను కంపసాగర్ కేవీకే శాస్త్రవేత్త శంకర్ సూచించారు. యాసంగిలో నారుమడికి ప్రత్యేక శ్రద్ధ అవసరం. నారుమడిని 10-12 రోజుల వ్యవధిలో మూడు దఫాలుగా దమ్ముచేసి చదును చేసుకోవాలి. రెండు గుంటల నారుమడికి 2 క్వింటాళ్ల కోళ్ళ ఎరువు లేదా వర్మి కంపోస్ట్ వేసి కలియదున్నాలి. దీనివల్ల చలి వాతావరణంలో కూడా నారు ఎదుగుదల బాగా ఉంటుంది.



విత్తనశుద్ధి: కిలో విత్తనానికి 3 గ్రా. కార్బండాజిమ్ కలిపి విత్తనశుద్ధి చేయాలి. తడి విత్తనానికి దంప నారుమడి అయితే లీటర్ నీటికి 1 గ్రా. కార్బండజిమ్ కలిపిన ద్రావణంలో విత్తనాలను 24 గంటలు నానబెట్టి ఒక రోజు మండె కట్టుకోవాలి. ఖరీఫ్‌లో పండించిన విత్తనాలను వెంటనే యాసంగిలో సాగు చేసే పక్షంలో, నిద్రావస్థను గమనించి విత్తుకోవాలి. నిద్రావస్థను తొలగించేందుకు లీటర్ నీటికి 6.6 మి.లీ. గాఢ నత్రికామ్లం కలిపిన ద్రావణంలో విత్తనాలను నానబెట్టాలి.

ఎరువుల యాజమాన్యం: రెండు గుంటల నారుమడికి 2 కిలోల నత్రజని చొప్పున.. కిలో విత్తనం చల్లే ముందు, మరో కిలో విత్తిన 12-14 రోజులకు వేయాలి. 2 కిలోల భాస్వరం, కిలో పొటాష్‌నిచ్చే ఎరువులు దమ్ములోనే వేయాలి.

రాత్రి వేళ్లలో ఉష్ణోగ్రతలు చాలా తక్కువగా ఉన్నప్పుడు.. నార్లు ఎర్రబడుతుంటాయి. దీనిని అధిగమించేందుకు వరి నారు మళ్ల పక్కన కర్రలు పాతి, పాలిథీన్ షీట్ లేదా ప్లాస్టిక్ సంచులతో కుట్టిన పట్టాలను రాత్రి వేళ కప్పి, ఉదయాన్నే తీసేయాలి. చలి ఎక్కువగా ఉన్నప్పుడు నారుమడిలో రాత్రి వేళ నీరు నిండుగా ఉంచి, తెల్లవారుజామున తీసేసి కొత్త నీరు పెట్టాలి. యాసంగిలో కాండంతొలుచు పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటుంది. కాబట్టి నారుదశ నుండి సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. నారు తీయడానికి వారం రోజుల ముందు రెండు గుంటల నారుమడికి (200 చ.మీ.) కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు 800 గ్రాములు వేయాలి. ఈ చర్యల ద్వారా నారు చలి వాతావరణాన్ని తట్టుకొని, ఆరోగ్యంగా పెరిగి 25-30 రోజులలో, 3 ఆకులతో నాటు వేసే దశకు వస్తుంది. రబీలో జింక్ లోప లక్షణాలు కన్పిస్తే.. నివారణకు జింక్‌సల్ఫేట్ 2 గ్రా., లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి.

– న్యూస్‌టుడే, త్రిపురారం

వ్యవసాయ పరిజ్ఞానం- క్విజ్

1. కింది పోషక ధాతువుల్లో పంట మొక్కలు, పండ్ల వృక్షాలకు తప్పనిసరిగా వాడాల్సిన అవసరం లేని సూక్ష్మపోషకం?
ఎ) మాంగనీసు బి) బోరాన్
సి) సోడియం డి) సున్నం

2. ఖనిజాలు అనేవి ముఖ్యంగా?
ఎ) పంటల సాగుకు అవసరమైనవి
బి) పునరుత్పత్తి చేయలేనివి
సి) పరిశ్రమాభివృద్ధికి డి) ఏదీకాదు

3. భారతదేశంలో అత్యల్ప వర్షపాతం ఉన్న ప్రాంతం?
ఎ) దక్కను పీఠభూమి బి) జైసల్మేర్
సి) అనంతపురం డి) జోధ్‌పూర్

4) పొగమల్లె బెడద లేకుండా చేసేందుకు శాశ్వత నివారణ చర్య ఏది?
ఎ) వేసవి లోతు దుక్కులు చేసి 2, 3 సంవత్సరాలు పంటమార్పిడి చేయాలి
బి) లోతుదుక్కులు చేసి వంగ టొమాటోతో పంట మార్పిడి చేయాలి
సి) లోతు దుక్కులు చేయాలి
డి) పంట విరామం పాటించాలి

5. సూక్ష్మజీవులను ఉపయోగించి కాలుష్య కారకాలను నిర్మూలించే విధానాన్ని ఏమంటారు?
ఎ) బయో అక్యుమలేషన్ బి) బయోలాజికల్ కంట్రోల్ సి) బయోరెమిటేషన్
డి) బయోమ్యాగ్నిఫికేషన్

6. తెలంగాణ ప్రాంతంలో ఎక్సాలి పంటగా చెరకు నాటేందుకు అనువైన సమయం?
ఎ) ఆగస్టు నుండి సెప్టెంబరు బి) డిసెంబరు నుండి జనవరి సి) జనవరి నుండి మార్చి
డి) జూన్ మొదటి వారం నుండి జులై ఆఖరు

7. నువ్వు పంటకు అనువైన సమయం ఏది?
ఎ) వర్షాకాలం బి) మాఘీ పంటకాలం
సి) చలికాలం డి) వేసవికాలం

8. కర్బూజ సాగుకు నేల ఉదజని సూచిక ఎంతుండాలి?
ఎ) 5.5 కంటే తక్కువ బి) 6.0 నుండి 7.0 వరకు మిక్కిలి అనుకూలం సి) 8.5 కంటే ఎక్కువ
డి) 4.0 నుండి 5.0 వరకు మిక్కిలి అనుకూలం

9. అగాకర జాతి మొక్కల ప్రత్యుత్పత్తి ఎలా?
ఎ) విత్తనం ద్వారా బి) 5 కణుపులున్న కొమ్మల ద్వారా సి) దుంపల ద్వారా
డి) వీలును బట్టి అన్ని విధానాలలో

సమాధానాలు

1) సి 2) బి 3) బి 4) ఎ 5) సి
6) బి 7) డి 8) బి 9) డి

కూర్పు: గొంటుముక్కల రామయ్య

పదో తరగతి ఫలితాల్లో మొదటి స్థానంలో నిలవాలి

ప్రేరణ కార్యక్రమంలో ఎంపీ కవిత

కంఠేశ్వర్, న్యూస్‌టుడే: పదో తరగతిలో ఉత్తీర్ణత శాతం పెంచే ప్రక్రియలో ప్రధానోపాధ్యాయులదే కీలక పాత్ర అని, గత సంవత్సరం కంటే ఎక్కువ శాతం ఉత్తీర్ణతను సాధించి రాష్ట్రంలోనే మొదటిస్థానంలో నిలవాలని ఎంపీ కల్వకుంట్ల కవిత అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని న్యూ అంబేడ్కర్ భవనంలో నిర్వహించిన ప్రేరణ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రధానోపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ కవిత హాజరై మాట్లాడుతూ.. పదో తరగతిలో ఫలితాలు గత సంవత్సరం కంటే ఉత్తమంగా రావాలన్నారు. విద్యార్థులకు అదనపు తరగతులను నిర్వహించి వారికి ఫలహారం అందించాలనే ఉద్దేశంతో ప్రేరణ కార్యాక్రామానికి శ్రీకారం చుట్టామన్నారు. దీనిలో భాగంగా రూ. 26 లక్షలు పాలనాధికారి కేటాయించారని, 10లక్షల చెక్కును విద్యాశాఖాధికారి నాంపల్లి రాజేశ్‌కు అందించారని అందుకు పాలానాధికారి రవీందర్‌రెడ్డిని అభినందించారు. అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో పోటీతత్వం పెరిగిందని, ప్రభుత్వమే అన్ని చేయడం సాధ్యం కాదన్నారు. సమాజ మనుగడకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలన్నారు. ఇంఛార్జి పాలనాధికారి రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ..జిల్లాలోని 755 ఉన్నత పాఠశాలల్లో 11వేల523 మంది విద్యార్థుల అదనపు తరగతులను 26 లక్షల రూపాయలను కలెక్టర్ నిధుల నుంచి కేటాయించామన్నారు. కేటాయించిన నిధులు ప్రధానోపాధ్యాయునికి అందిస్తామని స్థానికంగా స్థానికంగా లభ్యమయ్యే అల్పాహారాన్ని విద్యార్థులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ ఆకుల సుజాత, డీఈఓ


విద్యార్థికి అల్పాహారం తినిపిస్తున్న ఎంపీ కవిత

నాంపల్లి రాజేశ్, రెడ్‌క్యాబ్ ఛైర్మన్ ఎంఎ అలీం, తదితరులు పాల్గొన్నారు.

అన్ని పాఠశాలల్లో అల్పాహారం అందజేస్తాం

మనోహరాబాద్(జక్రాన్‌పల్లి), న్యూస్‌టుడే: దశలవారీగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారం అందించే ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీ కవిత తెలిపారు. శనివారం జక్రాన్‌పల్లి మండలం మనోహరాబాద్ గ్రామంలోని ఉచ్చతర ప్రాథమిక పాఠశాలలో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో హెల్పింగ్ హార్ట్స్ సంస్థ ఏర్పాటు చేసిన అన్నపూర్ణ అల్పాహార సేవా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బాజిరెడ్డి, ఇన్‌ఛార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డితో కలిసి ఎంపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. సత్యసాయి సేవా సమితి, జిల్లా రెవెన్యూ యంత్రాంగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని హెల్పింగ్ హార్ట్స్ సంస్థ నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఎన్ని ఆటంకాలు ఎదురైనా నిర్దేశించుకున్న లక్ష్యం పూర్తిచేయాలన్నారు. మూడు నెలలుగా భూప్రక్షాళనలో రెవెన్యూ యంత్రాంగం చురుగ్గా పనిచేస్తున్నారని కితాబిచ్చారు. జిల్లా కలెక్టర్ రవీందర్‌రెడ్డి రెవెన్యూశాఖ నుంచి రావడంతో జిల్లాలో ప్రక్షాళన కార్యక్రమం వేగంగా జరగుతోందన్నారు. జిల్లా ఆసుపత్రి అభివృద్ధికి రూ. 150 కోట్ల నిధులు కేటాయించామని, 60 శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే జరుగుతున్నాయని పేర్కొన్నారు. జక్రాన్‌పల్లి మండల రైతాంగం ఎదురుచూస్తున్న గుత్ప అదనపు ఎత్తిపోతల పథకానికి కొంత ఇబ్బంది కలిగినా, పనులను పునఃప్రారంభించి ఎత్తిపోతల ద్వారానే సాగునీటిని అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని 257 జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల్లో 11,500 మంది పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సేవా కార్యక్రమానికి తన వంతు సహకారం ఉంటుందని ఎమ్మెల్యే బాజిరెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా సంస్థల ప్రతినిధులు శ్రీకాంత్, రమణారెడ్డి, ఎంపీపీ పెద్దరాజన్న, జడ్పీటీసీ సభ్యురాలు తనూజరెడ్డి, సర్పంచి తిరుపతి రెడ్డి, డీఈవో నాంపల్లి రాజేశ్, ఆర్మూర్ ఆర్డీవో శ్రీనివాస్, డీసీఎంఎస్ ఛైర్మన్ ముజీబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

జాగృతి కబడ్డీ పోటీల విజేతలు ముప్కాల్ జట్టు

కంఠేశ్వర్, న్యూస్‌టుడే: నగరంలోని డీఎస్‌ఏ మైదానంలో గత మూడు రోజుల పార్లమెంటు స్థాయి కబడ్డీ పోటీలు జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించారు. శనివారం ఫైనల్స్‌లో ముప్కాల్, నిజామాబాద్ జట్టు తలపడగా ముప్కాల్ విజయం సాధించింది. పోటా పోటీగా జరిగిన ఈ మ్యాచ్‌లో నిజామాబాద్ జట్టుపై 5 పాయింట్ల తేడాతో ముప్కాల్ జట్టు విజయం సాధించింది. అంతకు ముందు పోటీలను ఎంపీ కవిత సందర్శించి క్రీడాకారులను అభినందించారు. అనంతరం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో గెలుపొందిన క్రీడాకారులకు రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ చేతులు మీదుగా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఆకుల సుజాత, జాగృతి జిల్లా కన్వీనర్ అవంతిరావు, రాష్ట్ర కార్యదర్శి నరాల రత్నాకర్, లక్ష్మీనారయణ తదితరులు పాల్గొన్నారు.



విజేతగా నిలిచిన ముప్కాల్ జట్టుకు కప్పును అందిస్తున్న ఎమ్మెల్యే

దళితులకు 1035 ఎకరాల భూముల కొనుగోలు

జిల్లా సంయుక్త కలెక్టర్ సత్తయ్య

నాగిరెడ్డిపేట, న్యూస్‌టుడే: తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి వరకు నిరుపేద దళితుల కోసం 1035 ఎకరాల భూములను రూ. 48 కోట్లు ఖర్చుతో కొనుగోలు చేసి అందజేసినట్లు జిల్లా సంయుక్త కలెక్టర్ సత్తయ్య అన్నారు. మండలంలోని మాల్తుమ్మెద గ్రామ శివారులో దళితుల కోసం భూములను శనివారం పరిశీలించారు. సంబంధిత రైతులతో మాట్లాడారు. ప్రభుత్వం నుంచి ఎకరానికి రూ4. 80 లక్షలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు మాత్రం ఎకరానికి రూ. 5. 50లక్షలు చెల్లించాలని కోరారు. అనంతరం జేసీ విలేకరులతో మాట్లాడారు. నిరుపేద దళితులకు 1035 ఎకరాలు భూములు అందజేయగా అందులో 754 ఎకరాల్లో పంటల సాగుకు రూ. 1. 39 కోట్లను ఖర్చు చేసి లబ్ధిదారులకు అందించడం జరిగిందన్నారు. మరో 800 ఎకరాలలో 136 బోరుబావుల తవ్వకాలకు నిధులు మంజూరవుతున్నాయన్నారు. అనంతరం మండల ఐకేపీ కార్యాలయంలో కొనసాగుతున్న భూదస్త్రాల ప్రక్షాళన మ్యానువల్ రికార్డుల నమోదును పరిశీలించారు. వన్‌బీ నమోదును తనిఖీ చేశారు. కార్యక్రమంలో జిల్లా బీసీ కార్పొరేషన్ అధికారి దేవిదాసు, భూగర్భజలాల శాఖ జిల్లా శ్రీనివాస్‌గౌడ్, జడ్పీటీసీ సభ్యుడు నారాయణ, ఎంపీపీ ఊషమ్మ, వైస్ ఎంపీపీ మధుకర్, సర్పంచి పద్మ, ఎంపీటీసీ సభ్యురాలు నాగమణి, ఆర్డీవో దేవేందర్‌రెడ్డి, తహసీల్దారు మంత్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.


మాల్తుమ్మెద శివారులో రైతులతో మాట్లాడుతున్న జేసీ సత్తయ్య

యువమోర్చా నాయకులదే కీలక పాత్ర

ఇందూరు సిటీ, న్యూస్‌టుడే: రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో భాజపాకు అధికారం సాధించి పెట్టడంలో యువమోర్చా నాయకుల పాత్ర కీలకం కానుందని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భరత్‌గౌడ్ అన్నారు. శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో బీజేవైఎం జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. మోర్చా జిల్లా అధ్యక్షుడు నాల్యం రాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి భరత్‌గౌడ్‌తో పాటు పార్టీ జిల్లా అధ్యక్షుడు పల్లె గంగారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భరత్‌గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాల వల్ల ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ప్రారంభమైందన్నారు. ఈ సమావేశంలో మోర్చా నాయకులు రాజేశ్, దొంతుల రవి, ప్రవీణ్ రెడ్డి, రమేశ్‌జి, శివప్రసాద్, వేణు, రోషన్ బోరా, చినకారి నరేశ్, శ్రీను, శ్రీకాంత్, సుమన్, సంతోష్‌గౌడ్, భాస్కర్, దేవేందర్, సురేశ్, ఆమందు విజయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.


భరత్‌గౌడ్‌ను సన్మానిస్తున్న మోర్చా నాయకులు, చిత్రంలో పల్లె గంగారెడ్డి

ఫసల్ బీమా గడువు పెంచాలి

శివాజీనగర్, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి ఫసల్ బీమా గడువును జనవరి 31వరకు పెంచాలని అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు కోరారు. బీమా గడువును పెంచాలని కోరుతూ శనివారం డీఆర్‌వో కార్యాలయంలో ఏవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. ఫసల్ బీమా గురించి అవగాహన లేకపోవడంతో చాలా మంది రైతులు బీమా చేసుకోలేదన్నారు. రబీ పంటలు కూడా ఇప్పుడే మొదలవుతున్నా బ్యాంకర్లు రైతులకు తగినంత రుణాలు అందించడంలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు సల్లా గంగాధర్, భూమయ్య, పాపయ్య, నర్సయ్య, నాగయ్య, గోపాల్, మల్లయ్య, అబ్బయ్య, సాయిలు, సిర్ప నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి

డిగ్రీ కళాశాల ఏర్పాటుకు వినతి

గాంధారి: మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ విద్యార్థి నాయకులు శనివారం తహసీల్దారు లక్ష్మణ్‌కు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ విద్యార్థి పరిషత్ ప్రధాన కార్యదర్శి నితిన్ మాట్లాడుతూ...స్థానికంగా డిగ్రీ కళాశాల లేకపోవడంతో విద్యార్థులకు ఆర్థిక భారమవుతుందన్నారు. అధికారులు స్పందించి కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు.

ఘనంగా సిందూర పూజలు

ఉప్పల్‌వాయి(రామారెడ్డి), న్యూస్‌టుడే: ఉప్పల్‌వాయి గ్రామంలో కొలువైన ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం సిందూర పూజలు ఘనంగా నిర్వహించారు. భక్తులు స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం భక్తులతో కిటకిటలాడింది. పండితుడు అర్చనలు, ప్రత్యేక పూజలను నిర్వహించారు.

పర్యావరణం కోసం పరితపిస్తూ..

✪ మొక్కల సంరక్షణలో విద్యార్థులు ✪ ఆదర్శంగా సజ్జన్‌పల్లి ప్రాథమికోన్నత పాఠశాల

లింగంపేట, న్యూస్‌టుడే: హరితహారంలో నాటిన మొక్కల సంరక్షణను ఎవరూ పట్టించుకోకపోవడంతో చాలా చోట్ల అవి ఎండిపోయి, కొన్ని చోట్ల పెరగకపోవడం, కొన్ని చోట్ల పశువుల మేతకు ఉపయోగపడుతున్నాయి. లింగంపేట మండలంలోని సజ్జన్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పర్యావరణం కోసం నిరంతరం పరితపిస్తూ నాటిన ప్రతీ మొక్క ఎండకుండా వాటిని కంటికి రెప్పలాగా కాపాడి వృక్షాలుగా తయారుచేసుకొని పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టించుకున్నారు. పాఠశాలలో 200 పైబడి మొక్కలను నాటి వాటి సంరక్షణ చేపట్టడమే గాకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్య, సాంస్కృతిక కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ ఇతర పాఠశాలలకు ఆదర్శంగా నిలుస్తున్నారు.



సజ్జన్‌పల్లిలోని ప్రాథమికోన్నత పాఠశాల సముదాయం

మొక్కల సంరక్షణ ఇలా..

పాఠశాలలో మొత్తం 193 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఆవరణలో మొదటి, రెండో విడత హరితహారంలో భాగంగా 200పైబడి మొక్కలను నాటారు. ఈ మొక్కలను కాపాడానికి విద్యార్థులకు పర్యవరణంపై అవగాహన కల్పించారు. మొక్కలతోనే మానవ మనుగడ ఉందని వాటిని కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని విద్యార్థులకు వివరించారు. దాంతో విద్యార్థులను హరితదళంగా ఏర్పాటు చేసి మొక్కల సంరక్షణ చేపట్టే విధంగా కృషిచేశారు. ఒక్కొక్క విద్యార్థికి మూడు మొక్కల సంరక్షణను అప్పగించారు. అలా ప్రతీ విద్యార్థి వారి మొక్కలనే కాపాడుకుంటూ వారిలో వారే పోటీతత్వాన్ని అలవర్చుకున్నారు. ఆదివారం, పండగ సెలవుల్లో సైతం మొక్కల సంరక్షణ చేపట్టడంతో ఆ మొక్కలు నేడు వృక్షాలుగా తయారు కావడంతో పాఠశాలలో ప్రశాంత వాతావరణం నెలకొంది.



పాఠశాలలో యోగా చేస్తున్న విద్యార్థులు

ఉపాధ్యాయుల కృషి..

పాఠశాలను అభివృద్ధిలోకి తీసుకువచ్చేందుకు ఈ పాఠశాలలో విధులు నిర్వహించే ఉపాధ్యాయులు నిరంతరం శ్రమిస్తున్నారు. ప్రయివేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యను అందిస్తామని విద్యార్థుల తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. అందులోనే భాగంగా పాఠశాలకు రాని విద్యార్థుల ఇంటి వద్దకు వెళ్లి విద్యార్థి పాఠశాలకు ఎందుకు రాలేదో తెలుసుకుంటారు. వేసవి సెలవుల్లో మొక్కలను కాపాడుకోవడం కోసం ఉపాధ్యాయులు అందరూ కలిసి తలో కొంత సొమ్మును పోగు చేసి నెలకు రూ 4500లను వెచ్చించి గ్రామంలో ఒకరిని కూలీగా పెట్టి మొక్కలకు నీళ్లను, సంరక్షణ చేపట్టారు.

సాంస్కృతిక ప్రదర్శనలు:

పాఠశాలలో ముఖ్యంగా దామోదర్ అనే ఉపాధ్యాయుడు విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థులకు యోగా నేర్పించడం తదితర కార్యక్రమాలను నిర్వహిస్తుంటారు. మహనీయుల జయంతి, వర్ధంతిల సందర్భంగా పాఠశాలల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించి ఆ మహనీయుల జీవిత చరిత్రపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తారు. విద్యార్థులకు ఇతరులకు సహాయం చేసే ధోరణిని అలవాటు చేయడం కోసం సైనికఫండ్ విరాళాలను సేకరించే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలో అత్యధికంగా ఈ పాఠశాల నుంచి విరాళాలాలను సేకరించి పలువురి చేత ప్రశంసలు పొందారు.

ఉపాధ్యాయుల సహకారంతోనే గుర్తింపు..



ప్రధానోపాధ్యాయుడు, పండరి,

పాఠశాలలో విధులు నిర్వహించే ఉపాధ్యాయుల సహకారంతో మా పాఠశాలకు హరితహారంలో మండలంలో గుర్తింపు వచ్చింది. అందులో భాగంగా నాటిన మొక్కలు వృక్షాలుగా తయారుకావడంతో పాఠశాలలో ప్రశాంత వాతావరణం ఉంటోంది.



గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న సర్పంచి పండరి

పంచాయతీ భవనానికి భూమి పూజ

లింగంపేట, న్యూస్‌టుడే: మండలంలోని భవానిపేట గ్రామంలో నూతన పంచాయతీ భవన నిర్మాణానికి శనివారం సర్పంచి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామంలో పాత పంచాయతీ భవనం శిథిలావస్థలో ఉండటంతో ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి నూతన భవనానికి రూ.13 లక్షల నిధులు మంజూరు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగా కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించామన్నారు. ఇందులో ఉపసర్పంచి సత్యనారాయణ, తెరాస నాయకులు సంజీవులు, లక్ష్మీనారాయణ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు

లింగంపేట, న్యూస్‌టుడే: మండలంలోని సజ్జన్‌పల్లి ప్రాథమికోన్నత పాఠశాల్లో శనివారం నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు పండరి మాట్లాడుతూ.. కొత్త సంవత్సరంలో నూతన ప్రణాళికలతో ముందుకెళ్లాలన్నారు. చదువులో ప్రతిభ చూపాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో ఉపాధ్యాయులు దామోందర్, ప్రవీణ్, పద్మ, మీనా, స్వాతి, సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శ

ఎల్లారెడ్డి, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో లియకత్, మెట్రోయూసుఫ్, శంకరయ్య బాధిత కుటుంబాల సభ్యులను కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి నల్లమడుగు సురేందర్ శనివారం పరామర్శించారు. సీనియర్ నాయకులు లియకత్ తమ్ముడు గుండెపోటుతో మృతిచెందగా, వార్డు సభ్యులు మెట్రో యూసుఫ్ తల్లి అనారోగ్యంతో మృతిచెందారు. ఆయనతో పాటు కాంగ్రెస్ నాయకులు సత్యం, ఇమ్రాన్, ముజ్జు తదితరులు ఉన్నారు.

బీటీ రోడ్డు పరిశీలన

ఉప్పల్‌వాయి(రామారెడ్డి), న్యూస్‌టుడే: రామారెడ్డి మండలంలోని ఉప్పల్‌వాయి గ్రామంలో క్వాలిటీ కంట్రోల్ ఎస్ఈ చందూలాల్ బీటీ రోడ్డును పరిశీలించారు. శనివారం ఉప్పల్‌వాయి, పోసానిపేట్ గ్రామాల్లో నూతనంగా నిర్మిస్తున్న బీటీ రోడ్డు, నాణ్యతను పరిశీలించారు. రోడ్డు నిర్మాణంలో నిబంధనల మేరకు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోల్ ఈఈ రమేష్, డీఈ శ్రీనివాస్, ఆర్ అండ్‌బీ డీఈ మోహన్, ఏఈ దేవేందర్, శ్రీలా, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తెరాస నాయుకులు

అభివృద్ధిని అడ్డుకోవడానికి కుట్రలు

నాగిరెడ్డిపేట, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే చేపడుతున్న అభివృద్ధి చూసి తట్టుకోలేక కాంగ్రెస్ నాయకులు కుట్రలు చేస్తూ రోడ్డు నిర్మాణ పనులు అడ్డుకోవాలని చూస్తున్నారని తెరాస మండలాధ్యక్షుడు రాంచంద్రారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలం నుంచి పాపన్నపేట వరకు రహదారితో పాటు, వంతెన నిర్మాణానికి రూ.40కోట్లు మంజూరు చేయించిన పనులను అడ్డుకోవడానికి మండల రైతు నాయకుడు నర్సింహారెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. తాండూర్ గ్రామంలో ఎమ్మెల్యే నాలుగు సార్లు రైతులు, గ్రామస్థులతో కలిసి గ్రామసభ పెట్టించి అంగీకారం తీసుకున్నారన్నారు. పనులు ప్రారంభించి 3 నెలలు అవుతుండగా ఇప్పుడు కొందరు రైతులతో కలిసి ఉద్దేశపూర్వంగా వారు కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. నూతనంగా వేస్తున్న రోడ్డు చెరువు శిఖం, అసైన్డ్ భూముల్లో ఉందన్నారు. సమావేశంలో జడ్పీటీసీ సభ్యుడు నారాయణ, తెరాస నాయకులు మధుకర్, భీంరెడ్డి, రాంరెడ్డి, గంగారెడ్డి, శివకుమార్, సాయిలు, కిష్టయ్య, కిరణ్, గోపాల్, సుధాకర్ పాల్గొన్నారు.

పింఛన్‌దారుల ధర్నా

రామారెడ్డి, న్యూస్‌టుడే: పింఛన్ల కోసం తహసీల్దారు కార్యాలయం ఎదుట వృద్ధులు, మహిళలు ధర్నా నిర్వహించారు. శనివారం రెడ్డిపేట్ గ్రామానికి చెందిన లబ్ధిదారులు మాట్లాడుతూ..గత మూడు నెలల నుంచి పింఛన్లు ఇవ్వడం లేదన్నారు. నిత్యం తపాలా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నామని పేర్కొన్నారు. వరుసగా మూడు నెలలపాటు పింఛన్ తీసుకోకపోతే రద్దవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఉప తహసీల్దారు ప్రవీణ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ప్రతినెల పింఛన్లు అందేలా చూస్తామని చెప్పడంతో ఆందోళనను విరమించారు.

వేలిముద్ర పింఛన్లపై విచారణ

లింగంపేట, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని వేలిముద్రలపై పంపిణీ చేసిన ఆసరా పింఛన్లను శనివారం డీపీఎం విలాస్‌రావు విచారణ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో నడవలేక, ఆరోగ్యం బాగోలేని వారికి పంచాయతీ కార్యదర్శి వారి ఇంటికి వెళ్లి వేలిముద్రల ద్వారా పింఛన్లను అందజేశారు. ఆ వేలి ముద్రల లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పింఛన్ పాసు పుస్తకాలను పరిశీలించారు. ఆయన వెంట కార్యదర్శి రమేష్, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న లబ్ధిదారులు



గోడ ప్రతులను ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

శిక్షణ తరగతుల గోడప్రతుల ఆవిష్కరణ

ఎల్లారెడ్డి, న్యూస్‌టుడే: ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జనవరి 7న నాగార్జున సాగర్‌లో నిర్వహించే రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు కోరారు. శనివారం ఎల్లారెడ్డిలోని తెలంగాణ తల్లి ప్రాంగణంలో గోడప్రతులను ఆవిష్కరించారు. ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. శిక్షణ తరగతులకు ఎమ్మార్పీఎస్ నాయకులు అధిక సంఖ్యలో తరలిరావాలని వారు కోరారు.



ఉప్పల్‌వాయిలో రోడ్డును పరిశీలిస్తున్న ఎస్ఈ చందూలాల్

ఎల్లారెడ్డి

పశువులకు గాలికుంటు టీకాలు

పోసానిపేట్(రామారెడ్డి), న్యూస్‌టుడే: రామారెడ్డి మండలం పోసానిపేట్ గ్రామంలో పశువులకు గాలికుంటు టీకాలను పశువైద్యాధికారి రాజు వేశారు. శనివారం గ్రామంలో 470 గేదెలు, 10 ఆవులకు టీకాలను వేసినట్లు తెలిపారు. వాతావరణం పరిస్థితుల్లో వస్తున్న మార్పులకు గేదెలు జబ్బు పడుతున్నాయన్నారు. ఇందులో సర్పంచి రాజవ్వ, ఉప సర్పంచి రవి, వీఎల్‌వో రమేష్, గంగరాజు, రాములు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందనలు

పేట్‌సంగెం(గాంధారి), న్యూస్‌టుడే: మండలంలోని పేట్ సంగెం గ్రామానికి చెందిన వాలీబాల్ క్రీడాకారులను పలువురు అభినందించారు. శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ మాట్లాడుతూ... పేట్‌సంగెం పంచాయతీ పరిధిలోని తండాలకు చెందిన ఎం.మౌనిక, బీ.మౌనికలు పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో జరిగిన జూనియర్ జాతీయ స్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొన్నారన్నారు. అదే విధంగా గ్రామానికి చెందిన ప్రసాద్, బుక్యాలు చెన్నైలో జరిగిన సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్ పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు.

సమష్టి కృషితోనే గిట్టుబాటు ధర

జిల్లా సంయుక్త పాలనాధికారి సత్తయ్య

కల్వరాల్(సదాశివనగర్), న్యూస్‌టుడే: రైతులు సమష్టిగా ఉండి ఒక రకమైన పంటలు పండించినప్పుడే గిట్టుబాటు ధర పొందే వీలు ఉంటుందని జిల్లా సంయుక్త పాలనాధికారి సత్తయ్య అన్నారు. సదాశివనగర్ మండలం కల్వరాల్‌లో శనివారం ధరణి సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి మాట్లాడారు. పంటల మార్పిడి విధానం అవలంబించాలన్నారు. రైతులు సంఘటితంగా ఉంటే దళారీ వ్యవస్థను రూపుమాపవచ్చన్నారు. ఐదు గ్రామాల రైతులు మాస్ ఆధ్వర్యంలో సంఘాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. సేంద్రియ విధానంలో పంటలు పండించే విధానం నేర్చుకోవాలన్నారు. తక్కువ ఖర్చుతో వర్మీ కంపోస్టు తయారు చేసుకోవాలన్నారు. ఆధునిక పద్ధతులు పాటించి పంట దిగుబడులు పొందాలని సూచించారు. యాంత్రీకరణను రైతులు అలవాటు చేసుకుంటే కూలీల కొరతను అధిగమించవచ్చన్నారు. గ్రామస్థాయిలో విత్తనోత్పత్తి చేసుకుంటే గిట్టుబాటు ధర పొందే వీలు ఉంటుందన్నారు. ప్రభుత్వం విత్తనోత్పత్తి చేసే రైతులకు ఉచితంగా వంగడాలు ఇస్తుందన్నారు. రైతులకు రూ.7 లక్షల యాంత్రీకరణ పరికరాలు అందజేశారు. సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి నాగేంద్రయ్య, సర్పంచి సరోజన, జడ్పీటీసీ సభ్యుడు రాజేశ్వర్‌రావు, వైస్‌ఎంపీపీ రూపేందర్‌రెడ్డి, మండల రైతు కన్వీనర్ శంకర్‌నాయక్, తహసీల్దారు అమీన్‌సింగ్, సర్పంచులు మోహన్‌రావు, ఎర్రవాటి లింగారెడ్డి, ధరణి రైతు సేవా కేంద్రం అధ్యక్షుడు దేవేందర్, మాస్ ప్రతినిధులు రాందాస్, వినోద, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జేసీ సత్తయ్య

పనులు త్వరితగతిన చేయాలి

బూర్గుల్(గాంధారి), న్యూస్‌టుడే: మరుగుదొడ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో సాయాగౌడ్ అన్నారు. శనివారం మండలంలోని బూర్గుల్ గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. గ్రామంలో అందరూ మరుగుదొడ్లను నిర్మించుకోవాలన్నారు. పరిసరాల పరిశుభ్రతకు మరుగుదొడ్ల తప్పనిసరిగా నిర్మించాలన్నారు. వంద శాతం నిర్మాణాలు పూర్తి చేసి గ్రామాన్ని ఆదర్శంగా మార్చాలని సూచించారు. ఆయన వెంట సర్పంచి రవీందర్, రాజలింగం తదితరులు ఉన్నారు.


సీసీ రోడ్ల నిర్మాణం కోసం పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

ఉన్నత స్థాయికి ఎదగాలి

ఉప్పల్‌వాయి(రామారెడ్డి), న్యూస్‌టుడే: విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రిన్సిపల్ పూర్ణచందర్‌రావు అన్నారు. శనివారం గురుకుల పాఠశాలలో ఇంటర్న్‌షిప్ విద్యార్థి గాంధీకి ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడారు. సెక్రటరీ ఆదేశాల మేరకు ఒక నెల పాటు పాఠశాలలోని పరిస్థితులపై అవగాహన కోసం ఇంటర్న్‌షిప్ విద్యార్థి గాంధీ విచ్చేశారన్నారు. ప్రతి ఒక్కరూ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని గాంధీ విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్, శ్రీకాంత్, గంగారాం, మేహాజీ తదితరులు పాల్గొన్నారు.

పంట కాలువల్లో పూడికతీత

ఎల్లారెడ్డి, న్యూస్‌టుడే: మండలంలో రబీలో పంటలకు సాగునీరు అందించేందుకు కాలువల్లో పూడికతీత, పిచ్చిమొక్కలు తొలగింపు తదితర పనులను ఉపాధి హామీ కూలీలు చేపట్టారు. 'కాలువలు ఉన్నా కన్నీరే' అనే శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. శనివారం పోచారం ప్రధాన కాలువతో పాటు, పంట కాల్వలను సైతం బాగు చేస్తున్నారు. పూడిక తీత, పిచ్చి పొదల తొలగింపు, షెట్ల మరమ్మతులు తదితర వాటిని చేస్తున్నారు. రబీలో రైతులకు ఇబ్బందులు లేకుండా సాగునీరు అందించేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.


పంట కాలువల్లో పూడిక పనులు చేస్తున్న ఉపాధి కూలీలు

కొనుగోలు కేంద్రం గడువు పెంచాలి

తాడ్వాయి, న్యూస్‌టుడే: మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల గడువు ఈ నెల 31తో ముగుస్తున్నందున రైతుల అవసరాలను గుర్తించి మరో నెల రోజులపాటు కేంద్రాలకు గడువు పెంచాలని మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్యాంరావు కోరారు. ఈ మేరకు శనివారం జిల్లా పాలనాధికారి సత్యనారాయణను కలిసి వినతి పత్రం అందజేశారు. ఇప్పటికి పంట పొలాల్లోనే ఉన్నాయన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించడానికి రైతులకు కొంత సమయం అవసరమని పేర్కొన్నారు. ఇందులో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, తెరాస మండలాధ్యక్షుడు పుల్లం సాయిరెడ్డి, కన్నుల్ పాల కేంద్రం అధ్యక్షుడు కిష్టారెడ్డి తదితరులు ఉన్నారు.

గోడప్రతుల ఆవిష్కరణ

రామారెడ్డి, న్యూస్‌టుడే: అయుత ధర్మ దీక్ష గోడప్రతులను ఎంఈవో యూసెఫ్ ఆవిష్కరించారు. శనివారం మండల విద్యా వనరుల కేంద్రంలో సీపీఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మీరాజం మాట్లాడుతూ... కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జనవరి 7న గజ్వేల్‌లో నిర్వహించే అయుత ధర్మ దీక్ష సభకు ఉపాధ్యాయులు హాజరు కావాలని కోరారు. ఇందులో జిల్లా అధ్యక్షుడు మనోహర్‌రావు, నరేందర్, గణేశ్, ఖాసీం, దుర్గాప్రసాద్, మోహన్, బాల్‌నర్సు, అనిల్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అయుత ధర్మ దీక్ష గోడప్రతుల ఆవిష్కరణ

లింగంపేట: మండల విద్య వనరుల కేంద్రం వద్ద శనివారం అయుత ధర్మ దీక్ష గోడ ప్రతులను ఎంఈవో రామస్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాల్‌సింగ్, తపస్ సంఘం మండలాధ్యక్షుడు సంతోష్‌లు మాట్లాడుతూ... వచ్చేనెల 7న గజ్వేల్‌లో సీపీఎస్ ఉద్యోగులు తలపెట్టిన అయుత ధర్మ దీక్ష సభకు అందరూ మద్దతివ్వాలని కోరారు. ఇందులో పీఆర్టీయూ మండలాధ్యక్షుడు రవీందర్‌శర్మ, కార్యదర్శి లాల్‌సింగ్, సీపీఎస్ ఉద్యోగుల రాష్ట్ర కార్యదర్శి సురేష్, దామోదర్, సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.


రామారెడ్డిలో గోడప్రతులను ఆవిష్కరిస్తున్న ఎంఈవో యూసెఫ్


లింగంపేటలో అయుత ధర్మదీక్ష గోడ ప్రతులను ఆవిష్కరిస్తున్న ఎంఈవో రామస్వామి

మహిళల అభివృద్ధికే రుణాలు

ఐకేపీ పీడీ చంద్రమోహన్ రెడ్డి

రాజంపేట(తాడ్వాయి), న్యూస్‌టుడే: మండల, గ్రామ సంఘాల్లోని మహిళల అభివృద్ధితోపాటు స్వయం ఉపాధి కల్పించడానికి మహిళలకు ప్రత్యేక రుణాలు అందిస్తున్నట్లు జిల్లా డీఆర్‌డీఏ పీడీ చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన రాజంపేట మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంక్‌లో ఏర్పాటు చేసిన మహిళా సభ్యులకు రుణ మేళాలో మాట్లాడారు. మండల సమాఖ్యలో 86 సంఘాల్లో 961 మంది సభ్యులకు రూ.3.55 కోట్ల రుణాలు అందజేయడం జరుగుతుందన్నారు. రుణాలతో మహిళా సభ్యులకు స్వయం ఉపాధికి కిరాణ దుకాణాలు, హోటళ్లు, చెప్పుల దుకాణాలు, కూరగాయల సాగు, క్షౌరశాలలు, లాండ్రీ, కుట్టుమిషన్, పాడి అభివృద్ధి తదితర వ్యాపారాలు చేసుకోవచ్చన్నారు. అనంతరం ఎస్‌బీఐ ఏజీఎం సీఎస్ఎల్ నరసింహన్ మాట్లాడుతూ.. ఐకేపీ ఆధ్వర్యంలో మహిళా సభ్యులకు బ్యాంకు రుణాలు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. రుణాలు పొందిన మహిళలు ప్రతి నెల వాయిదాలు సక్రమంగా చెల్లిస్తే తిరిగి మరికొందరికి రుణాలు అందుతాయన్నారు. ఇందులో మారుతి, బ్యాంకు మేనేజర్ చారి, ఐకేపీ ఏపీఎం రాజారెడ్డి, సీసీలు సాయిలు, శ్రీనివాస్, రాజులు, రమేష్, అనుదీప్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పీడీ చంద్రమోహన్‌రెడ్డి

రూ. 80 లక్షల రోడ్లకు ప్రతిపాదనలు

సదాశివనగర్, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో గ్రామీణ ప్రాంతాల్లో సిమెంటు రోడ్లు రూ.80 లక్షల నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నామని జడ్పీటీసీ సభ్యుడు రాజేశ్వర్‌రావు, ఎంపీపీ విజయ, సీడీసీ ఛైర్మన్ నారెడ్డి లింగారెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని పలు గ్రామీణ రోడ్లను పరిశీలించారు. ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి సహకారంతో సిమెంటు రోడ్లకు నిధులు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో నాయకులు ఏలేటి భూంరెడ్డి, కోతి దేవారెడ్డి, శివకుమార్, బాల్‌రెడ్డి, బీరయ్య, పంచాయతీరాజ్ ఇంజినీర్లు గౌసొద్దీన్, సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

తాడ్వాయి, న్యూస్‌టుడే: విద్యార్థులు ప్రణాళిక ప్రకారం చదువుతూ ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాశాఖ కార్యాలయ సెక్టోరియల్ అధికారి గంగకిషన్ అన్నారు. శనివారం ఆయన తాడ్వాయి మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలను పరిశీలించారు. పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు అన్ని పాఠ్యాంశాల్లో పదికి పది జీపీఏ మార్కులు సాధించే ప్రణాళికతో చదవాలన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఇందులో పాఠశాల ప్రత్యేక అధికారిణి రాణి, ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.

బాన్సువాడ

మండల కార్యాలయం ముట్టడి

నిజాంసాగర్ : ఆరేపల్లి పంచాయతీ పరిధిలోని బ్రహ్మణపల్లికి చెందిన పింఛన్ లబ్ధిదారులు శనివారం మండల పరిషత్తు కార్యాలయాన్ని ముట్టడించారు. గ్రామంలో పోస్టాఫీసు సౌకర్యం లేకపోవడంతో అచ్చంపేట గ్రామానికి చెందిన బీపీఎం ప్రతీ నెల గ్రామానికి వచ్చి పింఛన్ అందించేవారు. గడిచిన మూడు నెలల నుంచి పింఛన్ అందించడం లేదంటూ లబ్ధిదారులు ఆందోళన చేశారు.

ఉచిత నృత్య శిక్షణ ఇవ్వడం అభినందనీయం

దేశాయిపేట్(బాన్సువాడ గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా నృత్య శిక్షణ ఇవ్వడం అభినందనీయమని సర్పంచి జ్యోతి అన్నారు. శనివారం మండలంలోని దేశాయిపేట్ ఉన్నత పాఠశాలలో నృత్య కళాకారిణి సవితకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు స్వరూప, ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, ఎస్ఎంసీ ఛైర్మన్ బాలాగౌడ్, ఉపాధ్యాయులు గంగారాం, కృష్ణకాంత్, శంకర్, హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.


ఇంటిని కప్పిన పచ్చదనం..


నివాసంలో అలంకరణ మొక్కలు..


పెరటిలో పొట్ల, చిక్కుడు, ఆనప పాదులు..

పెరటి సాగు.. పచ్చని లోగిళ్లు

పచ్చదనంపై గృహిణుల శ్రద్ధ

వర్ని, (రుద్రూర్), న్యూస్‌టుడే: చల్లని గాలులు..పచ్చని లోగిళ్లు ఆకట్టుకుంటున్నాయి. పచ్చదనం నివాసాలను కప్పడంతో పాటు అలంకరణ, సువాసనలు వెదజల్లే మొక్కలతో ఆ నివాసాలు చూపరులను అబ్బురపరుస్తున్నాయి. ప్రతీ నివాసం వద్ద పచ్చని చెట్లతో ఆహ్లాద వాతావరణం నెలకొంది. వర్ని మండల కేంద్రంలోని వొడ్డెపల్లి గ్రామంలో మండల పరిషత్ కార్యాలయం వెనుక గుట్ట ప్రాంతంలో నివాసం ఉండే నివాసాలు ప్రకృతి సంపదకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. కొన్నాళ్ల క్రితం భద్రారావు, మధులత దంపతులు నివాసంలో మొక్కలను పెంపకం చేపట్టారు. మొక్కలపై ఉన్న మమకారంతో నివాసంలో ఉన్న ఖాళీ ప్రాంతమంతా అలంకరణ, సువాసన వెదజల్లే మొక్కలతో పాటు మామిడి, సీతాఫలం, జామ, అరటి చెట్లతో పాటు పాలకూర, తోటకూర, మెంతికూర, కరివేపాకు వంటి ఆకుకూరలు, చిక్కుడు, పొట్ల, కాకర, బీర, ఆనప పాదులను పెంచడానికి సమయాన్ని కేటాయించారు. దీంతో మొక్కలు చెట్లుగా ఎదిగి ఇంటికే అందాన్ని తీసుకొచ్చాయి. దీనికి తోడు పెరటి సాగుతో తాజా కాయకూరలను పండిస్తున్నారు. వీరి నివాసంలో అరటి చెట్టుకు కాసిన అరటి గెలలు చూపరులకు కనువిందు చేస్తున్నాయి. దీంతో చుట్టుపక్కల కుటుంబాలు పెరటి సాగు, మొక్కల పెంపకంపై దృష్టి సారించారు. గుట్ట ప్రాంతంలో నివాసం ఉన్న ప్రతీ చోటా పచ్చదనంతో కళకళలాడుతుంది. పూలు, పండ్ల మొక్కలతో నివాసాలు పచ్చదనాన్ని సంతరించుకున్నాయి.

ఆహ్లాదంతో పాటు ఆరోగ్యం...



పెరటిలో మొక్కలను పెంచడంతోనే పచ్చదనంతో చక్కని వాతావరణం ఏర్పడుతుంది. ఏ రసాయన ఎరువులు వినియోగించకుండా సేంద్రియ పద్ధతిలో పాదులు, కూరగాయలు సాగు చేస్తున్నాం. **- భద్రారావు, మధులత**

2న ఉచిత శిక్షణకు ముఖాముఖి

బాన్సువాడ పట్టణం, న్యూస్‌టుడే: ఫార్మారంగంలో ఉద్యోగావకాశాల కల్పనకు బాన్సువాడలో వచ్చేనెల 2న ఉచిత శిక్షణకు ఎంపిక కోసం ముఖాముఖి చేయనున్నట్లు ప్రాజెక్టు మేనేజర్ సందీప్ ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన దీన్‌దయాల్ గ్రామీణ కౌసల్య యోజన పథకంలో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ ఎంపికలు పట్టణంలోని ఠాగూర్ జూనియర్ కళాశాలలో ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉంటుందని తెలియజేశారు.

2 నుంచి గ్రామసభలు

బాన్సువాడ గ్రామీణం, న్యూస్‌టుడే: జనవరి 2 నుంచి 6 వరకు గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్‌రావు ఒక ప్రకనటలో తెలిపారు. 2న హన్మాజీపేట్, ఇబ్రహీంపేట్, బోర్లం, సోమేశ్వర్, కోనాపూర్, 3న తాడ్కోల్, దేశాయిపేట్, సంగోజీపేట్, కొల్లూర్, పోచారం, 4న బుడ్మి, చిన్న రాంపూర్, 5న తిర్మలాపూర్, 6న బాన్సువాడ గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు ఉంటాయని, సమస్యలను ప్రజలు అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

బాన్సువాడ గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రతి రోజు అందిస్తున్న ఆరోగ్య సేవల వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్‌లలో నమోదు చేయాలని జిల్లా ఆరోగ్య శిక్షకుడు సంజీవ్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిషత్ సమావేశ మందిరంలో బాన్సువాడ, బీర్కూర్, నస్రుల్లాబాద్ ఏఎన్ఎంలకు శిక్షణ ఇప్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గర్భిణులు, చిన్నారులకు అందజేస్తున్న వ్యాధి నిరోధక టీకాలు, కేసీఆర్ కిట్, నగదు బదిలీ, రోగులకు అందిస్తున్న అన్ని రకాల సేవలను ఆన్‌లైన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీవోటీ మల్లికార్జున్, కృష్ణవేణి, రాహుల్ పాల్గొన్నారు.


మండల కార్యాలయంలో మాట్లాడుతున్న సంజీవ్‌రెడ్డి


మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ ఛైర్మన్ సురేష్

తెలంగాణ సాంస్కృతిక సంబరాలు విజయవంతం చేయండి

బాన్సువాడ పట్టణం, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా వచ్చేనెల 2న బాన్సువాడ మండలంలో మొదటిసారిగా నిర్వహించే తెలంగాణ సాంస్కృతిక సంబరాలను విజయవంతం చేయాలని మార్కెట్ కమిటీ ఛైర్మన్ నార్లసురేష్ పిలుపునిచ్చారు. శనివారం బాన్సువాడలో మండలంలోని నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమ కమిటీలను ఎంపిక చేసి కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమం బాన్సువాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సాయంత్రం నాలుగున్నర నుంచి అర్ధరాత్రి వరకు జరుగుతుందని తెలిపారు. మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యతిథిగా విచ్చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో బాన్సువాడ సర్పంచి వాణి, బాన్సువాడ, తాడ్కోల్ సహకార సంఘాల అధ్యక్షులు కృషారెడ్డి, గోపాల్‌రెడ్డి, బాబా, తెరాస నాయకులు ఎజాజ్, గంగాధర్ తదితరులున్నారు.

బకాయిలు చెల్లించాలి

సంగెం(నస్రుల్లాబాద్), న్యూస్‌టుడే: బకాయి పడిన విద్యుత్ బకాయిలు చెల్లించి రైతులు సహకరించాలని ఏఏవో బాన్సువాడ ఏజాజ్ అహ్మద్ అన్నారు. శనివారం నస్రుల్లాబాద్ మండలం సంగెం గ్రామంలో వ్యవసాయ విద్యుత్ బకాయిలను విద్యుత్ అధికారులు వసూలు చేశారు. ఈ సందర్భంగా ఏఏవో బాన్సువాడ ఏజాజ్ అహ్మద్ మాట్లాడుతూ.. సంగెంలో 300 సర్వీసులు ఉండగా 90 సర్వీసుల బకాయిలను వసూలు చేశామన్నారు. ఈ గ్రామంలో సుమారు రూ. 3లక్షలను వసూలు చేయాల్సి ఉందన్నారు.

మెరుగైన సేవలు అందించాలి

మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి

నెమ్లి(నస్రుల్లాబాద్), న్యూస్‌టుడే: నస్రుల్లాబాద్ మండలం నెమ్లి గ్రామంలోని వెల్‌నెస్, ఆరోగ్య ఉప కేంద్రాలను శనివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య ఉప కేంద్రంలో బీపీ పరీక్షలు చేయించుకున్నారు. ఈ కేంద్రంలో సైతం గర్భిణులకు, బాలింతలకు వైద్య పరీక్షలు అందించాలని వైద్య సిబ్బంది ఆయన సూచించారు. సమయపాలన పాటించాలని సిబ్బందికి సూచిస్తూ.., కేంద్రానికి వస్తున్న రోగుల వివరాలను, అందుతున్న సౌకర్యాలను తెలుసుకున్నారు. ఈ కేంద్రంలో మరిన్ని సౌకర్యాలు అందిస్తామన్నారు. పేదల కలను ప్రభుత్వం సాకారం చేస్తుంది

అక్బర్‌నగర్, (రుద్రూర్), న్యూస్‌టుడే: పేదల సొంతింటి కలను ప్రభుత్వం సాకారం చేస్తుందని మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని అంబం గ్రామంలో రెండు పడకగదుల ఇళ్లలో నిర్మిస్తున్న మురుగు కాలువల, సీసీ రోడ్డు పనులను శనివారం మంత్రి పరిశీలించారు. పనుల తీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. మరో 40 రెండు పడకగదుల ఇళ్లను మంజూరు చేయాలని స్థానికులు మంత్రిని కోరారు. దానికి సానుకూలంగా స్పందించారు. ఇందులో సర్పంచి రామాగౌడ్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ నారోజి గంగారాం, జడ్పీటీసీ సభ్యుడు భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంబం, (రుద్రూర్): మంత్రి సన్నిహితుడు ఇందూరు సాయిలు కుటుంబానికి అండగా నిలుస్తానని అధైర్య పడవద్దని మంత్రి పోచారం శ్రీనివాస రెడ్డి భరోసా ఇచ్చారు. గ్రామంలో కుటుంబ సభ్యులు శనివారం నిర్వహించిన పెద్దకర్మకు మంత్రి హాజరయ్యారు. మృతుడి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను ఓదారుస్తూ వారితో కంటతడి పెట్టుకున్నారు.


వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న మంత్రి పోచారం

నూతన కార్యవర్గం ఎంపిక

వర్ని, (రుద్రూర్), న్యూస్‌టుడే: దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షురాలు కవితారెడ్డి ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దివ్యాంగుల సమావేశంలో ఏకగ్రీవంగా మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. దివ్యాంగుల మండల అధ్యక్షుడిగా నోముల హన్మాండ్లు, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షుడిగా గోపాల్, మనోహర్‌లను ఎన్నుకున్నారు. సహాయ కార్యదర్శులుగా మహ్మద్ సద్దాం, దత్తాగౌడ్, కోశాధికారిగా వీరేశం, కార్యవర్గ సభ్యులుగా సాయిలు, కృష్ణంరాజు, చోడే శ్రీనును ఎన్నుకున్నట్లు ప్రకటించారు.



తాగునీటి వృథా ఇలా చేస్తే ఎలా

అడ్కస్‌పల్లి గ్రామంలో తాగు నీటి ట్యాంకు నుంచి నీరు వృథాగా పోతున్నా పట్టించుకునే నాథుడు కరవయ్యారు. తాగునీరు వృథాగా పోతున్న మోటార్‌ను ఆపేయడం లేదు. తాగు నీరు చాలా పోతోంది. ఇకనైనా పంచాయతీ సిబ్బంది చర్యలు తీసుకోవాలి.

- న్యూస్‌టుడే, అడ్కస్‌పల్లి, కోటగిరి

ధర్మదీక్ష గోడప్రతుల ఆవిష్కరణ

దేశాయిపేట్(బాన్సువాడ గ్రామీణం), న్యూస్‌టుడే: బాన్సువాడ మండల విద్యా వనరుల కేంద్రంలో శనివారం టీఎస్‌సీపీఎస్ఈయూ(తెలంగాణ స్టేట్ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్) ఆధ్వర్యంలో ఎంఈవో నాగేశ్వరరావు చేతులమీదుగా అయుత ధర్మదీక్ష గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్ఈయూ ఉపాధ్యక్షుడు నీలం కుమారస్వామి, కోశాధికారి శ్రీకాంత్, పీఆర్‌టీయూ మండల బాధ్యులు వెంకాగౌడ్, మంద ప్రవీణ్, తపస్ మండల బాధ్యులు బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడ

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

బీర్కూర్, న్యూస్‌టుడే: దివ్యాంగుల వివాహ ప్రోత్సాహక బహుమతి రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు పెంచినందుకు దివ్యాంగులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం బీర్కూర్ మండల కేంద్రంలోని కామప్ప కూడలి వద్ద సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి దూలిగ నర్సయ్య, మండల తెరాస నాయకులు మల్లెల హన్మంతు, రఘు పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్ మానవతావాది

కేమ్‌రాజ్‌కల్లాలి (జుక్కల్), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి కేసీఆర్ మానవతావాది అని, మాతాశిశు సంరక్షణకు, రైతు అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే హన్మంత్ షిండే అన్నారు. శనివారం కేమ్‌రాజ్‌కల్లాలి గ్రామ శివారులో రూ. 40 లక్షల వ్యయంతో నిర్మించిన 500 మెట్రిక్ టన్నుల వ్యవసాయ గిడ్డంగిని, రూ. 4.80 లక్షలతో నిర్మించి బస్ షెల్టరును ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ప్రతి గర్భిణి అంగన్‌వాడీ కేంద్రాన్ని, అమ్మఒడి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జనవరి 1 నుంచి 24 గంటల నిరంతర విద్యుత్తు సరఫరా చేయనున్నట్లు స్పష్టం చేశారు.



తెలుగు అక్షరాలతో 2018 అంకె...

వినూత్నంగా స్వాగతం

బాన్సువాడ పట్టణం, న్యూస్‌టుడే: వినూత్నంగా తనకు ఉన్న ప్రతిభతో 2018కి శుభాకాంక్షలు తెలియజేసి అందరిని ఆకట్టుకున్నారు కొనబాన్సువాడ ప్రభుత్వ ఉపాధ్యాయుడు రవీందర్‌సింగ్. సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడైన రవీందర్ సింగ్ తెలుగు అక్షరాలతో 2018ని రాసి అందరికి శుభాకాంక్షలను తెలియజేస్తున్నారు.

ఫసల్ బీమా.. అన్నదాతలకు ధీమా

నేటితో ముగియనున్న గడువు ■ బీమా చేయించుకోవాలని అధికారుల సూచన


కిష్టాపూర్ శివారులో వడగండ్ల వానకు నీటిమునిగిని వరి పంట (పాతచిత్రం)

న్యూస్‌టుడే, బీర్కూర్

ప్రకృతి వైపరీత్యాలతో పంటలకు ఎటువంటి నష్టం కలగకుండా కేంద్ర ప్రభుత్వం బీమా పథకంతో రైతులకు దీమా కల్పిస్తోంది. పంటలకు బీమా చేయించటం వల్ల ఆర్థికంగా నష్టపోకుండా ఉండేందుకు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేస్తుంది. యాసంగి సీజన్ ప్రారంభ కావడంతో రైతులు వ్యవసాయ పనుల్లో పూర్తిగా నిమగ్నమయ్యారు. పంటల సాగుకు భూమిని సిద్ధం చేస్తున్నారు. వరి సాగును ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకంపై రైతులకు వ్యవసాయాధికారులు అవగాహన కల్పిస్తున్నారు.

■ బాన్సువాడ నియోజకవర్గంలోని బీర్కూర్, నస్రుల్లాబాద్, బాన్సువాడ, వర్ని, రుద్రూర్, కోటగిరి మండలాల్లో 26 వేల మంది రైతులు 32 వేల ఎకరాల్లో వరి పంట సాగు చేస్తున్నారని వ్యవసాయాధికారులు తెలిపారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం ద్వారా వరి పంటకు బీమా చెల్లించేందుకు డిసెంబర్ 31 నాటికి గడువు ముగుస్తోంది.

■ వరి పంటకు ఒక గ్రామాన్ని యూనిట్‌గా పరిగణిస్తారు. ఎకరానికి రూ.420లు ప్రీమియం చెల్లించాలి. మొక్కజొన్న, వేరుశనగ పంటలకు మండలాన్ని ఒక యూనిట్‌గా ఎంపిక చేశారు. పంటల సాగులో రైతులు అనేక ఒడిదొడుకులు ఎదుర్కొంటున్నారు. చేతికందే సమయంలో పంట అధిక వర్షాలతో దిగుబడులు దెబ్బతినటంతో ఆర్థికంగా చితికిపోతున్నారు. వడగండ్ల వాన పడడంతో పంట దెబ్బతిని నష్టపోతున్నారు. అతివృష్టి, అనావృష్టి పంటల సాగులో చీడపీడలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటువంటి సమయంలో అన్నదాతలను ఆదుకునేందుకు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని ప్రవేశ పెట్టారు.


డీడీలను ఏఈఓ శ్రావణ్‌కు అందిస్తున్న రైతులు


అవగాహన కల్పిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి నాగేంద్రయ్య

బీమా చెల్లించుకునేది ఇలా

పంట రుణాలు పొందే రైతులు నేరుగా బీమా ప్రీమియం డబ్బులను బ్యాంకు నుంచే బీమా కంపెనీకి చెల్లించాలి. రైతులు పంటలు సాగు చేసే వివరాలను బ్యాంకులో అందించాలి. రుణం తీసుకోని రైతులు నేరుగా యునైటైడ్ ఇండియా ఇన్స్‌రెన్స్ కంపెనీ పేరు మీద గడువు తేదీలోగా డీడీలను తీసి వ్యవసాయశాఖ కార్యాలయంలో సమర్పించాలి. ప్రీమియం చెల్లించే రైతులు సంబంధిత రైతు దరఖాస్తు ఫారాన్ని పూర్తి చేయాలి. తర్వాత పంట సాగు చేస్తున్నట్లుగా వీఆర్వోచే ధ్రువీకరించాలి. గ్రామ వీఆర్వో ఇచ్చిన పత్రాలను వ్యవసాయశాఖాధికారులు పరిశీలించి ధ్రువీకరించనున్నారు.

నష్టపరిహారం ఇలా..

ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం గాలివాన, వడగండ్ల వాన తుపాన్, టోర్నడో, అనావృష్టి, వరదలు, నీటి మునిగిపోవడం, అగ్నిప్రమాదం, పిడుగు పాటు మొదలైన వాటి వల్ల దిగుబడులకు నష్టాలు కలిగితే పంట కోత ప్రయోగ ఫలితాల ఆధారంగా వచ్చే దిగుబడి నష్టపరిహారం చెల్లిస్తారు. గ్రామంలో వరిసాగులో ఉన్న విస్తీర్ణంలో 75 శాతం మించి నాట్లు వేయలేకపోతే కలిగే ఆర్థిక నష్టాలకు బీమా చేసుకున్న రైతులకు బీమా మొత్తంలో 25 శాతం వరకు సత్వర నష్టపరిహారం కింద చెల్లిస్తారు. పంట మధ్యకాలంలో నష్టపోతే అంచనా వేసిన పరిహారంలో 25 శాతం రైతులకు ముందస్తుగా చెల్లిస్తారు. పంట దిగుబడికి నష్టం కలిగితే నష్టపరిహారం అంచనా వేసిన షరతులతో పరిహారాన్ని అందిస్తారు.

15 ఎకరాలకు చేయించుకున్నా



- ఆదినారాయణ, రైతు, బీర్కూర్

గత యాసంగిలో 15 ఎకరాల్లో వరి పంట సాగు చేశాను. వడగండ్ల వానకు పంట పూర్తిగా నష్టపోయాను. పరిహారం అందించాలని అధికారుల వద్దకు వెళితే ప్రధాన మంత్రి ఫసల్ బీమా చేయించుకుంటేనే నష్ట పరిహారం అందిస్తామన్నారు కానీ. బీమా చేయించుకోకపోవడం వల్ల నష్టపరిహారాన్ని పొందలేకపోయాను. ప్రస్తుతం 15 ఎకరాల్లో సాగు చేస్తున్న వరి పంటకు బీమా చేయించుకున్నాను.

పథకంపై విస్తృత ప్రచారం...



- శ్రావణ్‌కుమార్, ఏఈవో, బీర్కూర్

గడువులోపు గ్రామాల్లో విస్తృత ప్రచారం చేసి బీమా పథకంపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి ప్రీమియం చెల్లించేలా చర్యలు తీసుకున్నాం. కొంతమంది నేరుగా డీడీలు తీసి మాకు అందించారు.

రైతులకు లబ్ధి చేకూరుతుంది



- చంద్రశేఖర్, బాన్సువాడ వ్యవసాయశాఖ ఏడీఏ

ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం రైతులకు ఎంతో లబ్ధి చేకూరుతుంది. ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులకు కలిగే పంటల నష్టానికి పరిహారం అందుతుంది. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

సవరించిన పత్రాల పంపిణీ

కోటగిరి, న్యూస్‌టుడే: భూదస్త్రాల ప్రక్షాళనలో సవరించిన 1బీపత్రాలను శుక్రవారం రైతులకు అందజేశారు. కోటగిరి శైలంపూర్ శివార్లోని సర్వే నంబర్ల పరిశీలన పూర్తవడంతో గ్రామసభను నిర్వహించారు. ఆ శివార్లోని రైతుల భూములకు సంబంధించిన దస్త్రాలను పరిశీలించిన రెవెన్యూ అధికారులు పరిశీలనలో వెల్లడైన అంశాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి స్వరూప, వీఆర్వో సాయిలు, రైతులు పాల్గొన్నారు.

జీవో 25ను వెంటనే రద్దు చేయాలి

బాన్సువాడ గ్రామీణం, న్యూస్‌టుడే: టీఆర్‌టీలో హిందీ డిగ్రీలు చెల్లవని పేర్కొంటూ విడుదల చేసిన 25 జీవోను వెంటనే రద్దు చేయాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షులు నార్ల అరుణ్ డిమాండ్ చేశారు. శనివారం బాన్సువాడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్వాన్, విశారద, ప్రవీణ వంటి హిందీ డిగ్రీలు చెల్లవని విడుదల చేసిన జీవోతో చాలా మంది హిందీ పండితులకు అన్యాయం జరుగుతుందన్నారు. గతంలో డీఎస్సీ, టీజీటీ, పీజీటీలకు అనుమతించిన ప్రభుత్వం టీఆర్‌టీలో అనుమతి లేదనడం సరైన నిర్ణయం కాదన్నారు. టెట్ అర్హత సాధించి కూడా టీఆర్‌టీకి దరఖాస్తు చేయలేని పరిస్థితి నెలకొందని, కక్షసాధింపు చర్యలు మానుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆపస్ జిల్లా కార్యదర్శి రవీంద్రనాథ్‌ఆర్య, బాల్‌రాజ్, రాజు, అంబిల్‌పూర్ రాజు, సాయిబాబా, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.


బీర్కూర్‌లో దస్త్రాలను పరిశీలిస్తున్న మండల గిర్దావర్ మోహన్

పహాణీల్లో తప్పుల్లేకుండా చూడాలి

బీర్కూర్, న్యూస్‌టుడే: భూ దస్త్రాల ప్రక్షాళన ద్వారా వచ్చిన అభ్యంతర వివరాలను చేతి రాత పహాణీల్లో తప్పుల్లేకుండా పొందుపర్చాలని మండల గిర్దావర్ మోహన్ అన్నారు. శనివారం బీర్కూర్ మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవనంలో రెవెన్యూ అధికారులు చేతి రాత పహాణీల్లో నమోదు ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భూ దస్త్రాల కార్యక్రమాల్లో భాగంగా రైతుల నుంచి వచ్చిన పట్టాదారు పేర్ల తప్పులు, విస్తీర్ణం తదితర వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలని సిబ్బందికి ఆదేశించారు. చేతి రాత పహాణీల్లో నమోదు చేసిన అనంతరం ఆన్‌లైన్లో క్రోడీకరించి 1న తుది జాబితాను విడుదల చేస్తామన్నారు.

శిశు మరణాలు తగ్గించడానికి కృషి

బాన్సువాడ, న్యూస్‌టుడే: శిశు మరణాలు తగ్గించడానికి గృహ సందర్శన చేయాలని బాన్సువాడ ఐసీడీఎస్ సీడీపీవో అనురాధ అన్నారు. శనివారం బాన్సువాడ మార్కండేయ మందిరంలో జరిగిన అంగన్‌వాడీ ఉపాధ్యాయినుల సమావేశంలో పర్యవేక్షణాధికారిణిలు కొమురవ్వ, శోభరాణితో కలిసి మాట్లాడారు. తల్లులకు పిల్లలకు మంచి రుచికరమైన భోజనం అందించాలన్నారు. పిల్లల అభివృద్ధి పుస్తకంలో 3నెలల కొకసారి వారి అభివృద్ధిని గుర్తించాలన్నారు ఎక్కువ ఇబ్బంది పడే గర్భిణులు ఉంటే ఆసుపత్రికి పంపించాలన్నారు. పిల్లలకు కథలు చెప్పాలని ఆటాపాటల ద్వారా విద్య నేర్పాలన్నారు.


బాన్సువాడలో అంగన్‌వాడీ టీచర్లకు సూచనలు ఇస్తున్న సీడీపీవో

సామాజిక భద్రత కల్పించాలి

బీర్కూర్, న్యూస్‌టుడే: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసి ఉద్యోగులకు సామాజిక భద్రత కల్పించాలని సీపీఎస్ ఉద్యోగుల సంఘం మండలాధ్యక్షుడు రమేష్‌గౌడ్ అన్నారు. వచ్చే నెల 7న గజ్వేల్‌లో చేపట్టనున్న అయుత ధర్మదీక్ష సందర్భంగా శనివారం బీర్కూర్ మండల విద్యా వనరుల కేంద్రంలో సీపీఎస్ ఉద్యోగుల సంఘం నాయకులు గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఎస్ ఉద్యోగులు మాట్లాడుతూ.. 2004 తర్వాత నియమించబడిన ఉద్యోగులకు కొత్త పెన్షన్ విధానాన్ని అమలు చేస్తున్నారని వాటి స్థానంలో పాత పెన్షన్ అమలు చేసి ఉద్యోగులకు తగిన న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు నాగరాజు, విఠల్ యాదవ్, నర్సింలు, ప్రసాద్, సంతోష్, శ్యామల, మురళి పాల్గొన్నారు.

మండల కార్యాలయం ముట్టడి

నిజాంసాగర్, న్యూస్‌టుడే: ఆరేపల్లి పంచాయతీ పరిధిలోని బ్రహ్మణపల్లి గ్రామానికి చెందిన పింఛన్ లబ్ధిదారులు శనివారం మండల పరిషత్తు కార్యాలయాన్ని ముట్టడించారు. గ్రామంలో పోస్టాఫీసు సౌకర్యం లేకపోవడంతో అచ్చంపేట గ్రామానికి చెందిన బీపీఎం ప్రతీ నెల గ్రామానికి వచ్చి పింఛన్ అందించేవారు. అయితే గడిచిన మూడు నెలల నుంచి పింఛన్ అందించడం లేదంటూ లబ్ధిదారులు ఆందోళన చేశారు. విషయం తెలుసుకున్న ఎంపీడీవో రెండు రోజుల్లో ఇబ్బందులు తీర్చుతానంటూ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.